
BIBLE Nestam

*Disciples of JESUS*

# 2 దినవృత్తాంతములు

# తెలుగు రిఫరెన్స్ బైబిలు




**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

## విషయసూచిక (Table of Contents)

అధ్యాయము 1....4
అధ్యాయము 2....11
అధ్యాయము 3....18
అధ్యాయము 4....23
అధ్యాయము 5....30
అధ్యాయము 6....36
అధ్యాయము 7....53
అధ్యాయము 8....63
అధ్యాయము 9....70
అధ్యాయము 10....80
అధ్యాయము 11....87
అధ్యాయము 12....95
అధ్యాయము 13....102
అధ్యాయము 14....111
అధ్యాయము 15....118
అధ్యాయము 16....127
అధ్యాయము 17....134
అధ్యాయము 18....142
అధ్యాయము 19....154
అధ్యాయము 20....160
అధ్యాయము 21....175
అధ్యాయము 22....182
అధ్యాయము 23....188
అధ్యాయము 24....196

అధ్యాయము 25......207
అధ్యాయము 26......217
అధ్యాయము 27......226
అధ్యాయము 28......230
అధ్యాయము 29......241
అధ్యాయము 30......254
అధ్యాయము 31......266
అధ్యాయము 32......275
అధ్యాయము 33......290
అధ్యాయము 34......303
అధ్యాయము 35......317
అధ్యాయము 36......327


BIBLE Nestam

*Disciples of JESUS*

# 2 దినవృత్తాంతములు

# అధ్యాయము 1

# తెలుగు రిఫరెన్స్ బైబిలు



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

## వచనము 1

దావీదు కుమారుడైన సొలొమోను తన రాజ్యమందు స్థిరపరచబడగా అతని దేవుడైన యెహోవా అతనితో కూడ ఉండి అతనిని బహు ఘనుడైన రాజునుగా చేసెను.

1 రాజులు 11:41; 1 రాజులు 14:29; హెబ్రీయులకు 11:32; హెబ్రీయులకు 11:33; 1 సమూయేలు 9:9; 2 సమూయేలు 7:2-4; 2 సమూయేలు 12:1-7; 1 దినవృత్తాంతములు 21:9-11; 1 సమూయేలు 22:4; 2 సమూయేలు 24:11; 2 రాజులు 17:13; 1 దినవృత్తాంతములు 17:1; 2 దినవృత్తాంతములు 9:29; 2 దినవృత్తాంతములు 29:25;

## వచనము 2

యెహోవా సేవకుడైన మోషే అరణ్యమందు చేయించిన దేవుని సమాజపు గుడారము గిబియోనునందుండెను గనుక

2 రాజులు 10:34; 2 రాజులు 14:28; దానియేలు 2:21; దానియేలు 4:23; దానియేలు 4:25; అపోస్తలుల కార్యములు 13:36;

## వచనము 3

సొలొమోను సహస్రాధిపతులకును శతాధిపతులకును న్యాయాధిపతులకును ఇశ్రాయేలీయుల పితరుల యిండ్లకు పెద్దలైనవారికందరికిని, అనగా ఇశ్రాయేలీయులకందరికిని ఆజ్ఞ ఇయ్యగా సమాజకులందరును

1 రాజులు 2:12; 1 రాజులు 2:46; ఆదికాండము 21:22; ఆదికాండము 39:2; ఆదికాండము 39:21; నిర్గమకాండము 3:12; 1 దినవృత్తాంతములు 17:8; మత్తయి 28:20; 1 దినవృత్తాంతములు 29:25; ఫిలిప్పీయులకు 2:9-11; ఆదికాండము 26:28; యెహోషువ 3:7; 1 రాజులు 1:37; 2 దినవృత్తాంతములు 6:10; 2 దినవృత్తాంతములు 9:1; 2 దినవృత్తాంతములు 11:17; 2 దినవృత్తాంతములు 32:23; ప్రసంగి 2:9;

## వచనము 4

సొలొమోనుతో కూడ కలసి గిబియోనునందుండు బలిపీఠము నొద్దకు పోయిరి; దావీదు దేవుని మందసమును కిర్యత్యారీమునుండి తెప్పించి యెరూషలేమునందు దానికొరకు గుడారమువేసి తాను సిద్ధపరచిన స్థలమున నుంచెను.

2 దినవృత్తాంతములు 29:20; 2 దినవృత్తాంతములు 30:2; 2 దినవృత్తాంతములు 34:29; 2 దినవృత్తాంతములు 34:30; 1 దినవృత్తాంతములు 13:1; 1 దినవృత్తాంతములు 15:3; 1 దినవృత్తాంతములు 27:1; 1 దినవృత్తాంతములు 28:1; 1 దినవృత్తాంతములు 29:1; 1 దినవృత్తాంతములు 15:12; 1 దినవృత్తాంతములు 24:4; 1 దినవృత్తాంతములు 24:31;

## వచనము 5

హూరు కుమారుడైన ఊరికి పుట్టిన బెసలేలు చేసిన యిత్తడి బలిపీఠము అక్కడ యెహోవా నివాసస్థలము ఎదుట ఉండగా సొలొమోనును సమాజపువారును దానియొద్ద విచారణ చేసిరి.

1 రాజులు 3:4-15; 1 దినవృత్తాంతములు 16:39; 1 దినవృత్తాంతములు 21:29; నిర్గమకాండము 26:1-37; నిర్గమకాండము 40:2; నిర్గమకాండము 40:34; లేవీయకాండము 1:1; ద్వితీయోపదేశకాండము 34:5; యెహోషువ 9:17; 1 రాజులు 3:2; 1 రాజులు 8:4; 2 దినవృత్తాంతములు 1:13; 2 దినవృత్తాంతములు 5:5;

## వచనము 6

సమాజపు గుడారము ముందర యెహోవా సన్నిధినుండి ఇత్తడి బలిపీఠము నొద్దకు సొలొమోను పోయి దానిమీద వెయ్యి దహనబలులను అర్పించెను.

2 సమూయేలు 6:2; 2 సమూయేలు 6:17; 1 దినవృత్తాంతములు 13:5; 1 దినవృత్తాంతములు 13:6; 1 దినవృత్తాంతములు 15:1; 1 దినవృత్తాంతములు 15:25-28; 1 దినవృత్తాంతములు 16:1; కీర్తనలు 132:5; కీర్తనలు 132:6; యెహోషువ 9:17; న్యాయాధిపతులు 18:12; 2 సమూయేలు 7:2; 1 దినవృత్తాంతములు 16:39; 1 దినవృత్తాంతములు 17:1; 2 దినవృత్తాంతములు 5:2;

## వచనము 7

ఆ రాత్రియందు దేవుడు సొలొమోనునకు ప్రత్యక్షమై నేను నీకు ఏమి ఇయ్యగోరుదువో దాని అడుగుమని సెలవియ్యగా

నిర్గమకాండము 27:1-8; నిర్గమకాండము 38:1-7; నిర్గమకాండము 31:2; 1 దినవృత్తాంతములు 2:19; 1 దినవృత్తాంతములు 2:20; 2 రాజులు 16:14; 2 దినవృత్తాంతములు 4:1; యోబు 22:24;

## వచనము 8

సొలొమోను దేవునితో ఈలాగు మనవిచేసెను నీవు నా తండ్రియైన దావీదుయెడల బహుగా కృప చూపి అతని స్థానమందు నన్ను రాజుగా నియమించియున్నావు గనుక

1 రాజులు 3:4; 1 రాజులు 8:63; 1 దినవృత్తాంతములు 29:21; యెషయా 40:16; 2 దినవృత్తాంతములు 7:5; 2 దినవృత్తాంతములు 15:11; మలాకీ 3:4;

## వచనము 9

దేవా యెహోవా, నీవు నా తండ్రియైన దావీదునకు చేసిన వాగ్దానమును స్థిరపరచుము; నేల ధూళియంత విస్తారమైన జనులమీద నీవు నన్ను రాజుగా నియమించియున్నావు

1 రాజులు 3:5-15; సామెతలు 3:5; సామెతలు 3:6; మత్తయి 7:7; మత్తయి 7:8; మార్కు 10:36; మార్కు 10:37; మార్కు 10:51; యోహాను 16:23; 1 యోహాను 5:14; 1 యోహాను 5:15; ఆదికాండము 18:1; 1 రాజులు 3:4; 1 రాజులు 9:2; 2 దినవృత్తాంతములు 7:12; కీర్తనలు 119:125; మత్తయి 6:33; 1 కొరింథీయులకు 4:7;

## వచనము 10

ఈ నీ గొప్ప జనమునకు న్యాయము తీర్చ శక్తిగలవాడెవడు? నేను ఈ జనులమధ్యను ఉండి కార్యములను చక్కపెట్టునట్లు తగిన జ్ఞానమును తెలివిని నాకు దయచేయుము.

2 సమూయేలు 7:8; 2 సమూయేలు 7:9; 2 సమూయేలు 12:7; 2 సమూయేలు 12:8; 2 సమూయేలు 22:51; 2 సమూయేలు 23:1; కీర్తనలు 86:13; కీర్తనలు 89:20-28; కీర్తనలు

89:49; యెషయా 55:3; 1 దినవృత్తాంతములు 28:5; 1 దినవృత్తాంతములు 29:23; 1 రాజులు 2:24; 2 తిమోతి 2:7;

## వచనము 11

అందుకు దేవుడు సొలొమోనుతో ఈలాగు సెలవిచ్చెను నీవు ఈ ప్రకారము యోచించుకొని, ఐశ్వర్యమునైనను సొమ్మునైనను ఘనతనైనను నీ శత్రువుల ప్రాణమునైనను దీర్ఘాయువునైనను అడుగక, నేను నిన్ను వారిమీద రాజుగా నియమించిన నా జనులకు న్యాయము తీర్చుటకు తగిన జ్ఞానమును తెలివిని అడిగియున్నావు.

2 సమూయేలు 7:12-16; 2 సమూయేలు 7:25-29; 1 దినవృత్తాంతములు 17:11-14; 1 దినవృత్తాంతములు 17:23-27; 1 దినవృత్తాంతములు 28:6; 1 దినవృత్తాంతములు 28:7; కీర్తనలు 89:35-37; కీర్తనలు 132:11; కీర్తనలు 132:12; 1 రాజులు 3:7; 1 రాజులు 3:8; ఆదికాండము 13:16; ఆదికాండము 22:17; సంఖ్యాకాండము 23:10; 1 సమూయేలు 13:5; 1 రాజులు 2:24; 1 రాజులు 8:26; 2 రాజులు 2:9; 1 దినవృత్తాంతములు 28:5; మత్తయి 25:16;

## వచనము 12

కాబట్టి జ్ఞానమును తెలివియు నీకియ్యబడును, నీకన్న ముందుగానున్న రాజులకైనను నీ తరువాత వచ్చు రాజులకైనను కలుగని ఐశ్వర్యమును సొమ్మును ఘనతను నీకిచ్చెదను అని చెప్పెను.

1 రాజులు 3:9; కీర్తనలు 119:34; కీర్తనలు 119:73; సామెతలు 2:2-6; సామెతలు 3:13-18; సామెతలు 4:7; యాకోబు 1:5; సంఖ్యాకాండము 27:17; ద్వితీయోపదేశకాండము 31:2; 2 సమూయేలు 5:2; 2 కొరింథీయులకు 2:16; 2 కొరింథీయులకు 3:5; ద్వితీయోపదేశకాండము 28:6; 1 రాజులు 4:29; 2 రాజులు 2:9; 1 దినవృత్తాంతములు 22:12; 2 దినవృత్తాంతములు 2:6; 2 దినవృత్తాంతములు 2:12; 2 దినవృత్తాంతములు 9:23; కీర్తనలు 72:1; కీర్తనలు 119:169; సామెతలు 2:5; ప్రసంగి 1:16; దానియేలు 1:17; దానియేలు 2:21; మత్తయి 25:16;

## వచనము 13

పిమ్మట సొలొమోను గిబియోనులోనుండు సమాజపు గుడారము ఎదుటనున్న బలిపీఠమును విడచి యెరూషలేమునకు వచ్చి ఇశ్రాయేలీయులను ఏలుచుండెను.

1 సమూయేలు 16:7; 1 రాజులు 3:11-13; 1 రాజులు 8:18; 1 దినవృత్తాంతములు 28:2; 1 దినవృత్తాంతములు 29:17; 1 దినవృత్తాంతములు 29:18; సామెతలు 23:7; అపోస్తలుల కార్యములు 5:4; హెబ్రీయులకు 4:12; 1 రాజులు 3:28; సామెతలు 14:8; యాకోబు 3:13; యాకోబు 3:17; 1 రాజులు 3:12; 2 దినవృత్తాంతములు 18:1; సామెతలు 3:14; ప్రసంగి 6:2; యాకోబు 1:17;

## వచనము 14

సొలొమోను రథములను గుఱ్ఱపు రౌతులను సమకూర్చెను, వెయ్యిన్ని నాలుగువందలు రథములును పండ్రెండు వేల గుఱ్ఱపు రౌతులును అతనికి ఉండెను; వీరిలో కొందరిని అతడు రథములుండు పట్టణములలో ఉంచెను, కొందరిని తన రాజసన్నిధిని ఉండుటకు యెరూషలేములో ఉంచెను.

మత్తయి 6:33; ఎఫెసీయులకు 3:20; 2 దినవృత్తాంతములు 9:22; 1 దినవృత్తాంతములు 29:25; ప్రసంగి 2:9; యాకోబు 1:5; 1 రాజులు 3:12; 1 రాజులు 5:12; 2 దినవృత్తాంతములు 1:15; 2 దినవృత్తాంతములు 9:1; 2 దినవృత్తాంతములు 25:8; 2 దినవృత్తాంతములు 32:27; నెహెమ్యా 13:26; కీర్తనలు 89:27; సామెతలు 3:14; దానియేలు 1:17; యాకోబు 1:17;

## వచనము 15

రాజు యెరూషలేమునందు వెండి బంగారములను రాళ్లంత విస్తారముగాను, సరళ మ్రానులను షెఫేల ప్రదేశముననున్న మేడిచెట్లంత విస్తారముగాను సమకూర్చెను.

2 దినవృత్తాంతములు 1:3; 1 రాజులు 4:24; 1 రాజులు 4:25; 1 దినవృత్తాంతములు 16:39; 1 దినవృత్తాంతములు 21:29;

## వచనము 16

సొలొమోనునకుండు గుఱ్ఱములు ఐగుప్తులోనుండి తేబడెను, రాజు వర్తకులు ఒక్కొక్క గుంపునకు నియామకమైన ధరనిచ్చి గుంపులు గుంపులుగా కొని తెప్పించిరి.

2 దినవృత్తాంతములు 9:25; ద్వితీయోపదేశకాండము 17:16; 1 రాజులు 4:26; 1 రాజులు 10:16; 1 రాజులు 10:26-29; 2 దినవృత్తాంతములు 8:6; పరమగీతము 1:9;

## వచనము 17

వారు ఐగుప్తునుండి కొనితెచ్చిన రథమొకటింటికి ఆరువందల తులముల వెండియు గుఱ్ఱమొకటింటికి నూటఏబది తులముల వెండియు నిచ్చిరి; హిత్తీయుల రాజులందరికొరకును సిరియా రాజులకొరకును వారు ఆ ధరకే వాటిని తీసికొనిరి.


2 దినవృత్తాంతములు 1:12; 2 దినవృత్తాంతములు 9:27; 1 రాజులు 10:27-29; యోబు 22:24; యోబు 22:25; యెషయా 60:17; 2 దినవృత్తాంతములు 9:27; యెషయా 9:10; ఆమోసు 7:14; 1 రాజులు 5:9; 2 దినవృత్తాంతములు 17:5;

BIBLE Nestam
Disciples of JESUS

# 2 దినవృత్తాంతములు

# అధ్యాయము 2

# తెలుగు రిఫరెన్స్ బైబిలు



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

## వచనము 1

సొలొమోను యెహోవా నామ ఘనతకొరకు ఒక మందిరమును తన రాజ్య ఘనతకొరకు ఒక నగరును కట్టవలెనని తీర్మానము చేసికొని

2 దినవృత్తాంతములు 9:28; 1 రాజులు 10:28-29;

## వచనము 2

బరువులు మోయుటకు డెబ్బది వేలమందిని, కొండలమీద మ్రానులు కొట్టుటకు ఎనుబది వేలమందిని ఏర్పరచుకొని వీరిమీద మూడు వేల ఆరువందల మందిని అధిపతులుగా ఉంచెను.

2 రాజులు 10:29; న్యాయాధిపతులు 1:26; 1 రాజులు 10:28;

## వచనము 3

సొలొమోను తూరు రాజైన హీరాము నొద్దకు దూతలచేత ఈ వర్తమానము పంపెను నా తండ్రియైన దావీదు నివాసమునకై యొక నగరును కట్టతలచియుండగా నీవు అతనికి సరళ మ్రానులను సిద్ధముచేసి పంపించినట్లు నాకును దయచేసి పంపించుము.

1 రాజులు 5:5; ద్వితీయోపదేశకాండము 12:5; ద్వితీయోపదేశకాండము 12:11; ద్వితీయోపదేశకాండము 28:58; 1 రాజులు 8:18; 1 రాజులు 8:20; 1 దినవృత్తాంతములు 22:10; మత్తయి 6:9; మత్తయి 6:10; 1 రాజులు 7:1; 1 రాజులు 9:1; 1 రాజులు 3:1; 2 దినవృత్తాంతములు 2:4; 2 దినవృత్తాంతములు 2:12; 2 దినవృత్తాంతములు 7:11; అపోస్తలుల కార్యములు 7:47;

## వచనము 4

నా దేవుడైన యెహోవా సన్నిధిని సుగంధ వర్గములను ధూపము వేయుటకును సన్నిధి రొట్టెలను నిత్యము ఉంచుటకును, ఉదయ సాయంకాలములయందును, విశ్రాంతిదినములయందును, అమావాస్యలయందును, మా దేవుడైన యెహోవాకు ఏర్పాటైన ఉత్సవములయందును, ఇశ్రాయేలీయులు నిత్యమును అర్పింపవలసిన దహనబలులను అర్పించుటకును, ఆయన నామ ఘనతకొరకు మందిరమొకటి ఆయనకు ప్రతిష్ఠితము చేయబడునట్లుగా నేను కట్టించబోవుచున్నాను.

2 దినవృత్తాంతములు 2:18; 1 రాజులు 5:15; 1 రాజులు 5:16; 2 దినవృత్తాంతములు 2:17;

## వచనము 5

నేను కట్టించు మందిరము గొప్పదిగానుండును; మా దేవుడు సకలమైన దేవతలకంటె మహనీయుడు గనుక

1 రాజులు 5:1; 2 సమూయేలు 5:11; 1 దినవృత్తాంతములు 14:1; 1 రాజులు 5:2; 1 దినవృత్తాంతములు 22:4;

## వచనము 6

ఆకాశములును మహాకాశములును ఆయనను పట్టజాలవు, ఆయనకు మందిరమును కట్టించుటకు చాలినవాడెవడు? ఆయన సన్నిధిని ఆయనకు మందిరమును కట్టించుటకైనను నేనేమాత్రపువాడను? ధూపము వేయుటకే నేను ఆయనకు మందిరమును కట్టదలచియున్నాను.

2 దినవృత్తాంతములు 2:1; 1 రాజులు 8:18; 1 రాజులు 8:63; నిర్గమకాండము 30:7; నిర్గమకాండము 25:30; లేవీయకాండము 24:5-9; నిర్గమకాండము 29:38-42; సంఖ్యాకాండము 28:3; సంఖ్యాకాండము 28:4; సంఖ్యాకాండము 28:9-11; లేవీయకాండము 23:1-17; సంఖ్యాకాండము 28:1; సంఖ్యాకాండము 29:40; నిర్గమకాండము 39:38; లేవీయకాండము 24:8; సంఖ్యాకాండము 28:6; సంఖ్యాకాండము 28:11; 1 దినవృత్తాంతములు 16:40; 1 దినవృత్తాంతములు 22:7; 1 దినవృత్తాంతములు 29:1; 2 దినవృత్తాంతములు 6:2; 2 దినవృత్తాంతములు 7:5; 2 దినవృత్తాంతములు 13:11; 2 దినవృత్తాంతములు 20:8; నెహెమ్యా 10:33; కీర్తనలు 81:3; సామెతలు 7:20;

## వచనము 7

నా తండ్రియైన దావీదు నియమించి యూదాదేశములోను యెరూషలేములోను నాయొద్ద ఉంచిన ప్రజ్ఞగలవారికి సహాయకుడైయుండి, బంగారముతోను వెండితోను ఇత్తడితోను ఇనుముతోను ఊదా నూలుతోను ఎఱ్ఱ నూలుతోను నీలి నూలుతోను చేయు పనియును అన్ని విధముల చెక్కడపు పనియును నేర్చిన ప్రజ్ఞగల మనుష్యునొకని నాయొద్దకు పంపుము.

2 దినవృత్తాంతములు 2:9; 1 రాజులు 9:8; 1 దినవృత్తాంతములు 29:1; యెహెజ్కేలు 7:20; నిర్గమకాండము 15:11; 1 దినవృత్తాంతములు 16:25; కీర్తనలు 86:8; కీర్తనలు 86:9; కీర్తనలు 135:5; కీర్తనలు 145:3; యిర్మీయా 10:6; 1 తిమోతి 6:15; నిర్గమకాండము 18:11; 2 సమూయేలు 7:22; 1 రాజులు 5:5; 1 దినవృత్తాంతములు 22:5; కీర్తనలు 68:29; కీర్తనలు 76:1; కీర్తనలు 136:2; యిర్మీయా 17:12; దానియేలు 4:30; అపోస్తలుల కార్యములు 7:48;

## వచనము 8

మరియు లెబానోనునందు మ్రానులు కొట్టుటకు మీ పనివారు నేర్పుగలవారని నాకు తెలిసేయున్నది.

2 దినవృత్తాంతములు 6:18; 1 రాజులు 8:27; యెషయా 66:1; అపోస్తలుల కార్యములు 7:48; అపోస్తలుల కార్యములు 7:49; 2 దినవృత్తాంతములు 1:10; నిర్గమకాండము 3:11; 2 సమూయేలు 7:18; 1 దినవృత్తాంతములు 29:14; 2 కొరింథీయులకు 2:16; ఎఫెసీయులకు 3:8; ద్వితీయోపదేశకాండము 12:5; ద్వితీయోపదేశకాండము 12:6; ద్వితీయోపదేశకాండము 12:11; ద్వితీయోపదేశకాండము 12:14; ద్వితీయోపదేశకాండము 12:26; 1 దినవృత్తాంతములు 17:5; ఎజ్రా 6:3; ఎజ్రా 7:15; కీర్తనలు 68:29; కీర్తనలు 76:1; కీర్తనలు 132:5; యిర్మీయా 17:12; యిర్మీయా 23:24; దానియేలు 4:30; అపోస్తలుల కార్యములు 17:24; ప్రకటన 21:22;

## వచనము 9

కాగా లెబానోనునుండి సరళమ్రానులను దేవదారుమ్రానులను చందనపుమ్రానులను నాకు పంపుము; నేను కట్టించబోవు మందిరము గొప్పదిగాను ఆశ్చర్యకరమైనదిగాను ఉండును గనుక నాకు మ్రానులు విస్తారముగా సిద్ధపరచుటకై నా పనివారు మీ పనివారితో కూడ పోవుదురు.

నిర్గమకాండము 31:3-5; 1 రాజులు 7:14; యెషయా 28:26; యెషయా 28:29; యెషయా 60:10; 1 దినవృత్తాంతములు 22:15; 1 దినవృత్తాంతములు 22:16; ఆదికాండము 4:22; నిర్గమకాండము 26:31; నిర్గమకాండము 28:9; నిర్గమకాండము 31:4; 2 దినవృత్తాంతములు 2:14; 2 దినవృత్తాంతములు 26:15; యెషయా 23:18;

## వచనము 10

ప్రూనులు కొట్టు మీ పనివారికి నాలుగువందల గరిసెల దంచిన గోధుమలను ఎనిమిదివందల పుట్ల యవలను నూట నలువదిపుట్ల ద్రాక్షారసమును నూట నలువదిపుట్ల నూనెను ఇచ్చెదను.

1 రాజులు 5:6; 1 రాజులు 10:11; 1 రాజులు 9:11; 1 దినవృత్తాంతములు 14:1; పరమగీతము 1:17; ఆమోసు 1:9; హగ్గయి 1:8; ప్రకటన 18:12;

## వచనము 11

అప్పుడు తూరు రాజైన హీరాము సొలొమోనునకు వ్రాసి పంపిన ఉత్తరమేమనగా యెహోవా తన జనమును స్నేహించి నిన్ను వారిమీద రాజుగా నియమించియున్నాడు.

2 దినవృత్తాంతములు 2:5; 2 దినవృత్తాంతములు 7:21; 1 రాజులు 9:8; కీర్తనలు 78:69; పరమగీతము 1:17; యెహెజ్కేలు 7:20;

## వచనము 12

యెహోవా ఘనతకొరకు ఒక మందిరమును నీ రాజ్య ఘనతకొరకు ఒక నగరును కట్టించుటకు తగిన జ్ఞానమును తెలివియుగల బుద్ధిమంతుడైన కుమారుని రాజైన దావీదునకు దయచేసిన, భూమ్యాకాశములకు సృష్టికర్తయగు ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా స్తుతినొందునుగాక.

1 రాజులు 5:11; లూకా 10:7; రోమీయులకు 13:7; రోమీయులకు 13:8; 1 రాజులు 7:26; 1 రాజులు 7:38; ఎజ్రా 7:22; ఆదికాండము 27:28; ద్వితీయోపదేశకాండము 8:8; 1 రాజులు 5:6; 2 దినవృత్తాంతములు 2:15; 2 దినవృత్తాంతములు 34:13; ఎజ్రా 3:7; యెహెజ్కేలు 27:17; అపోస్తలుల కార్యములు 12:20;

## వచనము 13

తెలివియు వివేచనయుగల హూరాము అనునొక చురుకైన పనివానిని నేను నీయొద్దకు పంపుచున్నాను.

2 దినవృత్తాంతములు 9:8; ద్వితీయోపదేశకాండము 7:7; ద్వితీయోపదేశకాండము 7:8; 1 రాజులు 10:9; కీర్తనలు 72:17; 2 సమూయేలు 5:12; 1 రాజులు 5:7; 1 దినవృత్తాంతములు 14:1; 1 దినవృత్తాంతములు 14:2; కీర్తనలు 72:15; యెషయా 23:18; యెహెజ్కేలు 16:14; దానియేలు 6:23; లూకా 7:5;

## వచనము 14

అతడు దాను వంశపురాలగు ఒక స్త్రీకి పుట్టినవాడు, వాని తండ్రి తూరు సంబంధమైనవాడు, అతడు బంగారముతోను వెండితోను ఇత్తడితోను ఇనుముతోను రాళ్లతోను మ్రానులతోను ఊదా నూలుతోను నీలి నూలుతోను సన్నపు నూలుతోను ఎఱ్ఱ నూలుతోను పనిచేయగల నేర్పరియైనవాడు. సకలవిధముల చెక్కడపు పనియందును మచ్చులు కల్పించుటయందును యుక్తికలిగి, నీ పనివారికిని నీతండ్రియైన దావీదు అను నా యేలినవాడు నియమించిన ఉపాయశాలులకును సహకారియై వాటన్నిటిని నిరూపించుటకు తగిన సామర్థ్యము గలవాడు.

1 రాజులు 5:7; 1 దినవృత్తాంతములు 29:20; కీర్తనలు 72:18; కీర్తనలు 72:19; లూకా 1:68; 1 పేతురు 1:3; ఆదికాండము 1:1; ఆదికాండము 2:25; కీర్తనలు 33:6; కీర్తనలు 102:5; కీర్తనలు 124:8; కీర్తనలు 136:5; కీర్తనలు 136:6; కీర్తనలు 146:5; కీర్తనలు 146:6; యిర్మీయా 10:10; అపోస్తలుల కార్యములు 4:24; అపోస్తలుల కార్యములు 14:15; కొలొస్సయులకు 1:16; కొలొస్సయులకు 1:17; ప్రకటన 4:11; ప్రకటన 10:6; 2 దినవృత్తాంతములు 1:10-12; 2 దినవృత్తాంతములు 2:1; ఆదికాండము 2:1; ఆదికాండము 24:3; 1 రాజులు 3:12; 1 దినవృత్తాంతములు 14:1; ఎజ్రా 1:2; ఎజ్రా 8:16; కీర్తనలు 72:15; కీర్తనలు 119:73; ప్రసంగి 1:16; యెహెజ్కేలు 16:14; దానియేలు 6:23; లూకా 7:5; 1 కొరింథీయులకు 3:10; యాకోబు 3:13;

## వచనము 15

ఇప్పుడు నా యేలినవాడు చెప్పియున్న గోధుమలను యవలను నూనెను ద్రాక్షారసమును నీ సేవకుల చేతికిచ్చి వారిని సాగనంపినయెడల

2 దినవృత్తాంతములు 4:16; నిర్గమకాండము 31:4; 1 రాజులు 7:13; యెహెజ్కేలు 27:8; యాకోబు 3:13;

## వచనము 16

మేము నీకు కావలసిన మ్రానులన్నియు లెబానోనునందు కొట్టించి వాటిని నీకొరకు సముద్రముమీద తెప్పలుగా యొప్పేకు కొనివచ్చెదము, తరువాత నీవు వాటిని యెరూషలేమునకు తెప్పించుకొనవచ్చును అని వ్రాసెను.

1 రాజులు 7:13; 1 రాజులు 7:14; 2 దినవృత్తాంతములు 2:7; నిర్గమకాండము 31:3; నిర్గమకాండము 31:4; నిర్గమకాండము 35:34; నిర్గమకాండము 35:35; 2 దినవృత్తాంతములు 26:15; కీర్తనలు 74:5; యెహెజ్కేలు 27:8;

## వచనము 17

సొలొమోను తన తండ్రియైన దావీదు ఇశ్రాయేలు దేశమందుండిన అన్యజాతివారినందరిని, ఎన్నిక వేయించిన యెన్నిక ప్రకారము వారిని లెక్కింపగా వారు లక్ష యేనుబదిమూడువేల ఆరువందలమందియైరి.

2 దినవృత్తాంతములు 2:10; 1 రాజులు 5:11; అపోస్తలుల కార్యములు 12:20;

## వచనము 18

వీరిలో బరువులు మోయుటకు డెబ్బది వేల మందిని పర్వతములందు మ్రానులు కొట్టుటకు ఎనుబది వేల మందిని, జనులమీద అధిపతులుగానుండి పనిచేయించుటకు మూడు వేల ఆరు వందల మందిని అతడు ఏర్పరచెను.

1 రాజులు 5:8; 1 రాజులు 5:9; యెహోషువ 19:46; ఎజ్రా 3:7; యోహాను 1:3; అపోస్తలుల కార్యములు 9:36; అపోస్తలుల కార్యములు 10:32; 1 రాజులు 9:11; యోనా 1:3;


BIBLE Nestam

*Disciples of JESUS*

# 2 దినవృత్తాంతములు

## అధ్యాయము 3

## తెలుగు రిఫరెన్స్ బైబిలు



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

## వచనము 1

తరువాత సొలొమోను యెరూషలేములో తన తండ్రియైన దావీదునకు యెహోవా ప్రత్యక్షమైనప్పుడు మోరీయా పర్వతమందు దావీదు సిద్ధపరచిన స్థలమున యెబూసీయుడైన ఒర్నాను కళ్లమందు దావీదు ఏర్పరచిన స్థలమున యెహోవాకు ఒక మందిరమును కట్టనారంభించెను.

2 దినవృత్తాంతములు 2:2; 2 దినవృత్తాంతములు 8:7; 2 దినవృత్తాంతములు 8:8; 1 రాజులు 5:13-16; 1 రాజులు 9:20; 1 రాజులు 9:21; 1 దినవృత్తాంతములు 22:2; యెహోషువ 9:21; 1 రాజులు 5:15;

## వచనము 2

తన యేలుబడిలో నాలుగవ సంవత్సరము రెండవ నెల రెండవ దినమందు దాని కట్టనారంభించెను.

2 దినవృత్తాంతములు 2:2; 2 దినవృత్తాంతములు 2:2; యెహోషువ 9:21; 1 రాజులు 5:15; 1 రాజులు 9:23; 2 దినవృత్తాంతములు 8:8; 2 దినవృత్తాంతములు 8:10; 2 దినవృత్తాంతములు 34:13; నెహెమ్యా 4:10;

## వచనము 3

దేవుని మందిరమునకు సొలొమోను పునాదులు ఏర్పరచెను, పూర్వపు కొలల ప్రకారము పొడవు అరువది మూరలు, వెడల్పు ఇరువది మూరలు.

1 రాజులు 6:1-14; ఆదికాండము 22:2; ఆదికాండము 22:14; 2 సమూయేలు 24:18-25; 1 దినవృత్తాంతములు 21:18; 1 దినవృత్తాంతములు 22:1; నిర్గమకాండము 31:6; ద్వితీయోపదేశకాండము 11:29; 2 సమూయేలు 24:16; 1 దినవృత్తాంతములు 17:12; 1 దినవృత్తాంతములు 21:15; 1 దినవృత్తాంతములు 21:26; 2 దినవృత్తాంతములు 9:3; ఎజ్రా 2:68; ఎజ్రా 5:11; కీర్తనలు 87:1; యెహెజ్కేలు 7:20; జెఫన్యా 1:10;

## వచనము 4

మందిరపు ముఖమంటపము మందిరపు పొడుగునుబట్టి యిరువది మూరలు వెడల్పు, నూట ఇరువది మూరలు ఎత్తు, దాని లోపలిభాగమును ప్రసశ్తమైన బంగారముతో అతడు పొదిగించెను.

1 రాజులు 6:1; 1 రాజులు 6:37;

## వచనము 5

మందిరపు పెద్ద గదిని దేవదారు పలకలతో కప్పి వాటిపైన మేలిమి బంగారమును పొదిగించి పైభాగమున ఖర్జూరపుచెట్లవంటి పనియు గొలుసులవంటి పనియు చెక్కించి

1 దినవృత్తాంతములు 28:11-19; 1 రాజులు 6:2; 1 రాజులు 6:3; ఎజ్రా 6:3; యెహెజ్కేలు 41:2;

## వచనము 6

ప్రశస్తమైన రత్నములతో దానిని అలంకరించెను. ఆ బంగారము పర్వయీామునుండి వచ్చినది.

యోహాను 10:23; అపోస్తలుల కార్యములు 3:11; అపోస్తలుల కార్యములు 5:12; నిర్గమకాండము 25:11; 1 రాజులు 6:3; 1 దినవృత్తాంతములు 6:10; 1 దినవృత్తాంతములు 28:11; 2 దినవృత్తాంతములు 29:17; ఎజ్రా 6:3; కీర్తనలు 78:69; యెహెజ్కేలు 40:48; మత్తయి 4:5; లూకా 4:9;

## వచనము 7

మందిరపు దూలములను స్తంభములను దాని గోడలను దాని తలుపులను బంగారముతో పొదిగించి గోడలమీద కెరూబులను చెక్కించెను.

1 రాజులు 6:15-17; 1 రాజులు 6:21; 1 రాజులు 6:22; నిర్గమకాండము 39:15; 1 రాజులు 5:8; 1 దినవృత్తాంతములు 28:11; యిర్మీయా 22:14; యెహెజ్కేలు 40:16; యెహెజ్కేలు 40:22; యెహెజ్కేలు 41:16;

## వచనము 8

మరియు అతడు పరిశుద్ధ స్థలమొకటి కట్టించెను; దాని పొడవు మందిరపు వెడల్పునుబట్టి యిరువది మూరలు, దాని వెడల్పు ఇరువది మూరలు, వెయ్యిన్ని రెండు వందల మణుగుల మేలిమి బంగారుతో అతడు దాని పొదిగించెను.

1 దినవృత్తాంతములు 29:2; 1 దినవృత్తాంతములు 29:8; యెషయా 54:11; యెషయా 54:12; ప్రకటన 21:18-21;

## వచనము 9

మేకుల యెత్తు ఏబది తులముల బంగారు; మీదిగదులను బంగారముతో పొదిగించెను.

నిర్గమకాండము 26:29; 1 రాజులు 6:20-22; 1 రాజులు 6:30; యెహెజ్కేలు 7:20; నిర్గమకాండము 26:1; 1 రాజులు 6:35; 1 రాజులు 6:21; 1 రాజులు 6:22; యెహెజ్కేలు 41:2; యెహెజ్కేలు 41:18;

## వచనము 10

అతిపరిశుద్ధ స్థలమునందు చెక్కడపు పనిగల రెండు కెరూబులను చేయించి వాటిని బంగారుతో పొదిగించెను.

నిర్గమకాండము 26:33; 1 రాజులు 6:19; 1 రాజులు 6:20; హెబ్రీయులకు 9:3; హెబ్రీయులకు 9:9; హెబ్రీయులకు 10:19; 1 రాజులు 6:16; 2 దినవృత్తాంతములు 29:16; యెహెజ్కేలు 41:4; మార్కు 15:38;

## వచనము 11

ఆ కెరూబుల రెక్కల పొడవు ఇరువది మూరలు,

నిర్గమకాండము 38:20; 1 దినవృత్తాంతములు 28:11; యిర్మీయా 35:2; యెహెజ్కేలు 40:7;

## వచనము 12

ఒక్కొక్క రెక్క అయిదు మూరల పొడుగు, అది మందిరపు గోడకు తగులుచుండెను, రెండవది జతగానున్న కెరూబు రెక్కకు తగులుచుండెను.

1 రాజులు 6:23-28; నిర్గమకాండము 25:20; నిర్గమకాండము 36:8;

## వచనము 13

ఈ ప్రకారము చాచుకొనిన ఈ కెరూబుల రెక్కలు ఇరువది మూరలు వ్యాపించెను, కెరూబులు పాదములమీద నిలువబడెను, వాటి ముఖములు మందిరపు లోతట్టు తిరిగియుండెను.

1 రాజులు 6:27; యెహెజ్కేలు 1:9;

## వచనము 14

అతడు నీలి నూలుతోను ఊదా నూలుతోను ఎఱ్ఱ నూలుతోను సన్నపు నారనూలుతోను ఒక తెరను చేయించి దానిమీద కెరూబులను కుట్టించెను.

యెహెజ్కేలు 1:9;

## వచనము 15

ఇదియు గాక మందిరము ముందర ఉండుటకై ముప్పదియయిదు మూరల యెత్తుగల రెండు స్తంభములను వాటిమీదికి అయిదు మూరల యెత్తుగల పీటలను చేయించెను.

నిర్గమకాండము 25:20; కీర్తనలు 97:7;

## వచనము 16

గర్భాలయమునందు చేసినట్టు గొలుసు పని చేయించి, స్తంభముల పైభాగమున దాని ఉంచి, నూరు దానిమ్మపండ్లను చేయించి ఆ గొలుసు పనిమీద తగిలించెను.

నిర్గమకాండము 26:31-35; మత్తయి 27:51; హెబ్రీయులకు 9:3; హెబ్రీయులకు 10:20; నిర్గమకాండము 38:18; 1 రాజులు 6:21; 1 రాజులు 6:29; లూకా 23:45;

## వచనము 17

ఆ రెండు స్థంభములను దేవాలయము ఎదుట కుడితట్టున ఒకటియు ఎడమతట్టున ఒకటియు నిలువబెట్టించి, కుడితట్టు దానికి యాకీను అనియు, ఎడమతట్టు దానికి బోయజు అనియు పేళ్లు పెట్టెను.


1 రాజులు 7:15-24; యిర్మీయా 52:20-23; 1 రాజులు 7:15; 2 దినవృత్తాంతములు 4:12; యిర్మీయా 52:21; యిర్మీయా 52:22;

BIBLE Nestam
*Disciples of JESUS*

# 2 దినవృత్తాంతములు

# అధ్యాయము 4

# తెలుగు రిఫరెన్స్ బైబిలు



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

## వచనము 1

అతడు ఇరువది మూరలు పొడవును ఇరువది మూరలు వెడల్పును పది మూరలు ఎత్తునుగల యొక యిత్తడి బలిపీఠ మును చేయించెను.

1 రాజులు 6:21; 1 రాజులు 7:20;

## వచనము 2

పోతపోసిన సముద్రపు తొట్టి యొకటి చేయించెను, అది యీ యంచుకు ఆ యంచుకు పది మూరల యెడము గలది; దానియెత్తు అయిదు మూరలు, దాని కైవారము ముప్పది మూరలు,

1 రాజులు 7:21; యెహెజ్కేలు 40:49;

## వచనము 3

దాని క్రిందితట్టున ఎద్దులు రూపింపబడియుండెను, అవి ఒక్కొక్క మూరకు పదేసియుండెను, అవి ఆ సముద్రపు తొట్టిని ఆవరించెను; ఎద్దులు రెండు వరుసలు తీరియుండెను, అవి తొట్టితోకూడనే పోతపోయబడెను.

2 దినవృత్తాంతములు 1:5; నిర్గమకాండము 27:1-8; 1 రాజులు 8:22; 1 రాజులు 8:64; 1 రాజులు 9:25; 2 రాజులు 16:14; 2 రాజులు 16:15; యెహెజ్కేలు 43:13-17; నిర్గమకాండము 38:1; 2 సమూయేలు 8:8; 2 దినవృత్తాంతములు 7:7; 2 దినవృత్తాంతములు 8:12; 2 దినవృత్తాంతములు 15:8; 2 దినవృత్తాంతములు 29:18; 2 దినవృత్తాంతములు 32:12; ఎజ్రా 3:3; యెహెజ్కేలు 9:2; యెహెజ్కేలు 43:16;

## వచనము 4

అది పండ్రెండు ఎద్దులమీద నిలువబడెను, మూడు ఎద్దులు ఉత్తరపుతట్టు మూడు పడమటితట్టు మూడు దక్షిణపుతట్టు మూడు తూర్పుతట్టు చూచుచుండెను. సముద్రపు తొట్టి వాటిపై నుంచబడెను, వాటి వెనుకటి పార్శ్వములన్నియు లోపలికి తిరిగియుండెను.

నిర్గమకాండము 30:18-21; 1 రాజులు 7:23; జెకర్యా 13:1; తీతుకు 3:5; ప్రకటన 7:14; 1 రాజులు 6:29; 2 రాజులు 25:13; 1 దినవృత్తాంతములు 18:8; 2 దినవృత్తాంతములు 4:6; 2 దినవృత్తాంతములు 4:15; యిర్మియా 27:19;

## వచనము 5

అది బెత్తెడు దళముగలది, దాని అంచు గిన్నెయంచువంటిదై తామర పుష్పములు తేల్చబడియుండెను; అది ముప్పది పుట్ల నీళ్లు పట్టును.

1 రాజులు 7:24-26; యెహెజ్కేలు 1:10; యెహెజ్కేలు 10:14; 1 కొరింధీయులకు 9:9-10; ప్రకటన 4:7; 1 రాజులు 6:18; 2 రాజులు 4:39; 1 రాజులు 7:26;

## వచనము 6

మరియు దహనబలులుగా అర్పించువాటిని కడుగుటకై కుడి తట్టుకు అయిదును ఎడమ తట్టుకు అయిదును పది స్నానపు గంగాళములను చేయించెను; సముద్రమువంటి తొట్టియందు యాజకులు మాత్రము స్నానము చేయుదురు.

మత్తయి 16:18; ఎఫెసీయులకు 2:20; ప్రకటన 21:14; మత్తయి 28:19; మత్తయి 28:20; మార్కు 16:15; లూకా 24:46; లూకా 24:47; అపోస్తలుల కార్యములు 9:15; 1 రాజులు 7:25;

## వచనము 7

మరియు వాటినిగూర్చిన విధి ననుసరించి పది బంగారపు దీపస్తంభములను చేయించి, దేవాలయమందు కుడి తట్టున అయిదును ఎడమ తట్టున అయిదును ఉంచెను.

1 రాజులు 7:26; 1 రాజులు 7:26; 1 రాజులు 7:25; 2 దినవృత్తాంతములు 4:21;

## వచనము 8

పది బల్లలను చేయించి దేవాలయమందు కుడి తట్టున అయిదును ఎడమ తట్టున అయిదును ఉంచెను; నూరు బంగారపు తొట్లను చేయించెను.

నిర్గమకాండము 30:18-21; 1 రాజులు 7:38; 1 రాజులు 7:40; కీర్తనలు 51:2; 1 కొరింధీయులకు 6:11; 1 యోహాను 1:7; లేవీయకాండము 1:9; లేవీయకాండము 1:13;

యెహెజ్కేలు 40:38; 2 దినవృత్తాంతములు 4:2; నిర్గమకాండము 29:4; హెబ్రీయులకు 9:14; హెబ్రీయులకు 9:23; ప్రకటన 1:5; ప్రకటన 1:6; ప్రకటన 7:14; 1 రాజులు 7:26; 1 రాజులు 7:39; 2 దినవృత్తాంతములు 4:14; యిర్మియా 52:19;

## వచనము 9

అతడు యాజకుల ఆవరణమును పెద్ద ఆవరణమును దీనికి వాకిండ్లను చేయించి దీని తలుపులను ఇత్తడితో పొదిగించెను.

1 రాజులు 7:49; 1 దినవృత్తాంతములు 28:15; జెకర్యా 4:2; జెకర్యా 4:3; జెకర్యా 4:11-14; మత్తయి 5:14-16; యోహాను 8:12; ప్రకటన 1:20; నిర్గమకాండము 25:31-40; 1 దినవృత్తాంతములు 28:12; 1 దినవృత్తాంతములు 28:19; హెబ్రీయులకు 8:5; 2 రాజులు 24:13; 2 దినవృత్తాంతములు 4:20; 2 దినవృత్తాంతములు 29:18;

## వచనము 10

సముద్రపు తొట్టిని తూర్పుతట్టున కుడిపార్శ్వమందు దక్షిణ ముఖముగా ఉంచెను.

నిర్గమకాండము 25:23-30; నిర్గమకాండము 37:10-16; 1 రాజులు 7:48; యెషయా 25:6; యెహెజ్కేలు 44:16; మలాకీ 1:12; 1 కొరింధీయులకు 10:21; యిర్మియా 52:18; యిర్మియా 52:19; జెకర్యా 14:20; 1 రాజులు 7:40; 1 దినవృత్తాంతములు 28:16; 2 దినవృత్తాంతములు 29:18; ఎజ్రా 1:9; నెహెమ్యా 7:70;

## వచనము 11

హూరాము పాత్రలను బూడిదెనెత్తు చిప్పకోలలను తొట్లను చేసెను; రాజైన సొలొమోను ఆజ్ఞప్రకారము దేవుని మందిరమునకు చేయవలసిన పనియంతయు హూరాము సమాప్తిచేసెను.

1 రాజులు 6:36; 1 రాజులు 7:12; 2 దినవృత్తాంతములు 6:13; 2 దినవృత్తాంతములు 33:5; కీర్తనలు 92:13; యెహెజ్కేలు 10:5; యెహెజ్కేలు 44:1;

## వచనము 12

దాని వివరమేమనగా, రెండు స్తంభములు, వాటి పళ్లెములు, వాటి పైభాగమునకు చేసిన పీటలు, వీటి పళ్లెములు, ఆ స్తంభముల శీర్షముల రెండు పళ్లెములను కప్పుటకైన రెండు అల్లికలు,

1 రాజులు 7:39;

## వచనము 13

ఆ స్తంభముల శీర్షముల రెండు పళ్లెములను కప్పునట్టి అల్లిక, అల్లికకు రెండేసి వరుసలుగా చేయబడిన నాలుగు వందల దానిమ్మపండ్లు.

1 రాజులు 7:40; 1 రాజులు 7:45; నిర్గమకాండము 27:3; సంఖ్యాకాండము 4:12; 1 రాజులు 7:13; 2 దినవృత్తాంతములు 4:16; ఎజ్రా 1:9; నెహెమ్యా 7:70; యిర్మియా 52:18;

## వచనము 14

మట్లు, మట్లమీదనుండు తొట్లు,

2 దినవృత్తాంతములు 3:15-17; 1 రాజులు 7:41; నిర్గమకాండము 28:14; 1 రాజులు 7:15; 1 రాజులు 7:16; 2 రాజులు 25:13; 1 దినవృత్తాంతములు 18:8; యిర్మియా 52:17; యిర్మియా 52:22;

## వచనము 15

సముద్రపుతొట్టి దాని క్రిందనుండు పండ్రెండు ఎద్దులు,

నిర్గమకాండము 28:33; నిర్గమకాండము 28:34; 1 రాజులు 7:20; 1 రాజులు 7:42; పరమగీతము 4:13; యిర్మియా 52:23; నిర్గమకాండము 28:14; 1 రాజులు 7:16; 2 రాజులు 25:13; యిర్మియా 52:17; యిర్మియా 52:22;

## వచనము 16

పాత్రలు, బూడిదెనెత్తు చిప్పకోలలు, ముండ్లకొంకులు మొదలైన ఉపకరణములు. వీటిని హూరాము రాజైన సొలొమోను ఆజ్ఞ ప్రకారము యెహోవా మందిరముకొరకు మంచి వన్నెగల యిత్తడితో చేసెను.

1 రాజులు 7:27-43; 2 దినవృత్తాంతములు 4:6; నిర్గమకాండము 30:18; 2 రాజులు 16:17; 2 రాజులు 25:13; యిర్మియా 52:17;

## వచనము 17

యొర్దాను మైదానమందు సుక్కోతునకును జెరేదాతాకును మధ్యను జిగటమంటి భూమియందు రాజు వాటిని పోత పోయించెను.

2 దినవృత్తాంతములు 4:2-5; నిర్గమకాండము 30:18; 2 రాజులు 16:17; యిర్మీయా 52:17;

## వచనము 18

ఎత్తు చూడలేనంత యిత్తడి తనయొద్ద నుండగా సొలొమోను ఈ ఉపకరణములన్నిటిని బహు విస్తారముగా చేయించెను.

2 దినవృత్తాంతములు 4:11; నిర్గమకాండము 27:3; నిర్గమకాండము 38:3; జెకర్యా 14:20; జెకర్యా 14:21; 1 సమూయేలు 2:13; 1 సమూయేలు 2:14; 1 దినవృత్తాంతములు 28:17; 1 రాజులు 7:13; 1 రాజులు 7:14; 1 రాజులు 7:45; 2 దినవృత్తాంతములు 2:13; సంఖ్యాకాండము 4:12; యిర్మీయా 52:18;

## వచనము 19

దేవుని మందిరమునకు కావలసిన ఉపకరణములన్నిటిని బంగారపు పీఠమును సన్నిధి రొట్టెలు ఉంచు బల్లలను,

1 రాజులు 7:46;

## వచనము 20

వాటినిగూర్చిన విధిప్రకారము గర్భాలయము ఎదుట వెలుగుచుండుటకై ప్రశస్తమైన బంగారపు దీపస్తంభములను,

1 రాజులు 7:47; 1 దినవృత్తాంతములు 22:3; 1 దినవృత్తాంతములు 22:14; యిర్మీయా 52:20; సామెతలు 24:4;

## వచనము 21

పుష్పములను ప్రమిదెలను కత్తెరలను కారులను తొట్లను గిన్నెలను ధూపకలశములను సొలొమోను మేలిమి బంగారముతో చేయించెను.

2 దినవృత్తాంతములు 36:10; 2 దినవృత్తాంతములు 36:18; 1 రాజులు 7:48-50; 2 రాజులు 24:13; 2 రాజులు 25:13-15; ఎజ్రా 1:7-11; యిర్మీయా 28:3; యిర్మీయా 52:18; యిర్మీయా 52:19; దానియేలు 5:2; దానియేలు 5:3; దానియేలు 5:23; 2 దినవృత్తాంతములు 26:16-18; నిర్గమకాండము 30:1-10; నిర్గమకాండము 37:25-29; ప్రకటన 8:3; ప్రకటన 9:13; నిర్గమకాండము 25:23-30; లేవీయకాండము 24:5-8; 1 దినవృత్తాంతములు 28:16; లేవీయకాండము 24:6; సంఖ్యాకాండము 4:12; సంఖ్యాకాండము 4:14; యెహెజ్కేలు 41:22;

## వచనము 22

మరియు మందిరద్వారము లోపలి తలుపులును అతి పరిశుద్ధ స్థలముయొక్క లోపలి తలుపులును దేవాలయపు తలుపులును అన్నియు బంగారముతో చేయబడెను.


2 దినవృత్తాంతములు 4:7; నిర్గమకాండము 25:31-37; నిర్గమకాండము 27:20; నిర్గమకాండము 27:21; 1 రాజులు 6:5; 1 రాజులు 6:16; 1 రాజులు 6:17; 1 రాజులు 8:6; కీర్తనలు 28:2; 1 రాజులు 6:19; 1 రాజులు 7:49; 2 రాజులు 25:14; 1 దినవృత్తాంతములు 28:17; 2 దినవృత్తాంతములు 5:7; జెకర్యా 4:2; ప్రకటన 4:5;

BIBLE Nestam
Disciples of JESUS

# 2 దినవృత్తాంతములు

# అధ్యాయము 5

# తెలుగు రిఫరెన్స్ బైబిలు



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

## వచనము 1

సొలొమోను యెహోవా మందిరమునకు తాను చేసిన పనియంతయు సమాప్తముచేసి, తన తండ్రియైన దావీదు ప్రతిష్ఠించిన వెండిని బంగారమును ఉపకరణములన్నిటిని దేవుని మందిరపు బొక్కసములలో చేర్చెను.

2 దినవృత్తాంతములు 4:5; నిర్గమకాండము 25:31-40; నిర్గమకాండము 37:20; 1 రాజులు 6:18; 1 రాజులు 6:29; 1 రాజులు 6:35; నిర్గమకాండము 25:38; 1 రాజులు 7:50; ఎజ్రా 1:9;

## వచనము 2

తరువాత యెహోవా నిబంధన మందసమును సీయోను అను దావీదు పురమునుండి తీసికొనివచ్చుటకై సొలొమోను ఇశ్రాయేలీయుల పెద్దలను ఇశ్రాయేలీయుల వంశములకు అధికారులగు గోత్రముల పెద్దలనందరిని యెరూషలేమునందు సమకూర్చెను.

నిర్గమకాండము 37:23; 1 రాజులు 7:50; 2 రాజులు 12:13; 2 రాజులు 25:14; యిర్మీయా 52:18; 1 రాజులు 7:50; 1 రాజులు 6:31-32; నిర్గమకాండము 25:29; నిర్గమకాండము 31:6; సంఖ్యాకాండము 4:12; సంఖ్యాకాండము 7:14; 1 రాజులు 3:1; 1 దినవృత్తాంతములు 17:12; 2 దినవృత్తాంతములు 9:3; ఎజ్రా 1:9; యెహెజ్కేలు 41:23; అపోస్తలుల కార్యములు 7:47;

## వచనము 3

ఏడవ నెలను పండుగ జరుగుకాలమున ఇశ్రాయేలీయులందరును రాజునొద్దకు వచ్చిరి.

1 రాజులు 7:51; 1 దినవృత్తాంతములు 22:14; 1 దినవృత్తాంతములు 26:26-28; 2 రాజులు 11:10; 1 దినవృత్తాంతములు 18:11; 2 దినవృత్తాంతములు 5:2;

## వచనము 4

ఇశ్రాయేలీయుల పెద్దలందరును వచ్చిన తరువాత లేవీయులు మందసమును ఎత్తుకొనిరి

2 దినవృత్తాంతములు 5:1; 2 దినవృత్తాంతములు 5:12; 1 రాజులు 8:1-11; 1 దినవృత్తాంతములు 28:1; 1 దినవృత్తాంతములు 15:12; 1 దినవృత్తాంతములు 24:6; 1 దినవృత్తాంతములు 24:31; 1 దినవృత్తాంతములు 26:26; సంఖ్యాకాండము 10:33; సంఖ్యాకాండము 10:36; 2 దినవృత్తాంతములు 1:4; 2 సమూయేలు 6:12; 1 దినవృత్తాంతములు 16:1; 2 సమూయేలు 5:7; కీర్తనలు 2:6; కీర్తనలు 87:2; కీర్తనలు 132:13-17; లేవీయకాండము 8:3; లేవీయకాండము 9:5; 1 దినవృత్తాంతములు 11:5; నెహెమ్యా 12:31;

## వచనము 5

రాజైన సొలొమోనును ఇశ్రాయేలీయుల సమాజకులందరును సమకూడి, లెక్కింప శక్యముకాని గొఱ్ఱలను పశువులను బలిగా అర్పించిరి.

1 రాజులు 8:2; 2 దినవృత్తాంతములు 7:8-10; లేవీయకాండము 23:34-36; 1 రాజులు 8:2; లేవీయకాండము 9:5; ద్వితీయోపదేశకాండము 16:13; యెహెజ్కేలు 45:25;

## వచనము 6

లేవీయులును యాజకులును మందసమును సమాజపు గుడారమును గుడారమందుండు ప్రతిష్ఠితములగు ఉపకరణములన్నిటిని తీసికొనివచ్చిరి.

సంఖ్యాకాండము 4:15; యెహోషువ 3:6; యెహోషువ 6:6; 1 రాజులు 8:3; 1 దినవృత్తాంతములు 15:2; 1 దినవృత్తాంతములు 15:12-14; ద్వితీయోపదేశకాండము 10:8;

## వచనము 7

మరియు యాజకులు యెహోవా నిబంధన మందసమును తీసికొని గర్భాలయమగు అతి పరిశుద్ధస్థలమందు కెరూబుల రెక్కలక్రింద దానిని ఉంచిరి.

2 దినవృత్తాంతములు 1:3; 1 రాజులు 8:4; 1 రాజులు 8:6; ద్వితీయోపదేశకాండము 10:8; 1 రాజులు 8:3;

## వచనము 8

మందసముండు స్థలమునకు మీదుగా కెరూబులు తమ రెండు రెక్కలను చాచుకొని మందసమును దాని దండెలను కమ్మెను.

2 సమూయేలు 6:13; 1 రాజులు 8:5; 1 దినవృత్తాంతములు 16:1; 1 దినవృత్తాంతములు 16:2; 1 దినవృత్తాంతములు 29:21; లేవీయకాండము 8:3; 2 సమూయేలు 6:17; 2 దినవృత్తాంతములు 7:5; యెహెజ్కేలు 45:17; యెహెజ్కేలు 46:12;

## వచనము 9

వాటి కొనలు గర్భాలయము ఎదుట కనబడునంత పొడవుగా ఆ దండెలుంచబడెను గాని అవి బయటికి కనబడలేదు. నేటి వరకు అవి అచ్చటనే యున్నవి.

కీర్తనలు 132:8; 2 దినవృత్తాంతములు 4:20; నిర్గమకాండము 37:6-9; 1 రాజులు 6:23-28; 1 రాజులు 8:6; 1 రాజులు 8:7; హెబ్రీయులకు 9:4; హెబ్రీయులకు 9:5; నిర్గమకాండము 26:33; 1 రాజులు 6:5; 1 రాజులు 6:19; 2 రాజులు 19:15; 1 దినవృత్తాంతములు 16:1; 1 దినవృత్తాంతములు 22:19; 1 దినవృత్తాంతములు 28:11; 2 దినవృత్తాంతములు 6:11; 2 దినవృత్తాంతములు 29:16; 2 దినవృత్తాంతములు 35:3;

## వచనము 10

ఇశ్రాయేలీయులు ఐగుప్తులోనుండి బయలువెళ్లిన తరువాత యెహోవా హోరేబునందు వారితో నిబంధన చేసినప్పుడు మోషే ఆ మందసమునందు ఉంచిన రెండు రాతిపలకలు తప్ప దానియందు మరేమియు లేదు.

నిర్గమకాండము 25:12-15; నిర్గమకాండము 37:3-5; సంఖ్యాకాండము 4:6; 1 రాజులు 6:27; 2 రాజులు 19:15;

## వచనము 11

యాజకులు పరిశుద్ధస్థలమునుండి బయలుదేరి వచ్చినప్పుడు అచ్చట కూడియున్న యాజకులందరును తమ వంతులు చూడకుండ తమ్మును తాము ప్రతిష్ఠించుకొనిరి.

1 రాజులు 8:8; 1 రాజులు 8:9; 1 రాజులు 8:8; నిర్గమకాండము 25:15; సంఖ్యాకాండము 4:20; యెహోషువ 4:9; 1 రాజులు 6:5; 1 దినవృత్తాంతములు 4:43; 1 దినవృత్తాంతములు 15:15; 2 దినవృత్తాంతములు 10:19; 2 దినవృత్తాంతములు 20:26; మత్తయి 27:8;

## వచనము 12

ఆసాపు హేమాను యెదూతూనుల సంబంధమైనవారును, వారి కుమారులకును సహోదరులకును సంబంధికులగు పాటకులైన లేవీయులందరును, సన్నపు నారవస్త్రములను ధరించుకొని తాళములను తంబురలను సితారాలనుచేత పట్టుకొని బలిపీఠమునకు తూర్పుతట్టున నిలిచిరి,

2 దినవృత్తాంతములు 6:11; నిర్గమకాండము 31:18; నిర్గమకాండము 32:15; నిర్గమకాండము 32:16; నిర్గమకాండము 32:19; నిర్గమకాండము 34:1; నిర్గమకాండము 40:20; ద్వితీయోపదేశకాండము 10:2-5; హెబ్రీయులకు 9:4; నిర్గమకాండము 19:5; నిర్గమకాండము 24:7; నిర్గమకాండము 24:8; ద్వితీయోపదేశకాండము 29:1; ద్వితీయోపదేశకాండము 29:10-14; యిర్మియా 31:31-34; హెబ్రీయులకు 8:6-13; 1 రాజులు 8:9;

## వచనము 13

వారితో కూడ బూరలు ఊదు యాజకులు నూట ఇరువదిమంది నిలిచిరి; బూరలు ఊదువారును పాటకులును ఏక స్వరముతో యెహోవాకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచు గానము చేయగా యాజకులు పరిశుద్ధస్థలములోనుండి బయలువెళ్లి, ఆ బూరలతోను తాళములతోను వాద్యములతోను కలిసి స్వరమెత్తి యెహోవా దయాళుడు, ఆయన కృప నిరంతరముండునని స్తోత్రము చేసిరి.

2 దినవృత్తాంతములు 29:5; 2 దినవృత్తాంతములు 29:15; 2 దినవృత్తాంతములు 29:34; 2 దినవృత్తాంతములు 30:15; 2 దినవృత్తాంతములు 30:17-20; నిర్గమకాండము 19:10; నిర్గమకాండము 19:14; నిర్గమకాండము 19:15; యోబు 1:5; 2 దినవృత్తాంతములు 35:4; 1 దినవృత్తాంతములు 24:1-31; 1 దినవృత్తాంతములు 15:12; 2 దినవృత్తాంతములు 8:14; 2 దినవృత్తాంతములు 31:2; నెహెమ్యా 12:44;

## వచనము 14

అప్పుడొక మేఘము యెహోవా మందిరము నిండ నిండెను; యెహోవా తేజస్సుతో దేవుని మందిరము నిండుకొనగా సేవ చేయుటకు యాజకులు ఆ మేఘమున్నచోట నిలువలేకపోయిరి.

2 దినవృత్తాంతములు 29:25; 1 దినవృత్తాంతములు 15:16-22; 1 దినవృత్తాంతములు 16:4-6; 1 దినవృత్తాంతములు 16:41; 1 దినవృత్తాంతములు 16:42; 1 దినవృత్తాంతములు 23:5; 1 దినవృత్తాంతములు 23:30; 1 దినవృత్తాంతములు 25:1-7; ఎజ్రా 3:10; ఎజ్రా 3:11; 1 దినవృత్తాంతములు 6:33; 1 దినవృత్తాంతములు 6:39; 1 దినవృత్తాంతములు 25:6; కీర్తనలు 50:1; కీర్తనలు 62:1; కీర్తనలు 88:1; 1 దినవృత్తాంతములు 15:27; ప్రకటన 15:6; ప్రకటన 19:8; కీర్తనలు 92:3; కీర్తనలు 149:3; కీర్తనలు 150:3-5; సంఖ్యాకాండము 10:1-5; యెహోషువ 6:6-20; 1 దినవృత్తాంతములు 15:24; 1 దినవృత్తాంతములు 16:6; కీర్తనలు 68:25; సంఖ్యాకాండము 10:2; సంఖ్యాకాండము 10:10; 1 దినవృత్తాంతములు 2:6; 1 దినవృత్తాంతములు 15:28; 2 దినవృత్తాంతములు 5:2; 2 దినవృత్తాంతములు 7:6; 2 దినవృత్తాంతములు 29:26; నెహెమ్యా 12:35; నెహెమ్యా 12:44; కీర్తనలు 81:3; కీర్తనలు 98:6; యోహాను 20:12;


BIBLE Nestam

Disciples of JESUS

# 2 దినవృత్తాంతములు

# అధ్యాయము 6

# తెలుగు రిఫరెన్స్ బైబిలు



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

## వచనము 1

అప్పుడు సొలొమోను ఈలాగు ప్రకటన చేసెను గాఢాంధకారమందు నేను నివాసము చేయుదునని యెహోవా సెలవిచ్చియున్నాడు.

కీర్తనలు 95:1; కీర్తనలు 95:2; కీర్తనలు 100:1; కీర్తనలు 100:2; యెషయా 52:8; యిర్మియా 32:39; అపోస్తలుల కార్యములు 4:32; రోమీయులకు 15:6; ప్రకటన 5:8-14; కీర్తనలు 68:25; కీర్తనలు 68:26; 2 దినవృత్తాంతములు 7:3; 2 దినవృత్తాంతములు 20:21; 1 దినవృత్తాంతములు 16:34-41; ఎజ్రా 3:11; కీర్తనలు 136:1-26; యిర్మియా 33:11; నిర్గమకాండము 40:34; నిర్గమకాండము 40:35; 1 రాజులు 8:10-12; నిర్గమకాండము 15:21; లేవీయకాండము 9:6; లేవీయకాండము 23:24; సంఖ్యాకాండము 10:10; 1 రాజులు 8:9; 1 దినవృత్తాంతములు 15:16; 1 దినవృత్తాంతములు 15:24; 1 దినవృత్తాంతములు 15:28; 1 దినవృత్తాంతములు 16:6; 1 దినవృత్తాంతములు 16:41; 2 దినవృత్తాంతములు 7:1; 2 దినవృత్తాంతములు 20:19; 2 దినవృత్తాంతములు 29:26; నెహెమ్యా 12:27; కీర్తనలు 98:6; కీర్తనలు 107:1; యెషయా 6:4; యెహెజ్కేలు 1:4; యెహెజ్కేలు 10:4; అపోస్తలుల కార్యములు 2:1;

## వచనము 2

నీవు నిత్యము కాపురముండుటకై నిత్యనివాసస్థలముగా నేనొక ఘనమైన మందిరమును నీకు కట్టించియున్నాను అని చెప్పి

2 దినవృత్తాంతములు 7:2; 1 తిమోతి 6:16; నిర్గమకాండము 40:35; యెషయా 6:1-4; యెహెజ్కేలు 10:4; ప్రకటన 15:8; ఆదికాండము 28:17; నిర్గమకాండము 19:16; నిర్గమకాండము 29:43; లేవీయకాండము 9:6; లేవీయకాండము 16:2; 1 రాజులు 8:9; 2 దినవృత్తాంతములు 7:1; ఎజ్రా 5:11; కీర్తనలు 26:8; యెషయా 6:4; యెహెజ్కేలు 1:4; యెహెజ్కేలు 43:5; హగ్గయి 2:7;

## వచనము 3

రాజు తన ముఖము ప్రజలతట్టు త్రిప్పుకొని ఇశ్రాయేలీయుల సమాజకులందరును నిలుచుచుండగా వారిని దీవించెను.

నిర్గమకాండము 20:21; నిర్గమకాండము 24:15-18; లేవీయకాండము 16:2; ద్వితీయోపదేశకాండము 4:11; 1 రాజులు 8:12-21; కీర్తనలు 18:8-11; కీర్తనలు 97:2; నహూము 1:3; హెబ్రీయులకు 12:18; నిర్గమకాండము 19:9; 2 దినవృత్తాంతములు 34:30; కీర్తనలు 26:8; యెషయా 6:4; యెహెజ్కేలు 1:4;

## వచనము 4

మరియు రాజు ఇట్లు ప్రకటన చేసెను నా తండ్రియైన దావీదునకు మాట యిచ్చి, తానే స్వయముగా నెరవేర్చిన ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాకు స్తోత్రము కలుగునుగాక.

2 దినవృత్తాంతములు 2:4-6; 2 సమూయేలు 7:13; 1 రాజులు 8:13; 1 దినవృత్తాంతములు 17:12; 1 దినవృత్తాంతములు 22:10; 1 దినవృత్తాంతములు 22:11; 1 దినవృత్తాంతములు 28:6; 1 దినవృత్తాంతములు 28:20; కీర్తనలు 132:5; కీర్తనలు 132:13; కీర్తనలు 132:14; యోహాను 4:21-23; హెబ్రీయులకు 9:11; హెబ్రీయులకు 9:12; ప్రకటన 21:3; లేవీయకాండము 9:24; 1 రాజులు 8:12; ఎజ్రా 7:15; కీర్తనలు 26:8; కీర్తనలు 68:5; యెహెజ్కేలు 46:10; మత్తయి 23:21;

## వచనము 5

ఆయన సెలవిచ్చినదేమనగా నేను నా జనులను ఐగుప్తు దేశములోనుండి రప్పించిన దినము మొదలుకొని నా నామముండుటకై యొక మందిరమును కట్టింపవలెనని నేను ఇశ్రాయేలీయుల గోత్రస్థానములలో ఏ పట్టణమునైనను కోరుకొనలేదు, నా జనులైన ఇశ్రాయేలీయులమీద అధిపతిగానుండుటకై యే మనుష్యునియైనను నేను నియమింపలేదు.

1 రాజులు 8:14; 2 దినవృత్తాంతములు 29:29; సంఖ్యాకాండము 6:23-27; యెహోషువ 22:6; 1 రాజులు 8:55-61; 1 దినవృత్తాంతములు 16:2; లూకా 24:50; లూకా 24:51; 1 రాజులు

8:14; నెహెమ్యా 8:5-7; మత్తయి 13:2; నిర్గమకాండము 39:43; లేవీయకాండము 9:22; 2 సమూయేలు 6:18; 2 దినవృత్తాంతములు 31:8; కీర్తనలు 111:1;

## వచనము 6

ఇప్పుడు నా నామముండుటకై యెరూషలేమును కోరుకొంటిని, నా జనులైన ఇశ్రాయేలీయులమీద అధిపతిగానుండుటకై దావీదును కోరుకొంటిని.

1 రాజులు 8:15; 1 దినవృత్తాంతములు 29:10; 1 దినవృత్తాంతములు 29:20; కీర్తనలు 41:13; కీర్తనలు 68:4; కీర్తనలు 68:32-35; కీర్తనలు 72:18; కీర్తనలు 72:19; లూకా 1:68; లూకా 1:69; ఎఫెసీయులకు 1:3; 1 దినవృత్తాంతములు 17:12; కీర్తనలు 138:1; కీర్తనలు 138:2; మత్తయి 24:35; లూకా 1:70; 2 దినవృత్తాంతములు 6:10; 2 దినవృత్తాంతములు 6:15; 2 దినవృత్తాంతములు 6:17; నెహెమ్యా 8:6; కీర్తనలు 111:1; యెషయా 64:11;

## వచనము 7

ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా నామ ఘనతకొరకు ఒక మందిరమును కట్టింపవలెనని నా తండ్రియైన దావీదు మనోభిలాష గలవాడాయెను.

2 సమూయేలు 7:6; 2 సమూయేలు 7:7; 1 రాజులు 8:16; నిర్గమకాండము 20:24; నిర్గమకాండము 23:21; ద్వితీయోపదేశకాండము 12:5; ద్వితీయోపదేశకాండము 12:11; దానియేలు 9:19; 1 సమూయేలు 10:24; 1 సమూయేలు 13:13; 1 సమూయేలు 13:14; 1 సమూయేలు 15:23; 2 సమూయేలు 7:15; 2 సమూయేలు 7:16; 1 రాజులు 8:29; 1 దినవృత్తాంతములు 22:1; 2 దినవృత్తాంతములు 7:16;

## వచనము 8

అయితే యెహోవా నా తండ్రియైన దావీదుతో సెలవిచ్చినదేమనగా నా నామ ఘనతకొరకు మందిరమును కట్టింపవలెనని నీవు ఉద్దేశించిన యుద్దేశము మంచిదే గాని

2 దినవృత్తాంతములు 12:13; కీర్తనలు 48:1; కీర్తనలు 78:68-70; కీర్తనలు 132:13; యెషయా 14:32; 1 సమూయేలు 16:1; 1 దినవృత్తాంతములు 28:4; కీర్తనలు 89:19; కీర్తనలు 89:20;

నిర్గమకాండము 20:24; ద్వితీయోపదేశకాండము 26:2; యెహోషువ 9:27; 1 రాజులు 5:3; 1 రాజులు 8:29; 1 దినవృత్తాంతములు 22:1; 2 దినవృత్తాంతములు 6:20; 2 దినవృత్తాంతములు 6:34; 2 దినవృత్తాంతములు 7:16; 2 దినవృత్తాంతములు 32:19; 2 దినవృత్తాంతములు 33:4; 2 దినవృత్తాంతములు 33:7; ఎజ్రా 3:2; ఎజ్రా 7:15; కీర్తనలు 46:4; కీర్తనలు 76:2; కీర్తనలు 87:2; కీర్తనలు 116:19; కీర్తనలు 122:2; కీర్తనలు 135:21; యెషయా 22:11; జెకర్యా 1:17; జెకర్యా 3:2; మత్తయి 5:35; యోహాను 4:20;

## వచనము 9

నీవు ఆ మందిరమును కట్టరాదు, నీకు పుట్టబోవు నీ కుమారుడే నా నామమునకు ఆ మందిరమును కట్టును.

2 సమూయేలు 7:2; 2 సమూయేలు 7:3; 1 రాజులు 5:3; 1 రాజులు 8:17; 1 దినవృత్తాంతములు 17:1; 1 దినవృత్తాంతములు 22:7; 1 దినవృత్తాంతములు 28:2-4; 1 రాజులు 8:18; 2 దినవృత్తాంతములు 29:10; మలాకీ 3:16; అపోస్తలుల కార్యములు 16:6;

## వచనము 10

అప్పుడు తాను అట్లు చెప్పియున్న మాటను యెహోవా ఇప్పుడు నెరవేర్చియున్నాడు, యెహోవా సెలవు ప్రకారము నేను నా తండ్రియైన దావీదునకు ప్రతిగా రాజునై ఇశ్రాయేలీయుల రాజాసనమందు కూర్చుండి ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాకు మందిరమును కట్టించి

1 రాజులు 8:18-21; మార్కు 14:8; 2 కొరింథీయులకు 8:12; 1 దినవృత్తాంతములు 17:4; 1 దినవృత్తాంతములు 28:3; 2 దినవృత్తాంతములు 29:10; కీర్తనలు 68:29; సామెతలు 14:22; సామెతలు 19:22; యోహాను 5:44; ఫిలిప్పీయులకు 4:14;

## వచనము 11

యెహోవా ఇశ్రాయేలీయులతో చేసిన నిబంధనకు గురుతైన మందసమును దానియందు ఉంచితినని చెప్పి

2 సమూయేలు 7:12; 2 సమూయేలు 7:13; 1 దినవృత్తాంతములు 17:4; 1 దినవృత్తాంతములు 17:11; 1 దినవృత్తాంతములు 17:12; 1 దినవృత్తాంతములు 28:3; కీర్తనలు 68:29;

## వచనము 12

ఇశ్రాయేలీయులందరు సమాజముగా కూడి చూచుచుండగా యెహోవా బలిపీఠము ఎదుట నిలిచి తన చేతులు చాపి ప్రార్థన చేసెను.

2 దినవృత్తాంతములు 6:4; 2 దినవృత్తాంతములు 1:1; 1 రాజులు 2:12; 1 రాజులు 3:6; 1 రాజులు 3:7; 1 దినవృత్తాంతములు 29:15; 1 దినవృత్తాంతములు 29:23; ప్రసంగి 1:4; ప్రసంగి 2:18; ప్రసంగి 2:19; 1 దినవృత్తాంతములు 17:11; 1 దినవృత్తాంతములు 28:5; 2 దినవృత్తాంతములు 20:8;

## వచనము 13

తాను చేయించిన అయిదు మూరల పొడవును అయిదు మూరల వెడల్పును మూడు మూరల యెత్తునుగల యిత్తడి చప్పరమును ముంగిటి ఆవరణమునందుంచి, దానిమీద నిలిచియుండి, సమాజముగా కూడియున్న ఇశ్రాయేలీయులందరి యెదుటను మోకాళ్లూని, చేతులు ఆకాశమువైపు చాపి సొలొమోను ఇట్లని ప్రార్థన చేసెను.

2 దినవృత్తాంతములు 5:7; 2 దినవృత్తాంతములు 5:10; నిర్గమకాండము 40:20; 1 రాజులు 8:9; 1 రాజులు 8:21; హెబ్రీయులకు 9:4; 1 దినవృత్తాంతములు 22:19;

## వచనము 14

యెహోవా ఇశ్రాయేలీయుల దేవా, హృదయపూర్వకముగా నిన్ను అనుసరించు నీ భక్తులకు నిబంధనను నెరవేర్చుచు కృపను చూపుచునుండు నీవంటి దేవుడు ఆకాశమందైనను భూమియందైనను లేడు.

1 రాజులు 8:22-53; 2 రాజులు 11:14; 2 రాజులు 23:3; కీర్తనలు 29:1; కీర్తనలు 29:2; నిర్గమకాండము 9:33; యోబు 11:13; కీర్తనలు 28:2; కీర్తనలు 63:4; కీర్తనలు 68:31; కీర్తనలు 141:2; కీర్తనలు 143:6; యెషయా 50:10; 1 తిమోతి 2:8; నిర్గమకాండము 9:29; 1 రాజులు

8:54; 2 రాజులు 4:6; 2 రాజులు 11:11; 2 దినవృత్తాంతములు 6:29; 2 దినవృత్తాంతములు 20:5; 2 దినవృత్తాంతములు 23:10;

## వచనము 15

నీ సేవకుడైన దావీదు అను నా తండ్రితో నీవు సెలవిచ్చినమాట నెరవేర్చియున్నావు; నీవు వాగ్దానముచేసి యీ దినమున కనబడుచున్నట్టుగా దానిని నెరవేర్చియున్నావు.

నెహెమ్యా 8:4; 2 దినవృత్తాంతములు 4:9; 1 రాజులు 6:36; 1 రాజులు 7:12; 1 రాజులు 8:54; ఎజ్రా 9:5; కీర్తనలు 95:6; దానియేలు 6:10; లూకా 22:41; అపోస్తలుల కార్యములు 20:36; అపోస్తలుల కార్యములు 21:5; నిర్గమకాండము 9:29; 2 రాజులు 4:6; 2 దినవృత్తాంతములు 6:29; 2 దినవృత్తాంతములు 20:5; 2 దినవృత్తాంతములు 34:31; కీర్తనలు 28:2; యెహెజ్కేలు 46:2; మార్కు 1:40; ఎఫెసీయులకు 3:14;

## వచనము 16

నీవు నాముందర నడచినట్లుగా నీ కుమారులును తమ ప్రవర్తన కాపాడుకొని, నా ధర్మశాస్త్రముచొప్పున నడచినయెడల ఇశ్రాయేలీయుల సింహాసనముమీద కూర్చుండువాడు నా యెదుట నీకుండకపోడని నీవు నీ సేవకుడైన దావీదు అను నా తండ్రితో సెలవిచ్చినమాట, ఇశ్రాయేలీయుల దేవా యెహోవా, దయచేసి నెరవేర్చుము.

ఆదికాండము 33:20; ఆదికాండము 35:10; నిర్గమకాండము 3:15; 1 రాజులు 8:23; 1 రాజులు 18:36; 1 దినవృత్తాంతములు 29:10; 1 దినవృత్తాంతములు 29:20; నిర్గమకాండము 15:11; ద్వితీయోపదేశకాండము 4:39; 2 సమూయేలు 7:22; కీర్తనలు 86:8; కీర్తనలు 89:6; కీర్తనలు 89:8; యిర్మియా 10:6; యిర్మియా 10:16; ద్వితీయోపదేశకాండము 7:9; నెహెమ్యా 1:5; కీర్తనలు 89:28; దానియేలు 9:4; మీకా 7:18-20; లూకా 1:72; కీర్తనలు 103:17; కీర్తనలు 103:18; లూకా 1:50; లూకా 1:54; లూకా 1:55; ఆదికాండము 5:24; ఆదికాండము 17:1; 1 రాజులు 3:6; 1 రాజులు 6:12; లూకా 1:6; 1 దెస్సలోనీకయులకు 2:12; 1 రాజులు 8:24; 2 దినవృత్తాంతములు 6:17; కీర్తనలు 94:20;

## వచనము 17

ఇశ్రాయేలీయుల దేవా యెహోవా, నీవు నీ సేవకుడైన దావీదుతో సెలవిచ్చిన మాట ఇప్పుడు స్థిరమవును గాక.

2 సమూయేలు 7:12; 1 రాజులు 8:24; 1 దినవృత్తాంతములు 22:9; 1 దినవృత్తాంతములు 22:10; 2 దినవృత్తాంతములు 6:4;

## వచనము 18

మనుష్యులతో కలిసి దేవుడు భూమియందు నివాసము చేయునా? ఆకాశమును మహాకాశమును నిన్ను పట్టచాలవే; నేను కట్టిన యీ మందిరము నిన్ను పట్టునా?

యెహెజ్కేలు 36:37; యోహాను 15:14; యోహాను 15:15; 2 దినవృత్తాంతములు 7:18; 2 సమూయేలు 7:12-16; 1 రాజులు 2:4; 1 రాజులు 6:12; కీర్తనలు 132:12; కీర్తనలు 26:3; కీర్తనలు 119:1; 1 రాజులు 8:25; 2 రాజులు 10:31; 2 దినవృత్తాంతములు 23:3; నెహెమ్యా 10:29; కీర్తనలు 132:11;

## వచనము 19

దేవా యెహోవా, నీ సేవకుడు నీ సన్నిధిని చేయు ప్రార్థనయందును విన్నపమునందును లక్ష్యముంచి, నీ సేవకుడనైన నేను చేయు ప్రార్థనను పెట్టు మొఱ్ఱను ఆలకించుము.

2 దినవృత్తాంతములు 6:4; 2 దినవృత్తాంతములు 6:14; నిర్గమకాండము 24:10; యెషయా 41:17; యెషయా 45:3; 2 సమూయేలు 7:25-29; యిర్మీయా 11:5; 1 రాజులు 8:25;

## వచనము 20

నీ సేవకులు ఈ స్థలము తట్టు తిరిగి చేయు విన్నపములను వినుటకై నా నామమును అచ్చట ఉంచెదనని నీవు సెలవిచ్చిన స్థలముననున్న యీ మందిరముమీద నీ కనుదృష్టి రాత్రింబగళ్లు నిలుచునుగాక.

నిర్గమకాండము 29:45-46; 1 రాజులు 8:27; కీర్తనలు 68:18; కీర్తనలు 113:5-6; యెషయా 57:15; యెషయా 66:1; అపోస్తలుల కార్యములు 7:48-49; అపోస్తలుల కార్యములు 17:24; 2

దినవృత్తాంతములు 2:6; కీర్తనలు 139:7-10; యిర్మీయా 23:24; 2 కొరింథీయులకు 12:2; 2 దినవృత్తాంతములు 32:15; యోబు 4:19; యోబు 9:14; యోబు 25:4-6; మత్తయి 7:11; ద్వితీయోపదేశకాండము 10:14; 1 దినవృత్తాంతములు 17:5; యోబు 11:8; కీర్తనలు 8:4; దానియేలు 2:11; మత్తయి 12:6; ప్రకటన 21:3; ప్రకటన 21:22;

## వచనము 21

నీ సేవకుడును నీ జనులైన ఇశ్రాయేలీయులును ఈ స్థలముతట్టు తిరిగి చేయబోవు ప్రార్థనలను నీవు ఆలకించుము, ఆకాశముననున్న నీ నివాసస్థలమందు ఆలకించుము, ఆలకించునప్పుడు క్షమించుము.

1 రాజులు 8:28; కీర్తనలు 74:20; కీర్తనలు 130:2; దానియేలు 9:17-19; లూకా 18:1-7; కీర్తనలు 4:1; కీర్తనలు 5:1; కీర్తనలు 5:2; కీర్తనలు 20:1-3; యోహాను 17:20;

## వచనము 22

ఎవడైనను తన పొరుగువానియెడల తప్పుచేసినప్పుడు అతనిచేత ప్రమాణము చేయించుటకై అతనిమీద ఒట్టు పెట్టబడి ఆ ఒట్టు ఈ మందిరమందుండు నీ బలిపీఠము ఎదుటికి వచ్చినప్పుడు

2 దినవృత్తాంతములు 16:9; 1 రాజులు 8:29; 1 రాజులు 8:30; 2 రాజులు 19:16; నెహెమ్యా 1:6; కీర్తనలు 34:15; కీర్తనలు 121:5; 2 దినవృత్తాంతములు 6:6; ద్వితీయోపదేశకాండము 26:2; కొలొస్సయులకు 2:9; దానియేలు 6:10; 2 దినవృత్తాంతములు 6:24; 2 దినవృత్తాంతములు 7:15; 2 దినవృత్తాంతములు 7:16; 2 దినవృత్తాంతములు 20:9; యెషయా 37:14; జెకర్యా 12:4;

## వచనము 23

నీవు ఆకాశమందు విని, నీ దాసులకు న్యాయముతీర్చి, హాని చేసినవాని తలమీదికి శిక్ష రప్పించి, నీతిపరుని నీతిచొప్పున వానికిచ్చి వాని నీతిని నిర్ధారణ చేయుము.

2 దినవృత్తాంతములు 6:39; 2 దినవృత్తాంతములు 30:27; యోబు 22:12-14; కీర్తనలు 123:1; ప్రసంగి 5:2; యెషయా 57:15; మత్తయి 6:9; కీర్తనలు 85:2; కీర్తనలు 85:3; కీర్తనలు

130:3; కీర్తనలు 130:4; యెషయా 43:25; దానియేలు 9:19; మీకా 7:18; మత్తయి 6:12; 1 రాజులు 8:30; 2 దినవృత్తాంతములు 6:23; 2 దినవృత్తాంతములు 30:18;

## వచనము 24

నీజనులైన ఇశ్రాయేలీయులు నీ దృష్టియెదుట పాపము చేసినవారై తమ శత్రువుల బలమునకు నిలువలేక పడిపోయినప్పుడు, వారు నీయొద్దకు తిరిగివచ్చి నీ నామమును ఒప్పుకొని, యీ మందిరమునందు నీ సన్నిధిని ప్రార్థించి విన్నపము చేసినయెడల

1 రాజులు 8:31; 1 రాజులు 8:32; నిర్గమకాండము 22:11; లేవీయకాండము 5:1; సామెతలు 30:9; సంఖ్యాకాండము 5:19-22; మత్తయి 23:18; 1 సమూయేలు 19:4; నెహెమ్యా 5:12;

## వచనము 25

ఆకాశమందు నీవు విని, నీ జనులైన ఇశ్రాయేలీయులు చేసిన పాపమును క్షమించి, వారికిని వారి పితరులకును నీవిచ్చిన దేశమునకు వారిని మరల రప్పించుదువుగాక.

2 దినవృత్తాంతములు 6:21; సంఖ్యాకాండము 5:27; 2 రాజులు 9:26; కీర్తనలు 10:14; సామెతలు 1:31; యెషయా 3:11; యిర్మియా 28:16; యిర్మియా 28:17; యిర్మియా 51:56; రోమీయులకు 2:9; ద్వితీయోపదేశకాండము 25:1; సామెతలు 17:15; యెషయా 3:10; యెహెజ్కేలు 18:20; రోమీయులకు 2:10; 1 రాజులు 8:31; నెహెమ్యా 5:12; యెహెజ్కేలు 9:10; యెహెజ్కేలు 18:22;

## వచనము 26

వారు నీ దృష్టియెదుట పాపము చేసినందున ఆకాశము మూయబడి వాన కురియకున్నప్పుడు, వారు ఈ స్థలముతట్టు తిరిగి ప్రార్థనచేసి నీ నామమును ఒప్పుకొని, నీవు వారిని శ్రమపెట్టినప్పుడు వారు తమ పాపములను విడిచిపెట్టి తిరిగినయెడల

లేవీయకాండము 26:17; లేవీయకాండము 26:37; ద్వితీయోపదేశకాండము 28:25; ద్వితీయోపదేశకాండము 28:48; యెహోషువ 7:8; 1 రాజులు 8:33; 1 రాజులు 8:34; కీర్తనలు 44:10; యెహోషువ 7:11; యెహోషువ 7:12; న్యాయాధిపతులు 2:11; న్యాయాధిపతులు 2:14;

న్యాయాధిపతులు 2:15; 2 రాజులు 17:7-18; లేవీయకాండము 26:40-42; ద్వితీయోపదేశకాండము 4:29-31; ద్వితీయోపదేశకాండము 30:1-6; నెహెమ్యా 1:8; నెహెమ్యా 1:9; సామెతలు 28:13; యిర్మీయా 3:12; యిర్మీయా 3:13; ఎజ్రా 9:5-15; నెహెమ్యా 9:1-37; యెషయా 63:1; యెషయా 64:12; దానియేలు 9:3-19; 2 దినవృత్తాంతములు 6:20; 1 రాజులు 8:35;

## వచనము 27

ఆకాశమందున్న నీవు ఆలకించి, నీ సేవకులును నీ జనులునగు ఇశ్రాయేలీయులు చేసిన పాపమును క్షమించి, వారు నడువవలసిన మంచిమార్గము వారికి బోధించి,నీవు నీ జనులకు స్వాస్థ్యముగా ఇచ్చిన నీ దేశమునకు వాన దయచేయుదువుగాక.

ఎజ్రా 1:1-6; కీర్తనలు 106:40-47; యిర్మీయా 33:6-13; ఆదికాండము 13:15; నిర్గమకాండము 6:8; యెహోషువ 21:43; 1 రాజులు 8:33; దానియేలు 9:19;

## వచనము 28

దేశమునందు కరవుగాని తెగులుగాని కనబడినప్పుడైనను, గాడ్పు దెబ్బగాని చిత్తపట్టుటగాని తగిలినప్పుడైనను, మిడతలుగాని చీడపురుగులుగాని దండు దిగినప్పుడైనను, వారి శత్రువులు వారి దేశపు పట్టణములలో వారిని ముట్టడివేసినప్పుడైనను, ఏ బాధగాని యే రోగముగాని వచ్చినప్పుడైనను

లేవీయకాండము 26:19; ద్వితీయోపదేశకాండము 11:17; ద్వితీయోపదేశకాండము 28:23; 1 రాజులు 17:1; 1 రాజులు 18:46; లూకా 4:25; యెషయా 50:1; యెషయా 50:2; యెషయా 5:6; యెహెజ్కేలు 14:13; ఆమోసు 4:4-9; ప్రకటన 11:6; యిర్మీయా 14:1-9; యోవేలు 1:13-20; యోవేలు 2:15-17; సామెతలు 28:13; యెహెజ్కేలు 18:27-32; 2 దినవృత్తాంతములు 33:12; 2 దినవృత్తాంతములు 33:13; హోషేయ 5:15; హోషేయ 6:1; 1 రాజులు 8:35; 1 రాజులు 8:36; 2 దినవృత్తాంతములు 7:13; జెకర్యా 14:17;

## వచనము 29

ఎవడైనను ఇశ్రాయేలీయులగు నీ జనులందరు కలిసియైనను, నొప్పిగాని కష్టముగాని అనుభవించుచు, ఈ మందిరముతట్టు చేతులు చాపి చేయు విన్నపములన్నియు ప్రార్థనలన్నియు నీ నివాసస్థలమైన ఆకాశమునుండి నీవు ఆలకించి క్షమించి

1 రాజులు 8:35; 1 రాజులు 8:36; కీర్తనలు 25:4; కీర్తనలు 25:5; కీర్తనలు 25:8; కీర్తనలు 25:12; కీర్తనలు 94:12; కీర్తనలు 119:33; మీకా 4:2; యోహాను 6:45; యెషయా 30:21; యిర్మీయా 6:16; యిర్మీయా 42:3; 1 రాజులు 18:40-45; యోబు 37:11-14; కీర్తనలు 68:9; యిర్మీయా 5:24; యిర్మీయా 14:22; యెహెజ్కేలు 34:26; హోషేయ 2:21; హోషేయ 2:22; యోవేలు 2:23; జెకర్యా 10:1; యాకోబు 5:17; యాకోబు 5:18; 1 సమూయేలు 12:23; 2 దినవృత్తాంతములు 7:14;

## వచనము 30

నీవు మా పితరులకిచ్చిన దేశమందు వారు తమ జీవితకాలమంతయు నీయందు భయభక్తులు కలిగి

2 దినవృత్తాంతములు 20:5-13; లేవీయకాండము 26:16; లేవీయకాండము 26:25-26; ద్వితీయోపదేశకాండము 28:21-61; రూతు 1:1; 1 రాజులు 8:37-40; 2 రాజులు 6:25-29; 2 రాజులు 8:1; నిర్గమకాండము 10:12-15; యోవేలు 1:4-7; యోవేలు 1:11; యోవేలు 2:25; ప్రకటన 9:3-11; 2 దినవృత్తాంతములు 12:2-5; 2 దినవృత్తాంతములు 20:9-13; 2 దినవృత్తాంతములు 32:1; లేవీయకాండము 26:25; ద్వితీయోపదేశకాండము 28:52-57; 2 దినవృత్తాంతములు 32:24; 1 రాజులు 8:37; 1 రాజులు 8:38; యాకోబు 5:13; ద్వితీయోపదేశకాండము 28:22; కీర్తనలు 77:2; కీర్తనలు 78:46; యెషయా 1:6; యెహెజ్కేలు 14:19; ఆమోసు 4:9; హగ్గయి 2:17;

## వచనము 31

నీ మార్గములలో నడుచునట్లుగా వారి వారి హృదయములను ఎరిగియున్న నీవు వారి సకల ప్రవర్తనకు తగినట్లు ప్రతిఫలమును దయచేయుదువు గాక. నీవు ఒక్కడవే మానవుల హృదయము నెరిగినవాడవు గదా.

కీర్తనలు 33:12; కీర్తనలు 33:13; కీర్తనలు 50:15; కీర్తనలు 91:15; కీర్తనలు 32:2-6; కీర్తనలు 142:1; కీర్తనలు 142:2; సామెతలు 14:10; 2 దినవృత్తాంతములు 6:12; 2 దినవృత్తాంతములు 6:13; యెషయా 1:15; లేవీయకాండము 13:29; 1 రాజులు 8:38; యెషయా 1:6;

## వచనము 32

మరియు నీ జనులైన ఇశ్రాయేలీయుల సంబంధులు కాని అన్యులు నీ ఘనమైన నామమునుగూర్చియు, నీ బాహుబలమునుగూర్చియు, చాచిన చేతులనుగూర్చియు వినినవారై, దూరదేశమునుండి వచ్చి ఈ మందిరముతట్టు తిరిగి విన్నపము చేసినపుడు

కీర్తనలు 18:20-26; కీర్తనలు 62:12; యిర్మీయా 17:10; యెహెజ్కేలు 18:30; మత్తయి 16:27; 1 రాజులు 8:39; 1 దినవృత్తాంతములు 28:9; 1 దినవృత్తాంతములు 29:17; కీర్తనలు 11:4; కీర్తనలు 11:5; యోహాను 2:25; హెబ్రీయులకు 4:13; ప్రకటన 2:23; 2 దినవృత్తాంతములు 7:14; సామెతలు 15:11; యెహెజ్కేలు 18:20; మార్కు 14:15; లూకా 16:15;

## వచనము 33

2 దినవృత్తాంతములు 12:1; 2 దినవృత్తాంతములు 1:1-12; 2 దినవృత్తాంతములు 7:17-19; 2 దినవృత్తాంతములు 8:13-16; హోషేయ 6:4; మత్తయి 13:20; మత్తయి 13:21; యెహోషువ 22:19; 2 దినవృత్తాంతములు 13:10; 2 దినవృత్తాంతములు 31:6;

## వచనము 20

పిమ్మట అతడు అబ్షాలోము కుమార్తెయైన మయకాను వివాహము చేసికొనగా ఆమె అతనికి అబీయాను అత్తయిని జీజాను షెలోమీతును కనెను.

1 సమూయేలు 16:6; 1 సమూయేలు 17:13; 1 సమూయేలు 17:28; 1 దినవృత్తాంతములు 2:13; 1 దినవృత్తాంతములు 27:18; 2 సమూయేలు 5:13;

## వచనము 21

రెహబాము పదునెనిమిదిమంది భార్యలను పెండ్లిచేసికొని అరువదిమంది ఉపపత్నులను తెచ్చుకొని యిరువది యెనిమిదిమంది కుమారులను అరువదిమంది కుమార్తెలను కనెను; అయితే తన

భార్యలందరికంటెను ఉపపత్నులందరికంటెను అబ్షాలోము కుమార్తెయైన మయకాను అతడు ఎక్కువగా ప్రేమించెను.

ద్వితీయోపదేశకాండము 21:16;

## వచనము 22

రెహబాము మయకాకు పుట్టిన కుమారుడైన అబీయాను రాజును చేయతలచి, అతని సహోదరులమీద ప్రధానునిగాను అధిపతినిగాను అతని నియమించెను.

2 దినవృత్తాంతములు 11:21; 2 దినవృత్తాంతములు 13:2; 1 రాజులు 15:2; 2 దినవృత్తాంతములు 12:16; 1 రాజులు 15:1; మత్తయి 1:7; 1 రాజులు 15:10; 1 దినవృత్తాంతములు 2:35; దానియేలు 5:2;

## వచనము 23


అతడు మంచి మెలకువగలవాడై తన కుమారులలో శేషించినవారిని యూదా బెన్యామీను సంబంధములైన ఆ యా ప్రదేశములలోని ఆ యా ప్రాకారపురములయందు అధిపతులుగా నియమించి వారికి విస్తారమైన సొత్తు ఇచ్చి వారికి పెండ్లిండ్లు చేసెను.

2 దినవృత్తాంతములు 11:23; ద్వితీయోపదేశకాండము 17:17; న్యాయాధిపతులు 8:30; 2 సమూయేలు 3:2-5; 2 సమూయేలు 5:13; 1 రాజులు 11:3; 1 దినవృత్తాంతములు 3:1-9; పరమగీతము 6:8; పరమగీతము 6:9; న్యాయాధిపతులు 19:1; 1 రాజులు 15:2; 1 రాజులు 15:10; 2 దినవృత్తాంతములు 11:20; 2 దినవృత్తాంతములు 13:21; ప్రసంగి 6:3;

# 2 దినవృత్తాంతములు

# అధ్యాయము 12

# తెలుగు రిఫరెన్స్ బైబిలు




**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

## వచనము 1

రెహబాము రాజ్యము స్థిరపడి తాను బలపరచబడిన తరువాత అతడును ఇశ్రాయేలీయులందరును యెహోవా ధర్మశాస్త్రమును విసర్జించిరి.

ద్వితీయోపదేశకాండము 21:15-17; 1 దినవృత్తాంతములు 5:1; 1 దినవృత్తాంతములు 5:2; 1 దినవృత్తాంతములు 29:1; కీర్తనలు 122:5;

## వచనము 2

వారు యెహోవా యెడల ద్రోహము చేసినందున రాజైన రెహబాము యొక్క అయిదవ సంవత్సరమందు ఐగుప్తు రాజైన షీషకు వెయ్యిన్ని రెండువందల రథములతోను అరువదివేల గుఱ్ఱపు రౌతులతోను యెరూషలేముమీదికి వచ్చెను.

2 దినవృత్తాంతములు 10:8-15; లూకా 16:8; 2 దినవృత్తాంతములు 21:3; ఆదికాండము 25:6; 1 రాజులు 1:5; 1 రాజులు 1:6; 2 దినవృత్తాంతములు 11:11; 2 దినవృత్తాంతములు 11:21; 2 దినవృత్తాంతములు 17:19;

## వచనము 3

అతనితో కూడ ఐగుప్తునుండి వచ్చిన లూబీయులు సుక్కీయులు కూషీయులు అనువారు లెక్కకు మించియుండిరి.

2 దినవృత్తాంతములు 12:13; 2 దినవృత్తాంతములు 11:17; 2 దినవృత్తాంతములు 26:13-16; ద్వితీయోపదేశకాండము 6:10-12; ద్వితీయోపదేశకాండము 8:10-14; ద్వితీయోపదేశకాండము 32:15; ద్వితీయోపదేశకాండము 32:18; 1 రాజులు 9:9; యిర్మియా 2:31; హోషేయ 13:1; హోషేయ 13:6-8; 2 దినవృత్తాంతములు 11:3; 1 రాజులు 12:17; 1 రాజులు 14:22-24; 2 రాజులు 17:19; హోషేయ 5:10; హోషేయ 5:11; మీకా 6:16; 2 దినవృత్తాంతములు 12:5; 2 దినవృత్తాంతములు 15:2; 2 దినవృత్తాంతములు 17:1; 2 దినవృత్తాంతములు 32:5; 2 దినవృత్తాంతములు 34:14; కీర్తనలు 89:38; మత్తయి 1:7;

## వచనము 4

అతడు యూదాకు సమీపమైన ప్రాకార పురములను పట్టుకొని యెరూషలేమువరకు రాగా

1 రాజులు 11:40; 1 రాజులు 14:24-26; 2 దినవృత్తాంతములు 7:19; 2 దినవృత్తాంతములు 7:20; 2 దినవృత్తాంతములు 36:14-19; న్యాయాధిపతులు 2:13-15; 1 దినవృత్తాంతములు 28:9; నెహెమ్యా 9:26; నెహెమ్యా 9:27; కీర్తనలు 106:43; కీర్తనలు 106:44; యెషయా 63:10; యిర్మీయా 2:19; యిర్మీయా 44:22; యిర్మీయా 44:23; విలాపవాక్యములు 5:15; 1 రాజులు 14:25; 2 రాజులు 7:6; 2 దినవృత్తాంతములు 6:28; 2 దినవృత్తాంతములు 12:5; 2 దినవృత్తాంతములు 14:9; 2 దినవృత్తాంతములు 34:25; కీర్తనలు 89:40; యెషయా 18:2;

## వచనము 5

ప్రవక్తయైన షెమయా రెహబామునొద్దకును, షీషకునకును భయపడి యెరూషలేమునకు వచ్చి కూడియున్న యూదావారి అధిపతులయొద్దకును వచ్చి మీరు నన్ను విసర్జించితిరి గనుక నేను మిమ్మును షీషకుచేతిలో పడనిచ్చియున్నానని యెహోవా సెలవిచ్చుచున్నాడని చెప్పెను.

న్యాయాధిపతులు 4:13; 1 సమూయేలు 13:5; 2 సమూయేలు 10:18; 2 దినవృత్తాంతములు 14:9; న్యాయాధిపతులు 6:5; ప్రకటన 9:16; ఆదికాండము 10:13; అపోస్తలుల కార్యములు 2:10; 2 దినవృత్తాంతములు 16:8; యెహెజ్కేలు 30:5; నహూము 3:9; 2 దినవృత్తాంతములు 14:12; 2 దినవృత్తాంతములు 16:8; యెషయా 43:3; దానియేలు 11:43; నహూము 3:9; ఆదికాండము 10:6-8; 2 రాజులు 7:6;

## వచనము 6

అప్పుడు ఇశ్రాయేలీయుల అధిపతులును రాజును తమ్మును తాము తగ్గించుకొని యెహోవా న్యాయస్థుడని ఒప్పుకొనిరి.

2 దినవృత్తాంతములు 11:5-12; యెషయా 36:1; యిర్మీయా 5:10; 2 రాజులు 18:17; యెషయా 8:8; యెషయా 10:11;

## వచనము 7

వారు తమ్మును తాము తగ్గించుకొనుట యెహోవా చూచెను గనుక యెహోవా వాక్కు షెమయాకు ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెను వారు తమ్మును తాము తగ్గించుకొనిరి గనుక నేను వారిని నాశనముచేయక, షీషకు ద్వారా నా ఉగ్రతను యెరూషలేముమీద కుమ్మరింపక త్వరలోనే వారికి రక్షణ దయచేసెదను.

2 దినవృత్తాంతములు 11:2; 1 రాజులు 12:22; 2 దినవృత్తాంతములు 12:1; 2 దినవృత్తాంతములు 12:2; 2 దినవృత్తాంతములు 15:2; ద్వితీయోపదేశకాండము 28:15-68; న్యాయాధిపతులు 10:9-14; 1 దినవృత్తాంతములు 28:9; యిర్మీయా 2:19; యిర్మీయా 4:18; యిర్మీయా 5:19; యిర్మీయా 23:33; 2 సమూయేలు 24:14; కీర్తనలు 37:33; 2 దినవృత్తాంతములు 12:15; సామెతలు 6:3;

## వచనము 8

అయితే నన్ను సేవించుటకును, భూరాజులకు దాసులైయుండుటకును ఎంత భేదమున్నదో వారు తెలిసికొనునట్లు వారు అతనికి దాసులగుదురు.

2 దినవృత్తాంతములు 32:26; 2 దినవృత్తాంతములు 33:12; 2 దినవృత్తాంతములు 33:19; 2 దినవృత్తాంతములు 33:23; నిర్గమకాండము 10:3; లేవీయకాండము 26:40; లేవీయకాండము 26:41; 1 రాజులు 8:37-39; కీర్తనలు 78:34; కీర్తనలు 78:35; యిర్మీయా 13:15; యిర్మీయా 13:18; యిర్మీయా 44:10; దానియేలు 5:22; హోషేయ 5:15; లూకా 18:14; యాకోబు 4:6; యాకోబు 4:10; నిర్గమకాండము 9:27; న్యాయాధిపతులు 1:7; యోబు 33:27; కీర్తనలు 129:4; విలాపవాక్యములు 1:18; దానియేలు 9:14; రోమీయులకు 10:3; 2 దినవృత్తాంతములు 12:12; 2 దినవృత్తాంతములు 21:2; 2 దినవృత్తాంతములు 30:11; యిర్మీయా 18:8; 1 పేతురు 5:6;

## వచనము 9

ఐగుప్తురాజైన షీషకు యెరూషలేముమీదికి వచ్చి యెహోవా మందిరపు బొక్కసములన్నిటిని రాజనగరులోని బొక్కసములన్నిటిని దోచుకొని, సొలొమోను చేయించిన బంగారపు డాళ్లను తీసికొనిపోయెను.

న్యాయాధిపతులు 10:15; న్యాయాధిపతులు 10:16; 1 రాజులు 21:28; 1 రాజులు 21:29; యిర్మియా 3:13; లూకా 15:18-21; లేవీయకాండము 26:41; లేవీయకాండము 26:42; 2 రాజులు 13:4-7; 2 రాజులు 13:23; ఆమోసు 7:6-8; 2 దినవృత్తాంతములు 34:21; 2 దినవృత్తాంతములు 34:25; కీర్తనలు 79:6; యెషయా 42:25; యిర్మియా 7:20; ప్రకటన 14:10; ప్రకటన 16:2-17; 1 రాజులు 12:22; 2 దినవృత్తాంతములు 11:2; 2 దినవృత్తాంతములు 12:12; 2 దినవృత్తాంతములు 30:11; కీర్తనలు 48:3; 1 పేతురు 5:6;

## వచనము 10

వాటికి బదులుగా రాజైన రెహబాము ఇత్తడి డాళ్లను చేయించి వాటిని రాజనగరుయొక్క ద్వారమును కాయు సేవకుల యొక్క అధిపతులకు అప్పగించెను.

నెహెమ్యా 9:36; యెషయా 26:13; ద్వితీయోపదేశకాండము 28:47; న్యాయాధిపతులు 3:1; యిర్మియా 10:24; హోషేయ 8:10; ద్వితీయోపదేశకాండము 28:48; న్యాయాధిపతులు 3:2; యోబు 36:15;

## వచనము 11

రాజు యెహోవా మందిరములోనికి ప్రవేశించినప్పుడెల్ల నగరు సేవకులు వచ్చి వాటిని ఎత్తి తరువాత వాటిని మరల గదిలో ఉంచుచు వచ్చిరి.

1 రాజులు 14:25; 1 రాజులు 14:26; 1 రాజులు 15:18; 2 రాజులు 16:8; 2 రాజులు 18:15; 2 రాజులు 18:16; విలాపవాక్యములు 1:10; 2 దినవృత్తాంతములు 9:15; 2 దినవృత్తాంతములు 9:16; 1 రాజులు 10:16; 1 రాజులు 10:17; 1 దినవృత్తాంతములు 18:7; 2 దినవృత్తాంతములు 25:24; 2 దినవృత్తాంతములు 28:21; ప్రసంగి 2:19; పరమగీతము 4:4;

## వచనము 12

అతడు తన్ను తాను తగ్గించుకొనినందున యెహోవా అతని బొత్తిగా నిర్మూలముచేయక, యూదావారు కొంతమట్టుకు మంచితనము ననుసరించుట చూచి తన కోపము అతనిమీదనుండి త్రిప్పుకొనెను.

1 రాజులు 14:27; విలాపవాక్యములు 4:1; 2 సమూయేలు 8:18; 2 సమూయేలు 23:23; 1 దినవృత్తాంతములు 11:25; పరమగీతము 3:7; పరమగీతము 3:8; 1 రాజులు 10:16; 1 దినవృత్తాంతములు 18:7; 2 దినవృత్తాంతములు 9:15; నెహెమ్యా 3:16; ప్రసంగి 2:19;

## వచనము 13

రాజైన రెహబాము యెరూషలేమునందు స్థిరపడి యేలుబడి చేసెను; రెహబాము ఏలనారంభించినప్పుడు నలుబదియొక సంవత్సరముల యీడుగలవాడై యుండెను; తన నామమును అచ్చట ఉంచుటకై ఇశ్రాయేలీయుల గోత్రములన్నిటిలోనుండి యెహోవా కోరుకొనిన పట్టణమగు యెరూషలేమునందు అతడు పదునేడు సంవత్సరములు ఏలెను, అతని తల్లి పేరు నయమా, ఆమె అమ్మోనీయురాలు.

1 రాజులు 14:28; నెహెమ్యా 3:16;

## వచనము 14

అతడు తన మనస్సు యెహోవాను వెదకుటయందు నిలుపుకొనక చెడుక్రియలు చేసెను.

2 దినవృత్తాంతములు 12:6; 2 దినవృత్తాంతములు 12:7; 2 దినవృత్తాంతములు 33:12; 2 దినవృత్తాంతములు 33:13; యెషయా 57:15; విలాపవాక్యములు 3:22; విలాపవాక్యములు 3:33; విలాపవాక్యములు 3:42; 1 పేతురు 5:6; 2 దినవృత్తాంతములు 19:3; ఆదికాండము 18:24; 1 రాజులు 14:13; యెషయా 6:13; లేవీయకాండము 26:41; 2 దినవృత్తాంతములు 30:11;

## వచనము 15

రెహబాము చేసిన కార్యములన్నిటినిగూర్చియు షెమయా రచించిన గ్రంథమందును దీర్ఘదర్శియైన ఇద్దో రచించిన వంశావళియందును వ్రాయబడియున్నది.

2 దినవృత్తాంతములు 13:7; 1 రాజులు 14:21; 2 దినవృత్తాంతములు 6:6; కీర్తనలు 48:1-3; కీర్తనలు 78:68; కీర్తనలు 78:69; నిర్గమకాండము 20:24; ద్వితీయోపదేశకాండము 12:5; ద్వితీయోపదేశకాండము 12:11; యెహెజ్కేలు 48:35; ద్వితీయోపదేశకాండము 23:3; 1 రాజులు

11:1; నెహెమ్యా 13:1; నెహెమ్యా 13:26; ద్వితీయోపదేశకాండము 12:21; 2 దినవృత్తాంతములు 12:1;

## వచనము 16

రెహబామునకును యరొబామునకును యుద్ధము యెడతెగక జరిగెను. రెహబాము తన పితరులతో కూడ నిద్రించి దావీదు పట్టణమందు పాతిపెట్టబడెను, అతని కుమారుడైన అబీయా అతనికి బదులుగా రాజాయెను.


2 దినవృత్తాంతములు 11:16; 2 దినవృత్తాంతములు 19:3; 2 దినవృత్తాంతములు 30:19; 1 సమూయేలు 7:3; 1 దినవృత్తాంతములు 29:18; కీర్తనలు 57:7; కీర్తనలు 78:8; కీర్తనలు 78:37; 1 కొరింథీయులకు 15:58; 1 కొరింథీయులకు 16:13; ద్వితీయోపదేశకాండము 5:29; కీర్తనలు 105:3; కీర్తనలు 105:4; యెషయా 45:19; యెషయా 55:6; యెషయా 55:7; యెహెజ్కేలు 33:31; మత్తయి 7:7; 2 దినవృత్తాంతములు 20:33; ఎజ్రా 7:10; యోబు 11:13; కీర్తనలు 119:80;

BIBLE Nestam
*Disciples of JESUS*

# 2 దినవృత్తాంతములు

# అధ్యాయము 13

# తెలుగు రిఫరెన్స్ బైబిలు




**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

## వచనము 1

రాజైన యరొబాము ఏలుబడిలో పదునెనిమిదవ సంవత్సరమందు అబీయా యూదావారిమీద ఏలనారంభించెను.

2 దినవృత్తాంతములు 9:29; 2 దినవృత్తాంతములు 12:5; 1 రాజులు 12:22; 2 దినవృత్తాంతములు 9:29; 2 దినవృత్తాంతములు 13:22; 1 రాజులు 14:30; 1 రాజులు 14:29; 2 దినవృత్తాంతములు 11:2; 2 దినవృత్తాంతములు 15:6; 2 దినవృత్తాంతములు 16:11; 2 దినవృత్తాంతములు 20:34; 2 దినవృత్తాంతములు 26:22;

## వచనము 2

అతడు మూడు సంవత్సరములు యెరూషలేమునందు ఏలెను; అతని తల్లిపేరు మీకాయా, ఆమె గిబియా ఊరివాడైన ఊరియేలు కుమార్తె.

1 రాజులు 14:29-31; 2 దినవృత్తాంతములు 13:1; 1 రాజులు 14:31; 1 దినవృత్తాంతములు 3:10; మత్తయి 1:7; 2 దినవృత్తాంతములు 11:20; 2 దినవృత్తాంతములు 21:1; అపోస్తలుల కార్యములు 13:36;

## వచనము 3

అబీయాకును యరొబామునకును యుద్ధము కలుగగా అబీయా నాలుగు లక్షలమంది పరాక్రమశాలుల సైన్యము ఏర్పరచుకొని యుద్ధమునకు సిద్ధము చేసెను; యరొబామును ఎనిమిది లక్షలమంది పరాక్రమశాలులను ఏర్పరచుకొని అతనికి ఎదురుగా వారిని యుద్ధమునకు వ్యూహపరచెను.

2 దినవృత్తాంతములు 12:16; 1 రాజులు 15:1-8; 1 దినవృత్తాంతములు 3:10;

## వచనము 4

అప్పుడు అబీయా ఎఫ్రాయిము మన్యమందుండు సెమరాయిము కొండమీద నిలిచి ప్రకటించినదేమనగా యరొబామా, ఇశ్రాయేలు వారలారా, మీరందరును నాకు చెవియొగ్గుడి.

2 దినవృత్తాంతములు 11:20; 1 రాజులు 15:2; యెహోషువ 18:28; న్యాయాధిపతులు 19:14; న్యాయాధిపతులు 19:16; 1 సమూయేలు 10:26; 1 రాజులు 15:6; 1 రాజులు 15:7; 1 రాజులు 14:19; 1 రాజులు 15:10;

## వచనము 5

ఇశ్రాయేలు రాజ్యమును ఎల్లప్పుడును ఏలునట్లుగా ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవా దావీదుతోను అతని సంతతివారితోను భంగము కాజాలని1 నిబంధన చేసి దానిని వారికిచ్చెనని మీరు తెలిసికొందురు గదా.

1 సమూయేలు 17:1-3; 2 దినవృత్తాంతములు 11:1; 2 దినవృత్తాంతములు 14:8; 2 దినవృత్తాంతములు 17:14-18; 2 దినవృత్తాంతములు 26:12; 2 దినవృత్తాంతములు 26:13; 1 దినవృత్తాంతములు 21:5; 2 దినవృత్తాంతములు 14:9; సంఖ్యాకాండము 1:46; 1 రాజులు 15:6; 1 రాజులు 15:7; 1 దినవృత్తాంతములు 19:9; 2 దినవృత్తాంతములు 13:17;

## వచనము 6

అయినను దావీదు కుమారుడైన సొలొమోనుకు దాసుడును నెబాతు కుమారుడునగు యరొబాము పనికిమాలిన దుష్టులతో కలిసి లేచి తన యజమానునిమీద తిరుగుబాటు చేసెను.

ఆదికాండము 10:18; యెహోషువ 18:22; 2 దినవృత్తాంతములు 15:2; న్యాయాధిపతులు 9:7; యెషయా 40:9; యిర్మియా 31:6;

## వచనము 7

సొలొమోను కుమారుడైన రెహబాము ఇంకను బాల్యదశలోనుండి ధైర్యము లేనివాడై వారిని ఎదిరించుటకు తగిన శక్తిలేకున్నప్పుడు వారు అతనితో యుద్ధము చేయుటకు సిద్ధమైరి.

నెహెమ్యా 5:9; సామెతలు 1:29; 2 పేతురు 3:5; న్యాయాధిపతులు 11:21-24; యిర్మియా 27:5-7; దానియేలు 4:25-32; దానియేలు 5:18; 1 సమూయేలు 16:1; 1 సమూయేలు 16:12; 2 సమూయేలు 7:12-16; 1 రాజులు 8:20; 1 దినవృత్తాంతములు 17:11; 1 దినవృత్తాంతములు 17:14; 1 దినవృత్తాంతములు 28:4; 1 దినవృత్తాంతములు 28:5; కీర్తనలు 89:19-37;

యిర్మీయా 33:21; యిర్మీయా 33:22; యిర్మీయా 33:26; లూకా 1:31-33; లేవీయకాండము 2:13; సంఖ్యాకాండము 18:19; యెహెజ్కేలు 43:24; మార్కు 9:49; మార్కు 9:50; 2 సమూయేలు 10:13; 1 రాజులు 12:19; 1 దినవృత్తాంతములు 19:14; 2 దినవృత్తాంతములు 10:19;

## వచనము 8

ఇప్పుడు దావీదు సంతతివారి వశముననున్న యెహోవా రాజ్యముతో మీరు యుద్ధముచేయ తెగించెదమని తలంచుచున్నారు. మీరు గొప్ప సైన్యముగా ఉన్నారు; యరొబాము మీకు దేవతలుగా చేయించిన బంగారు దూడలును మీయొద్ద ఉన్నవి.

2 దినవృత్తాంతములు 10:19; 1 రాజులు 11:26; 1 రాజులు 12:20; 1 రాజులు 12:27;

## వచనము 9

మీరు అహరోను సంతతివారైన యెహోవా యాజకులను, లేవీయులను త్రోసివేసి, అన్యదేశముల జనులు చేయునట్లు మీకొరకు యాజకులను నియమించుకొంటిరి గదా? ఒక కోడెతోను ఏడు గొఱ్ఱపొట్టేళ్లతోను తన్ను ప్రతిష్ఠించుటకైవచ్చు ప్రతివాడు, దైవములు కాని వాటికి యాజకుడగుచున్నాడు.

న్యాయాధిపతులు 9:4; న్యాయాధిపతులు 11:3; 1 సమూయేలు 22:2; యోబు 30:8; కీర్తనలు 26:4; సామెతలు 12:11; సామెతలు 28:19; అపోస్తలుల కార్యములు 17:5; తీతుకు 1:10; ద్వితీయోపదేశకాండము 13:13; 1 రాజులు 21:10; 1 రాజులు 21:13; 2 దినవృత్తాంతములు 10:16; 2 దినవృత్తాంతములు 12:13; ప్రసంగి 10:16; యెషయా 3:4; 1 కొరింథీయులకు 14:20; హెబ్రీయులకు 5:12; 2 దినవృత్తాంతములు 11:1-4; న్యాయాధిపతులు 20:13; 1 సమూయేలు 10:27; 1 సమూయేలు 25:17; 1 రాజులు 11:43; 1 రాజులు 14:21; 1 దినవృత్తాంతములు 22:5; 1 దినవృత్తాంతములు 29:1; నహూము 1:11; మత్తయి 1:7;

## వచనము 10

అయితే యెహోవా మాకు దేవుడైయున్నాడు; మేము ఆయనను విసర్జించినవారము కాము; అహరోను సంతతివారు యెహోవాకు సేవచేయు యాజకులై యున్నారు; లేవీయులు చేయవలసిన పనులను లేవీయులే చేయుచున్నారు.

2 దినవృత్తాంతములు 9:8; కీర్తనలు 2:1-6; యెషయా 7:6; యెషయా 7:7; యెషయా 9:6; యెషయా 9:7; లూకా 19:14; లూకా 19:27; 2 దినవృత్తాంతములు 14:9-11; 2 దినవృత్తాంతములు 20:6; 2 దినవృత్తాంతములు 20:12; కీర్తనలు 33:16; 2 దినవృత్తాంతములు 11:15; 1 రాజులు 12:28; 1 రాజులు 14:9; హోషేయ 8:5; హోషేయ 8:6; నిర్గమకాండము 32:4; యెషయా 8:6; హోషేయ 10:5; ఆమోసు 7:10;

## వచనము 11

వారు ఉదయాస్తమయములయందు యెహోవాకు దహనబలులు అర్పించుచు, సుగంధద్రవ్యములతో ధూపము వేయుచు, పవిత్రమైన బల్లమీద సన్నిధిరొట్టెలు ఉంచుచు, బంగారు దీపస్తంభమును ప్రమిదెలను ప్రతి సాయంత్రము ముట్టించుచు వచ్చుచున్నారు; మేము మా దేవుడైన యెహోవా యేర్పరచిన విధినిబట్టి సమస్తము జరిగించుచున్నాము గాని మీరు ఆయనను విసర్జించిన వారైతిరి.

2 దినవృత్తాంతములు 11:14; 2 దినవృత్తాంతములు 11:15; 1 రాజులు 12:31-33; 1 రాజులు 13:33; నిర్గమకాండము 32:29; లేవీయకాండము 16:32; 1 దినవృత్తాంతములు 29:5; నిర్గమకాండము 29:1; నిర్గమకాండము 29:35; లేవీయకాండము 8:2; ద్వితీయోపదేశకాండము 32:17; 2 రాజులు 19:18; యిర్మీయా 2:11; హోషేయ 8:6; అపోస్తలుల కార్యములు 19:26; గలతీయులకు 4:8; 2 దినవృత్తాంతములు 29:31; యెహెజ్కేలు 11:12; ఆమోసు 7:10;

## వచనము 12

ఆలోచించుడి, దేవుడే మాకు తోడై మాకు అధిపతిగానున్నాడు, మీ మీద ఆర్భాటము చేయుటకై బూరలు పట్టుకొని ఊదునట్టి ఆయన యాజకులు మా పక్షమున ఉన్నారు; ఇశ్రాయేలువారలారా, మీ పితరుల దేవుడైన యెహోవాతో యుద్ధము చేయకుడి, చేసినను మీరు జయమొందరు.

2 దినవృత్తాంతములు 11:16; 2 దినవృత్తాంతములు 11:17; నిర్గమకాండము 19:5; నిర్గమకాండము 19:6; జెకర్యా 13:9; నిర్గమకాండము 29:1-37; సంఖ్యాకాండము 16:40; సంఖ్యాకాండము 18:1-7; సంఖ్యాకాండము 1:53; 2 దినవృత్తాంతములు 21:10; కీర్తనలు 20:7; యోవేలు 1:9; యోహాను 4:22;

## వచనము 13

యరొబాము వారి వెనుకటి భాగమందు మాటుగాండ్రను కొందరిని ఉంచి, సైన్యము యూదావారికి ముందును మాటుగాండ్ర వారికి వెనుకను ఉండునట్లు చేసెను.

2 దినవృత్తాంతములు 2:4; నిర్గమకాండము 29:38; నిర్గమకాండము 30:1-10; లేవీయకాండము 2:1-3; సంఖ్యాకాండము 16:6; సంఖ్యాకాండము 16:46; లూకా 1:9; ప్రకటన 8:3; ప్రకటన 8:4; నిర్గమకాండము 25:30; లేవీయకాండము 24:5-9; నిర్గమకాండము 25:31-39; నిర్గమకాండము 27:20; నిర్గమకాండము 27:21; లేవీయకాండము 24:2-4; ఆదికాండము 26:5; సంఖ్యాకాండము 9:19; యెహెజ్కేలు 44:8; యెహెజ్కేలు 44:15; యెహెజ్కేలు 48:11; నిర్గమకాండము 25:37; నిర్గమకాండము 29:39; నిర్గమకాండము 37:17; లేవీయకాండము 24:6; 1 సమూయేలు 3:3; 1 దినవృత్తాంతములు 23:29; 2 దినవృత్తాంతములు 29:18; నెహెమ్యా 12:44; యెహెజ్కేలు 40:45; జెకర్యా 4:2;

## వచనము 14

యూదావారు తిరిగిచూచి యోధులు తమకు ముందును వెనుకను ఉన్నట్టు తెలిసికొని యెహోవాకు ప్రార్థన చేసిరి, యాజకులును బూరలు ఊదిరి.

సంఖ్యాకాండము 23:21; 1 సమూయేలు 4:5-7; యెషయా 8:10; జెకర్యా 10:5; రోమీయులకు 8:31; ద్వితీయోపదేశకాండము 20:4; యెహోషువ 5:13-15; కీర్తనలు 20:7; హెబ్రీయులకు 2:10; సంఖ్యాకాండము 10:8; సంఖ్యాకాండము 10:9; సంఖ్యాకాండము 31:6; యెహోషువ 6:13-20; యోబు 15:25; యోబు 15:26; యోబు 40:9; యెషయా 45:9; యిర్మీయా 50:24; అపొస్తలుల కార్యములు 5:39; అపొస్తలుల కార్యములు 9:4; అపొస్తలుల కార్యములు 9:5; 2

దినవృత్తాంతములు 24:20; సంఖ్యాకాండము 14:41; ద్వితీయోపదేశకాండము 28:29; యోబు 9:4; యెషయా 54:17; యిర్మియా 2:37; యెహెజ్కేలు 17:9; సంఖ్యాకాండము 14:9; ద్వితీయోపదేశకాండము 3:22; ద్వితీయోపదేశకాండము 20:2; యెహోషువ 6:4; న్యాయాధిపతులు 12:3; 2 రాజులు 20:5; 1 దినవృత్తాంతములు 16:6; 2 దినవృత్తాంతములు 13:14; 2 దినవృత్తాంతములు 13:17; 2 దినవృత్తాంతములు 14:11; 2 దినవృత్తాంతములు 15:2; 2 దినవృత్తాంతములు 25:7; 2 దినవృత్తాంతములు 32:8; నెహెమ్యా 4:18; నెహెమ్యా 12:35; నెహెమ్యా 12:44; కీర్తనలు 46:7; కీర్తనలు 81:3; కీర్తనలు 108:11; యిర్మియా 32:5;

## వచనము 15

అప్పుడు యూదావారు ఆర్భటించిరి; యూదావారు ఆర్భటించినప్పుడు యరొబామును ఇశ్రాయేలువారందరును అబీయా యెదుటను యూదావారి యెదుటను నిలువలేకుండునట్లు దేవుడు వారిని మొత్తినందున

2 దినవృత్తాంతములు 20:22; యెహోషువ 8:4; సామెతలు 21:30; యిర్మియా 4:22; యెహోషువ 8:2; న్యాయాధిపతులు 20:14; 1 దినవృత్తాంతములు 5:20;

## వచనము 16

ఇశ్రాయేలువారు యూదా వారి యెదుటనుండి పారిపోయిరి. దేవుడు వారిని యూదా వారిచేతికి అప్పగించినందున

నిర్గమకాండము 14:10; యెహోషువ 8:20; న్యాయాధిపతులు 20:33-43; 2 సమూయేలు 10:8-14; 2 దినవృత్తాంతములు 14:11; 2 దినవృత్తాంతములు 18:31; కీర్తనలు 50:15; కీర్తనలు 91:5; 2 దినవృత్తాంతములు 13:12; సంఖ్యాకాండము 10:9; యెహోషువ 6:5; 1 దినవృత్తాంతములు 5:20; కీర్తనలు 81:3; సామెతలు 8:12;

## వచనము 17

అబీయాయును అతని జనులును వారిని ఘోరముగా సంహరించిరి. ఇశ్రాయేలు వారిలో అయిదు లక్షలమంది పరాక్రమశాలులు హతులైరి.

2 దినవృత్తాంతములు 20:21; యెహోషువ 6:16; యెహోషువ 6:20; న్యాయాధిపతులు 7:18-22; కీర్తనలు 47:1; కీర్తనలు 47:5; 2 దినవృత్తాంతములు 14:12; సంఖ్యాకాండము 32:4; యెహోషువ 11:8; న్యాయాధిపతులు 4:15; 2 రాజులు 5:1; కీర్తనలు 118:4-7; యెషయా 37:36; యెహోషువ 6:5; 1 దినవృత్తాంతములు 5:20;

## వచనము 18

ఈ ప్రకారము ఇశ్రాయేలువారు ఆ కాలమందు తగ్గింపబడిరి గాని యూదావారు తమ పితరుల దేవుడైన యెహోవాను ఆశ్రయించిన హేతువుచేత జయమొందిరి.

ఆదికాండము 14:20; ద్వితీయోపదేశకాండము 2:36; ద్వితీయోపదేశకాండము 3:3; యెహోషువ 10:12; యెహోషువ 21:44; న్యాయాధిపతులు 1:4; న్యాయాధిపతులు 11:21; 1 సమూయేలు 23:7; 2 సమూయేలు 18:7; కీర్తనలు 20:7; సామెతలు 24:22; లూకా 11:17;

## వచనము 19

అబీయా యరొబామును తరిమి, బేతేలును దాని గ్రామములను యెషానాను దాని గ్రామములను ఎఫ్రోనును దాని గ్రామములను పట్టుకొనెను.

2 దినవృత్తాంతములు 13:3; 2 దినవృత్తాంతములు 13:12; 2 దినవృత్తాంతములు 28:6; యెషయా 10:16-19; యెషయా 37:36; నహూము 1:5; 1 కొరింథీయులకు 10:22; యెహోషువ 10:20; న్యాయాధిపతులు 8:10; 1 సమూయేలు 4:10; 2 సమూయేలు 18:7; 1 రాజులు 12:19; 1 రాజులు 20:29; 2 దినవృత్తాంతములు 15:6; సామెతలు 17:14; సామెతలు 18:19; సామెతలు 24:22; లూకా 11:17; యాకోబు 3:6;

## వచనము 20

అబీయా బ్రదికిన కాలమున యరొబాము మరల బలము పొందలేదు,యెహోవా అతని మొత్తినందుచేత అతడు మరణమొందెను.

2 దినవృత్తాంతములు 16:8; 2 దినవృత్తాంతములు 16:9; 2 దినవృత్తాంతములు 20:20; 2 రాజులు 18:5; 1 దినవృత్తాంతములు 5:20; కీర్తనలు 22:4; కీర్తనలు 22:5; కీర్తనలు 146:5;

దానియేలు 3:28; నహూము 1:7; ఎఫెసీయులకు 1:12; 2 దినవృత్తాంతములు 14:11; 2 దినవృత్తాంతములు 16:7; యెషయా 26:3;

## వచనము 21

అబీయా వృద్ధినొందెను, అతడు పదునాలుగుమంది భార్యలను వివాహము చేసికొని యిరువది యిద్దరు కుమారులను పదునారుగురు కుమార్తెలను కనెను.

యెహోషువ 10:19; యెహోషువ 10:39; యెహోషువ 11:12; 1 సమూయేలు 31:7; 2 దినవృత్తాంతములు 15:8; యెహోషువ 15:9; యోహాను 11:54;

## వచనము 22

అబీయా చేసిన యితర కార్యములనుగూర్చియు, అతని చర్యనుగూర్చియు, అతని కాలమున జరిగిన సంగతులనుగూర్చియు ప్రవక్తయైన ఇద్దో రచించిన సటీక గ్రంథమునందు వ్రాయబడియున్నది.


కీర్తనలు 18:37; కీర్తనలు 18:38; 1 సమూయేలు 25:38; 1 సమూయేలు 26:10; యెహెజ్కేలు 24:16; అపోస్తలుల కార్యములు 12:23; 1 రాజులు 14:20; 1 రాజులు 15:9; 2 సమూయేలు 12:15; 1 రాజులు 14:31;

BIBLE Nestam
Disciples of JESUS

# 2 దినవృత్తాంతములు

# అధ్యాయము 14

# తెలుగు రిఫరెన్స్ బైబిలు




**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

## వచనము 1

అబీయా తన పితరులతో కూడ నిద్రింపగా జనులు అతనిని దావీదు పట్టణమందు పాతిపెట్టిరి; అతనికి బదులుగా అతని కుమారుడైన ఆసా రాజాయెను. ఇతని దినములలో దేశము పది సంవత్సరములు నెమ్మది పొందెను.

2 సమూయేలు 5:12; 2 సమూయేలు 5:13; 2 దినవృత్తాంతములు 11:21; న్యాయాధిపతులు 8:30; న్యాయాధిపతులు 8:31; న్యాయాధిపతులు 9:5; న్యాయాధిపతులు 10:4; 1 రాజులు 14:31; 1 రాజులు 15:7;

## వచనము 2

ఆసా తన దేవుడైన యెహోవా దృష్టికి అనుకూలముగాను యథార్థముగాను నడచినవాడై

2 దినవృత్తాంతములు 9:29; 2 దినవృత్తాంతములు 12:15; 1 రాజులు 15:7; 2 దినవృత్తాంతములు 20:34;

## వచనము 3

అన్యదేవతల బలిపీఠములను పడగొట్టి ఉన్నత స్థలములను పాడుచేసి ప్రతిమలను పగులగొట్టి దేవతా స్తంభములను కొట్టివేయించి

2 దినవృత్తాంతములు 9:31; 1 రాజులు 2:10; 1 రాజులు 14:31; 1 రాజులు 15:8-24; 1 దినవృత్తాంతములు 3:10; మత్తయి 1:7; మత్తయి 1:8; కీర్తనలు 68:30;

## వచనము 4

వారి పితరుల దేవుడైన యెహోవాను ఆశ్రయించుటకును, ధర్మశాస్త్రమునుబట్టియు విధినిబట్టియు క్రియలు జరిగించుటకును, యూదావారికి ఆజ్ఞాపించి

2 దినవృత్తాంతములు 31:20; 1 రాజులు 15:11; 1 రాజులు 15:14; లూకా 1:75; ద్వితీయోపదేశకాండము 28:7; 1 రాజులు 15:12; 1 రాజులు 22:43; 2 దినవృత్తాంతములు 17:3; 2 దినవృత్తాంతములు 20:32; 2 దినవృత్తాంతములు 21:12; 2 దినవృత్తాంతములు 34:2;

## వచనము 5

ఉన్నత స్థలములను సూర్య దేవతాస్తంభములను యూదావారి పట్టణములన్నిటిలోనుండి తీసివేసెను. అతని యేలుబడియందు రాజ్యము నెమ్మదిగా ఉండెను.

ద్వితీయోపదేశకాండము 7:5; 1 రాజులు 11:7; 1 రాజులు 11:8; 1 రాజులు 14:22-24; 2 దినవృత్తాంతములు 15:17; లేవీయకాండము 26:30; 1 రాజులు 15:12-14; 2 దినవృత్తాంతములు 34:4; నిర్గమకాండము 34:13; ద్వితీయోపదేశకాండము 7:5; ద్వితీయోపదేశకాండము 7:25; 2 రాజులు 23:14; న్యాయాధిపతులు 6:25-28; 1 రాజులు 11:7; 2 రాజులు 18:4; 2 రాజులు 23:6; 2 రాజులు 23:14; ద్వితీయోపదేశకాండము 12:3; 1 రాజులు 15:14; 2 దినవృత్తాంతములు 15:16; 2 దినవృత్తాంతములు 17:6; 2 దినవృత్తాంతములు 20:33; 2 దినవృత్తాంతములు 31:1;

## వచనము 6

ఆ సంవత్సరములలో అతనికి యుద్ధములు లేకపోవుటచేత దేశములో నెమ్మదికలిగియుండెను; యెహోవా అతనికి విశ్రాంతి దయచేసియుండగా అతడు యూదా దేశమున ప్రాకారములుగల పట్టణములను కట్టించెను.

2 దినవృత్తాంతములు 29:21; 2 దినవృత్తాంతములు 29:27; 2 దినవృత్తాంతములు 29:30; 2 దినవృత్తాంతములు 30:12; 2 దినవృత్తాంతములు 33:16; 2 దినవృత్తాంతములు 34:32; 2 దినవృత్తాంతములు 34:33; ఆదికాండము 18:19; యెహోషువ 24:15; 1 సమూయేలు 3:13; ఎజ్రా 10:7-12; నెహెమ్యా 13:9; నెహెమ్యా 13:19-22; కీర్తనలు 101:2-8; 2 దినవృత్తాంతములు 11:16; 2 దినవృత్తాంతములు 30:19; యెషయా 55:6; యెషయా 55:7; ఆమోసు 5:4; నెహెమ్యా 10:29-39; కీర్తనలు 119:10; 2 దినవృత్తాంతములు 14:7;

## వచనము 7

అతడు యూదావారికి ఈలాగు ప్రకటన చేసెను మన దేవుడైన యెహోవాను మనము ఆశ్రయించితిమి, ఆశ్రయించినందున ఆయన మన చుట్టును నెమ్మది కలుగజేసియున్నాడు; దేశమందు మనము

నిరభ్యంతరముగా తిరుగవచ్చును, మనము ఈ పట్టణములను కట్టించి, వాటికి ప్రాకారములను గోపురములను గుమ్మములను ద్వారబంధములను అమర్చుదము. కాగా వారు పట్టణములను కట్టి వృద్ధినొందిరి.

2 దినవృత్తాంతములు 34:4; 1 రాజులు 15:14; 2 రాజులు 23:11; 2 దినవృత్తాంతములు 32:5; యెషయా 17:8; యెషయా 27:9; యెహెజ్కేలు 6:4;

## వచనము 8

ఆ కాలమున డాళ్లను ఈటెలను పట్టుకొను మూడు లక్షలమంది యూదావారును, కేడెములు ధరించి విల్లువేయు రెండు లక్షల ఎనుబది వేలమంది బెన్యామీనీయులును కూడిన సైన్యము ఆసాకు ఉండెను; వీరందరును పరాక్రమశాలులై యుండిరి.

2 దినవృత్తాంతములు 8:2-6; 2 దినవృత్తాంతములు 11:5-12; న్యాయాధిపతులు 3:11; న్యాయాధిపతులు 3:30; న్యాయాధిపతులు 5:31; 1 రాజులు 5:4; 1 దినవృత్తాంతములు 22:9; 2 దినవృత్తాంతములు 15:15; యెహోషువ 23:1; యోబు 34:29; కీర్తనలు 46:9; 2 సమూయేలు 7:1; 1 రాజులు 8:56; 2 దినవృత్తాంతములు 14:7; 2 దినవృత్తాంతములు 17:12; 2 దినవృత్తాంతములు 20:30;

## వచనము 9

కూషీయుడైన జెరహు వారిమీద దండెత్తి వేయి వేల సైన్యమును మూడువందల రథములను కూర్చుకొని బయలుదేరి మారేషావరకు రాగా ఆసా అతనికి ఎదురుబోయెను.

2 దినవృత్తాంతములు 32:5; అపోస్తలుల కార్యములు 9:31; యోహాను 9:4; యోహాను 12:35; యోహాను 12:36; హెబ్రీయులకు 3:13-15; 2 దినవృత్తాంతములు 14:4; 1 దినవృత్తాంతములు 28:9; కీర్తనలు 105:3; కీర్తనలు 105:4; యిర్మియా 29:12-14; 1 పేతురు 3:12; 2 దినవృత్తాంతములు 14:6; యెహోషువ 23:1; మత్తయి 11:28; మత్తయి 11:29; 1 సమూయేలు 25:9; 2 దినవృత్తాంతములు 11:5; 2 దినవృత్తాంతములు 17:12; 2 దినవృత్తాంతములు 20:30; 2 దినవృత్తాంతములు 27:4; 2 దినవృత్తాంతములు 31:21;

వచనము 10

వారు మారేషానొద్ద జెపాతా అను పల్లపు స్థలమందు పంక్తులు తీర్చి యుద్ధము కలుపగా

2 దినవృత్తాంతములు 11:1; 2 దినవృత్తాంతములు 13:3; 2 దినవృత్తాంతములు 17:14-19; 2 దినవృత్తాంతములు 25:5; ఆదికాండము 49:8; 1 రాజులు 12:21; 1 దినవృత్తాంతములు 5:18; 1 దినవృత్తాంతములు 8:40; 2 దినవృత్తాంతములు 17:17; 2 దినవృత్తాంతములు 26:13;

వచనము 11

ఆసా తన దేవుడైన యెహోవాకు మొఱ్ఱపెట్టి యెహోవా, విస్తారమైన సైన్యము చేతిలో ఓడిపోకుండ బలములేనివారికి సహాయము చేయుటకు నీకన్న ఎవరును లేరు; మా దేవా యెహోవా, మాకు సహాయము చేయుము, నిన్నే నమ్ముకొని యున్నాము, నీ నామమునుబట్టియే యీ సైన్యమును ఎదిరించుటకు బయలుదేరియున్నాము. యెహోవా నీవే మా దేవుడవు, నరమాత్రులను నీ పైని జయమొందనియ్యకుము అని ప్రార్థింపగా

2 దినవృత్తాంతములు 12:2; 2 దినవృత్తాంతములు 12:3; 2 దినవృత్తాంతములు 16:8; 2 రాజులు 19:9; యెషయా 8:9; యెషయా 8:10; యెహెజ్కేలు 30:5; ప్రకటన 16:14; యెహోషువ 15:44; మీకా 1:15; ద్వితీయోపదేశకాండము 28:7; న్యాయాధిపతులు 7:12; న్యాయాధిపతులు 10:9; 1 రాజులు 8:44; 1 దినవృత్తాంతములు 19:7; 2 దినవృత్తాంతములు 6:34; 2 దినవృత్తాంతములు 13:3; 2 దినవృత్తాంతములు 13:8; కీర్తనలు 33:16; కీర్తనలు 46:6; కీర్తనలు 48:3; యెషయా 18:2; యెషయా 43:3; యిర్మియా 21:2;

వచనము 12

యెహోవా ఆ కూషీయులను ఆసా యెదుటను యూదావారి యెదుటను నిలువనియ్యక వారిని మొత్తినందున వారు పారిపోయిరి.

యెహోషువ 19:4; న్యాయాధిపతులు 1:17; 1 దినవృత్తాంతములు 5:20; 1 దినవృత్తాంతములు 19:9;

వచనము 13

ఆసాయును అతనితో కూడనున్న వారును గెరారువరకు వారిని తరుమగా కూషీయులు మరల పంక్తులు తీర్చలేక యెహోవా భయముచేతను ఆయన సైన్యపు భయముచేతను పారిపోయిరి. యూదావారు విశేషమైన కొల్లసొమ్ము పట్టుకొనిరి.

2 దినవృత్తాంతములు 13:14; 2 దినవృత్తాంతములు 18:31; 2 దినవృత్తాంతములు 32:20; నిర్గమకాండము 14:10; 1 దినవృత్తాంతములు 5:20; కీర్తనలు 18:6; కీర్తనలు 22:5; కీర్తనలు 34:6; కీర్తనలు 50:15; కీర్తనలు 91:15; కీర్తనలు 120:1; అపోస్తలుల కార్యములు 2:21; లేవీయకాండము 26:8; ద్వితీయోపదేశకాండము 32:30; న్యాయాధిపతులు 7:7; 1 సమూయేలు 14:6; 1 రాజులు 20:27-30; ఆమోసు 5:9; 2 కొరింథీయులకు 12:9; 2 కొరింథీయులకు 12:10; 2 దినవృత్తాంతములు 20:12; ద్వితీయోపదేశకాండము 32:36; యెషయా 40:29-31; 2 దినవృత్తాంతములు 32:8; 1 సమూయేలు 17:35; 1 సమూయేలు 17:36; కీర్తనలు 37:5; సామెతలు 18:10; యెషయా 26:3; యెషయా 26:4; యెషయా 41:10-14; యోహాను 14:1; యోహాను 14:27; రోమీయులకు 8:31; 2 దినవృత్తాంతములు 13:12; 2 దినవృత్తాంతములు 13:18; 1 సమూయేలు 17:45; 1 సమూయేలు 17:46; కీర్తనలు 20:5; కీర్తనలు 20:7; యెషయా 26:13; అపోస్తలుల కార్యములు 3:16; ద్వితీయోపదేశకాండము 32:27; యెహోషువ 7:8; యెహోషువ 7:9; 1 సమూయేలు 2:9; కీర్తనలు 9:19; కీర్తనలు 79:9; కీర్తనలు 79:10; యెషయా 2:22; యిర్మియా 1:19; జెకర్యా 2:8; మత్తయి 16:18; అపోస్తలుల కార్యములు 9:4; ద్వితీయోపదేశకాండము 1:30; ద్వితీయోపదేశకాండము 20:1; యెహోషువ 14:12; న్యాయాధిపతులు 7:2; 1 రాజులు 12:21; 1 రాజులు 15:11; 1 రాజులు 18:37; 1 రాజులు 20:15; 1 రాజులు 22:43; 2 రాజులు 18:5; 2 రాజులు 19:15; 2 దినవృత్తాంతములు 6:34; 2 దినవృత్తాంతములు 17:3; 2 దినవృత్తాంతములు 20:7; 2 దినవృత్తాంతములు 20:32; 2 దినవృత్తాంతములు 25:8; 2 దినవృత్తాంతములు 26:7; కీర్తనలు 11:1; కీర్తనలు 108:11; కీర్తనలు 118:12; యెషయా 28:12; యెషయా 37:15; జెకర్యా 4:6; మత్తయి 8:25; హెబ్రీయులకు 11:34; యాకోబు 5:16;

## వచనము 14

గెరారు చుట్టునున్న పట్టణములలోని వారందరి మీదికి యెహోవా భయము వచ్చెను గనుక ఆ పట్టణములన్నిటిని కొల్లపెట్టి, వాటిలోనున్న మిక్కుటమైన కొల్లసొమ్మంతయు దోచుకొనిరి.

2 దినవృత్తాంతములు 13:15; 2 దినవృత్తాంతములు 20:22; నిర్గమకాండము 14:25; ద్వితీయోపదేశకాండము 28:7; ద్వితీయోపదేశకాండము 32:39; యెహోషువ 10:10; కీర్తనలు 60:12; కీర్తనలు 136:17; కీర్తనలు 136:18; 1 కొరింథీయులకు 9:26; 1 కొరింథీయులకు 15:57; ద్వితీయోపదేశకాండము 1:30; 2 రాజులు 7:16; 2 దినవృత్తాంతములు 6:34; 2 దినవృత్తాంతములు 12:3; కీర్తనలు 76:3; కీర్తనలు 118:12; యాకోబు 5:16;

## వచనము 15

మరియు వారు పసులసాలలను పడగొట్టి విస్తారమైన గొఱ్ఱలను ఒంటెలను సమకూర్చుకొని యెరూషలేమునకు తిరిగివచ్చిరి.

2 దినవృత్తాంతములు 14:14; ఆదికాండము 10:1; ఆదికాండము 10:19; ఆదికాండము 20:1; ఆదికాండము 26:1; యోబు 6:9; యోబు 9:4; 2 దెస్సలోనీకయులకు 1:9; యెహోషువ 5:14; 1 సమూయేలు 25:28; 1 దినవృత్తాంతములు 12:22; కీర్తనలు 108:11; ద్వితీయోపదేశకాండము 20:14; 1 రాజులు 15:15; 2 దినవృత్తాంతములు 15:11; కీర్తనలు 76:3; యెషయా 33:4; జెకర్యా 14:14;


BIBLE Nestam

*Disciples of JESUS*

# 2 దినవృత్తాంతములు

# అధ్యాయము 15

# తెలుగు రిఫరెన్స్ బైబిలు



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

## వచనము 1

ఆ కాలమున దేవుని ఆత్మ ఓదేదు కుమారుడైన అజర్యామీదికి రాగా అతడు ఆసాను ఎదుర్కొనబోయి యీలాగు ప్రకటించెను

2 దినవృత్తాంతములు 17:10; 2 దినవృత్తాంతములు 20:29; ఆదికాండము 35:5; ద్వితీయోపదేశకాండము 2:25; యెహోషువ 2:9-11; యెహోషువ 2:24; యెహోషువ 5:1; 1 సమూయేలు 14:15; 2 రాజులు 7:6; యోబు 15:21; కీర్తనలు 48:5; కీర్తనలు 48:6; యెషయా 31:9; 2 దినవృత్తాంతములు 20:25; న్యాయాధిపతులు 14:19; 2 రాజులు 7:7; 2 రాజులు 7:8; 2 రాజులు 7:16; కీర్తనలు 68:12; యెషయా 33:23; రోమీయులకు 8:37; ఆదికాండము 20:1; నిర్గమకాండము 23:27; లేవీయకాండము 26:36; 1 సమూయేలు 11:7; 2 దినవృత్తాంతములు 14:13;

## వచనము 2

ఆసా, యూదావారలారా, బెన్యామీనీయులారా, మీరందరు నా మాట వినుడి. మీరు యెహోవా పక్షపువారైనయెడల ఆయన మీ పక్షమున నుండును; మీరు ఆయనయొద్ద విచారణచేసినయెడల ఆయన మీకు ప్రత్యక్షమగును; మీరు ఆయనను విసర్జించినయెడల ఆయన మిమ్మును విసర్జించును,

1 దినవృత్తాంతములు 4:41; సంఖ్యాకాండము 31:9; సంఖ్యాకాండము 31:30-47; 1 సమూయేలు 30:20; 1 దినవృత్తాంతములు 5:21;

## వచనము 3

నిజమైన దేవుడైనను ఉపదేశముచేయు యాజకులైనను, ధర్మశాస్త్రమైనను చాలా దినములు ఇశ్రాయేలీయులకు లేకుండపోవును.

2 దినవృత్తాంతములు 20:14; 2 దినవృత్తాంతములు 24:20; సంఖ్యాకాండము 24:2; న్యాయాధిపతులు 3:10; 2 సమూయేలు 23:2; 2 పేతురు 1:21; 2 దినవృత్తాంతములు 15:8;

## వచనము 4

తమ శ్రమయందు వారు ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాయొద్దకు మళ్లుకొని ఆయనను వెదకినపుడు ఆయన వారికి ప్రత్యక్షమాయెను.

2 దినవృత్తాంతములు 13:4; 2 దినవృత్తాంతములు 20:15; 2 దినవృత్తాంతములు 20:20; న్యాయాధిపతులు 9:7; కీర్తనలు 49:1; కీర్తనలు 49:2; యెషయా 7:13; మత్తయి 13:9; ప్రకటన 2:7; ప్రకటన 2:11; ప్రకటన 2:17; ప్రకటన 2:29; ప్రకటన 3:6; ప్రకటన 3:13; ప్రకటన 3:22; 2 దినవృత్తాంతములు 13:12; 2 దినవృత్తాంతములు 32:8; ద్వితీయోపదేశకాండము 20:1; యాకోబు 4:8; 2 దినవృత్తాంతములు 15:4; 2 దినవృత్తాంతములు 15:15; 2 దినవృత్తాంతములు 33:12; యెషయా 55:6; యెషయా 55:7; యిర్మియా 29:12-14; మత్తయి 7:7; మత్తయి 7:8; 2 దినవృత్తాంతములు 12:1-3; 2 దినవృత్తాంతములు 24:20; 2 రాజులు 21:14; 1 దినవృత్తాంతములు 28:9; రోమీయులకు 11:1; రోమీయులకు 11:2; హెబ్రీయులకు 10:38; హెబ్రీయులకు 12:25; సంఖ్యాకాండము 14:9; సంఖ్యాకాండము 14:43; సంఖ్యాకాండము 32:15; ద్వితీయోపదేశకాండము 31:17; ద్వితీయోపదేశకాండము 33:12; యెహోషువ 22:31; యెహోషువ 24:20; న్యాయాధిపతులు 6:13; న్యాయాధిపతులు 16:20; 1 సమూయేలు 2:30; 1 సమూయేలు 12:22; 1 రాజులు 9:6; 1 రాజులు 11:25; 1 రాజులు 11:33; 1 రాజులు 18:18; 2 రాజులు 18:7; 2 దినవృత్తాంతములు 12:5; 2 దినవృత్తాంతములు 17:3; 2 దినవృత్తాంతములు 19:11; 2 దినవృత్తాంతములు 20:17; 2 దినవృత్తాంతములు 21:10; 2 దినవృత్తాంతములు 25:27; 2 దినవృత్తాంతములు 26:5; 2 దినవృత్తాంతములు 28:6; 2 దినవృత్తాంతములు 30:9; 2 దినవృత్తాంతములు 34:3; 2 దినవృత్తాంతములు 34:25; ఎజ్రా 8:22; కీర్తనలు 53:2; యెషయా 2:6; యెషయా 45:19; యిర్మియా 1:16; యిర్మియా 23:33; విలాపవాక్యములు 3:25; హోషేయ 3:4; ఆమోసు 5:4; ఆమోసు 5:14; హగ్గయి 1:13;

## వచనము 5

ఆ కాలములలో దేశముల కాపురస్థులందరిలోను గొప్ప కల్లోలములు కలిగెను గనుక తమ పనిపాటలను చక్కపెట్టుకొనుటకై తిరుగువారికి సమాధానము లేకుండెను.

1 రాజులు 12:28-33; హోషేయ 3:4; యిర్మియా 10:10; యోహాను 17:3; 1 దెస్సలోనీకయులకు 1:9; 1 యోహాను 5:20; 2 దినవృత్తాంతములు 17:8; 2 దినవృత్తాంతములు 17:9; లేవీయకాండము 10:11; ద్వితీయోపదేశకాండము 33:10; నెహెమ్యా 8:9; యెహెజ్కేలు 44:21-23; మీకా 3:11; మలాకీ 2:7; మత్తయి 2:4; మత్తయి 2:5; 1 తిమోతి 3:2; రోమీయులకు 2:12; రోమీయులకు 7:8; రోమీయులకు 7:9; 1 కొరిందియులకు 9:21; 2 దినవృత్తాంతములు 17:7; 2 దినవృత్తాంతములు 30:22; విలాపవాక్యములు 2:9; హోషేయ 4:6; ఎఫెసీయులకు 2:12; ఎఫెసీయులకు 4:11;

## వచనము 6

దేవుడు జనములను సకలవిధములైన బాధలతో శ్రమపరచెను గనుక జనము జనమును, పట్టణము పట్టణమును, పాడుచేసెను.

ద్వితీయోపదేశకాండము 4:29; ద్వితీయోపదేశకాండము 4:30; న్యాయాధిపతులు 3:9; న్యాయాధిపతులు 3:10; న్యాయాధిపతులు 10:10-16; కీర్తనలు 106:44; హోషేయ 6:1; హోషేయ 14:1-3; 2 దినవృత్తాంతములు 15:15; యెషయా 55:6; యెషయా 65:1; యెషయా 65:2; రోమీయులకు 10:20; 2 దినవృత్తాంతములు 15:2; 2 దినవృత్తాంతములు 15:12; యెషయా 37:3; జెకర్యా 1:3;

## వచనము 7

కాగా మీరు బలహీనులు కాక ధైర్యము వహించుడి, మీ కార్యము సఫలమగును.

న్యాయాధిపతులు 5:6; 1 సమూయేలు 13:6; కీర్తనలు 121:8; మత్తయి 24:6; మత్తయి 24:7; లూకా 21:25; లేవీయకాండము 26:22; ద్వితీయోపదేశకాండము 28:19; న్యాయాధిపతులు 2:14; న్యాయాధిపతులు 10:9; 2 దినవృత్తాంతములు 16:1; కీర్తనలు 89:40; కీర్తనలు 107:39;

యెషయా 8:22; యిర్మీయా 6:25; యిర్మీయా 16:5; యెహెజ్కేలు 35:7; జెకర్యా 8:10; లూకా 21:10;

## వచనము 8

ప్రవక్తయైన ఓదేదు ప్రవచించిన యీ మాటలు ఆసా వినినప్పుడు అతడు ధైర్యము తెచ్చుకొని యూదా బెన్యామీనీయుల దేశమంతటినుండియు, ఎఫ్రాయిము మన్యములో తాను పట్టుకొనిన పట్టణములలోనుండియు హేయములైన విగ్రహములన్నిటిని తీసివేసి, యెహోవా మంటపము ఎదుటనుండు యెహోవా బలిపీఠమును మరల కట్టించి

2 దినవృత్తాంతములు 12:15; 2 దినవృత్తాంతములు 13:17; మార్కు 13:8; లూకా 21:9; లూకా 21:10; 2 దినవృత్తాంతములు 33:11; 2 దినవృత్తాంతములు 36:17; న్యాయాధిపతులు 2:14; కీర్తనలు 106:41; యెషయా 10:6; ఆమోసు 3:6; లూకా 21:22-24; 2 దినవృత్తాంతములు 15:15; యోబు 4:20; కీర్తనలు 107:39; యెషయా 8:22; యెషయా 42:24; యిర్మీయా 16:5; యిర్మీయా 25:32; యెహెజ్కేలు 35:7; మత్తయి 24:7;

## వచనము 9

యూదా వారినందరిని బెన్యామీనీయులనందరిని, ఎఫ్రాయిము మనష్షే షిమ్యోను గోత్రస్థానములలోనుండి వచ్చి వారిమధ్య నివసించు పరదేశులను సమకూర్చెను. అతని దేవుడైన యెహోవా అతనికి సహాయుడై యుండుట చూచి ఇశ్రాయేలువారిలోనుండి విస్తారమైన జనులు అతని పక్షము చేరిరి.

యెహోషువ 1:7; యెహోషువ 1:9; 1 దినవృత్తాంతములు 28:20; కీర్తనలు 27:14; యెషయా 35:3; యెషయా 35:4; దానియేలు 10:19; 1 కొరింథీయులకు 16:13; ఎఫెసీయులకు 6:10; ఆదికాండము 15:1; రూతు 2:12; కీర్తనలు 19:11; కీర్తనలు 58:11; మత్తయి 5:12; మత్తయి 5:46; మత్తయి 6:1; మత్తయి 6:4; మత్తయి 6:6; మత్తయి 6:18; మత్తయి 10:41; మత్తయి 10:42; లూకా 6:35; రోమీయులకు 4:4; రోమీయులకు 4:5; 1 కొరింథీయులకు 3:8; 1 కొరింథీయులకు 3:14; 1 కొరింథీయులకు 9:17; 1 కొరింథీయులకు 9:18; 1 కొరింథీయులకు

15:58; కొలొస్సయులకు 3:24; హెబ్రీయులకు 6:10; హెబ్రీయులకు 10:35; 2 యోహాను 1:8; నెహెమ్యా 6:9; యిర్మీయా 31:16;

## వచనము 10

ఆసా యేలుబడియందు పదునైదవ సంవత్సరమున మూడవ నెలను వారు యెరూషలేములో కూడి

2 దినవృత్తాంతములు 15:1; 2 దినవృత్తాంతములు 19:11; యెషయా 44:14; అపోస్తలుల కార్యములు 28:15; లేవీయకాండము 18:30; ద్వితీయోపదేశకాండము 27:15; 1 రాజులు 11:5; 1 రాజులు 11:7; 2 రాజులు 23:13; యెషయా 65:4; యిర్మీయా 16:18; యెహెజ్కేలు 8:10; 1 పేతురు 4:3; ప్రకటన 17:4; ప్రకటన 17:5; 2 దినవృత్తాంతములు 13:19; 2 దినవృత్తాంతములు 4:1; 2 దినవృత్తాంతములు 8:12; 2 దినవృత్తాంతములు 29:18; 2 రాజులు 16:14; 2 రాజులు 18:22; న్యాయాధిపతులు 10:16; 1 రాజులు 21:26; 1 రాజులు 22:43; 2 దినవృత్తాంతములు 17:2; 2 దినవృత్తాంతములు 17:3; 2 దినవృత్తాంతములు 19:4; యిర్మీయా 4:1; యెహెజ్కేలు 20:7; మత్తయి 25:16;

## వచనము 11

తాము తీసికొనివచ్చిన కొల్లసొమ్ములోనుండి ఆ దినమున ఏడువందల యెద్దులను ఏడువేల గొఱ్ఱలను యెహోవాకు బలులుగా అర్పించి

2 దినవృత్తాంతములు 11:16; 2 దినవృత్తాంతములు 30:1-11; 2 దినవృత్తాంతములు 30:25; 1 రాజులు 12:19; 1 దినవృత్తాంతములు 12:19; ఆదికాండము 39:3; 1 సమూయేలు 18:28; 1 రాజులు 3:28; జెకర్యా 8:21-23; అపోస్తలుల కార్యములు 7:9; అపోస్తలుల కార్యములు 7:10; అపోస్తలుల కార్యములు 9:31; ఆదికాండము 49:8; 2 దినవృత్తాంతములు 16:1; 2 దినవృత్తాంతములు 17:3; యిర్మీయా 7:15; యెహెజ్కేలు 37:16;

## వచనము 12

పూర్ణహృదయముతోను పూర్ణాత్మతోను తమ పితరుల దేవుడైన యెహోవాయొద్ద తాము విచారణ చేయుదుమనియు

ఎస్తేరు 8:9;

## వచనము 13

పిన్నలేగాని పెద్దలేగాని పురుషులేగాని స్త్రీలే గాని ఇశ్రాయేలీయుల దేవుడైన యెహోవాయొద్ద విచారణ చేయనివారికందరికిని మరణము విధించుదుమనియు నిష్కర్ష చేసికొనిరి.

2 దినవృత్తాంతములు 14:13-15; సంఖ్యాకాండము 31:28; సంఖ్యాకాండము 31:29; సంఖ్యాకాండము 31:50; 1 సమూయేలు 15:15; 1 సమూయేలు 15:21; 1 దినవృత్తాంతములు 26:26; 1 దినవృత్తాంతములు 26:27; 2 దినవృత్తాంతములు 1:6; 2 దినవృత్తాంతములు 7:5; 1 రాజులు 8:63;

## వచనము 14

వారు ఎలుగెత్తి బొబ్బలిడుచు, మేళములతోను బూరల నాదముతోను భేరీధ్వనులతోను యెహోవా సన్నిధిని ప్రమాణము చేసిరి.

2 దినవృత్తాంతములు 23:16; 2 దినవృత్తాంతములు 29:10; 2 దినవృత్తాంతములు 34:31; 2 దినవృత్తాంతములు 34:32; ద్వితీయోపదేశకాండము 29:1; ద్వితీయోపదేశకాండము 29:12; 2 రాజులు 23:3; నెహెమ్యా 9:38; నెహెమ్యా 10:29; యిర్మియా 50:5; 2 కొరిందీయులకు 8:5; 2 దినవృత్తాంతములు 15:4; ద్వితీయోపదేశకాండము 4:29; ద్వితీయోపదేశకాండము 10:12; 1 రాజులు 8:48; యిర్మియా 29:12; యిర్మియా 29:13; అపోస్తలుల కార్యములు 24:14; యెహోషువ 24:25; 2 రాజులు 11:4; 2 రాజులు 11:17; 2 దినవృత్తాంతములు 15:15; 2 దినవృత్తాంతములు 34:30; నెహెమ్యా 13:25; యిర్మియా 29:14; యిర్మియా 34:8;

## వచనము 15

ఈలాగు ప్రమాణము చేయబడగా యూదావారందరును సంతోషించిరి; వారు పూర్ణహృదయముతో ప్రమాణముచేసి పూర్ణమనస్సుతో ఆయనను వెదకియుండిరి గనుక యెహోవా వారికి ప్రత్యక్షమై చుట్టునున్న దేశస్థులతో యుద్ధములు లేకుండ వారికి నెమ్మది కలుగజేసెను.

నిర్గమకాండము 22:20; ద్వితీయోపదేశకాండము 13:5-15; ద్వితీయోపదేశకాండము 17:2-5; 1 రాజులు 18:40; ఆదికాండము 19:11; నిర్గమకాండము 12:29; ద్వితీయోపదేశకాండము 29:18; యోబు 3:19; యోబు 34:19; కీర్తనలు 115:13; అపోస్తలుల కార్యములు 26:22; ప్రకటన 6:15; ప్రకటన 20:12; 2 రాజులు 23:2; 2 దినవృత్తాంతములు 18:30; 2 దినవృత్తాంతములు 29:10; 2 దినవృత్తాంతములు 34:30; నెహెమ్యా 5:12; నెహెమ్యా 9:38; నెహెమ్యా 10:29; కీర్తనలు 119:106; ప్రకటన 13:16;

## వచనము 16

మరియు తన తల్లియైన మయకా అసహ్యమైన యొక దేవతా స్తంభమును నిలిపినందున ఆమె యిక పట్టపుదేవియై యుండకుండ రాజైన ఆసా ఆమెను త్రోసివేసి, ఆమె నిలిపిన విగ్రహమును పడగొట్టి ఛిన్నాభిన్నము చేసి కిద్రోను వాగుదగ్గర దాని కాల్చివేసెను.

నెహెమ్యా 5:13; నెహెమ్యా 10:29; కీర్తనలు 81:1-4; 2 దినవృత్తాంతములు 23:16; నెహెమ్యా 5:12; కీర్తనలు 119:106; యెషయా 45:23;

## వచనము 17

ఆసా ఉన్నత స్థలములను ఇశ్రాయేలీయులలోనుండి తీసివేయలేదు గాని యితడు బ్రదికిన కాలమంతయు ఇతని హృదయము యథార్థముగా ఉండెను.

2 దినవృత్తాంతములు 23:16-21; 2 దినవృత్తాంతములు 29:10; 2 దినవృత్తాంతములు 29:36; ద్వితీయోపదేశకాండము 26:11; నెహెమ్యా 8:9; కీర్తనలు 32:11; కీర్తనలు 119:111; సామెతలు 3:17; 2 కొరింథీయులకు 1:12; కీర్తనలు 119:106; 2 దినవృత్తాంతములు 15:2; 2 దినవృత్తాంతములు 15:4; 2 దినవృత్తాంతములు 15:12; యెషయా 26:8; యెషయా 45:19; ఫిలిప్పీయులకు 1:23; 2 దినవృత్తాంతములు 15:4; 2 దినవృత్తాంతములు 15:6; యెహోషువ 23:1; యోబు 34:29; ద్వితీయోపదేశకాండము 4:29; యెహోషువ 24:25; 1 రాజులు 15:13; 2 దినవృత్తాంతములు 14:6; 2 దినవృత్తాంతములు 20:30; 2 దినవృత్తాంతములు 34:31; యెషయా 45:23;

## వచనము 18

తన తండ్రి ప్రతిష్ఠించినట్టియు, తాను ప్రతిష్ఠించినట్టియు వెండిని బంగారమును ఉపకరణములను అతడు తీసికొని దేవుని మందిరమునందుంచెను.

1 రాజులు 15:13-24; 1 రాజులు 15:2; 1 రాజులు 15:10; 2 దినవృత్తాంతములు 14:3-5; నిర్గమకాండము 32:27; నిర్గమకాండము 32:28; ద్వితీయోపదేశకాండము 13:6-8; ద్వితీయోపదేశకాండము 33:9; జెకర్యా 13:3; మార్కు 3:21; మార్కు 3:31-35; 2 కొరింధీయులకు 5:16; 2 దినవృత్తాంతములు 14:3-5; 2 దినవృత్తాంతములు 34:7; నిర్గమకాండము 32:20; లేవీయకాండము 26:30; ద్వితీయోపదేశకాండము 7:5; ద్వితీయోపదేశకాండము 7:25; ద్వితీయోపదేశకాండము 7:26; ద్వితీయోపదేశకాండము 9:21; 1 రాజులు 15:14-24; 2 రాజులు 23:6; 2 రాజులు 23:12; 2 రాజులు 23:15; న్యాయాధిపతులు 3:7; 2 దినవృత్తాంతములు 29:16; 2 దినవృత్తాంతములు 30:14; దానియేలు 5:2; యోహాను 18:1;

## వచనము 19

ఆసా యేలుబడియందు ముప్పది యయిదవ సంవత్సరమువరకు యుద్ధములు జరుగలేదు.


2 దినవృత్తాంతములు 14:3-5; ద్వితీయోపదేశకాండము 12:13; ద్వితీయోపదేశకాండము 12:14; 1 రాజులు 3:2-4; 1 రాజులు 22:43; 2 రాజులు 12:3; 2 రాజులు 14:4; 2 దినవృత్తాంతములు 16:7-12; 1 రాజులు 11:4; ఆదికాండము 6:9; 1 రాజులు 15:11; 1 రాజులు 15:14; 2 దినవృత్తాంతములు 16:9; 2 దినవృత్తాంతములు 17:6; 2 దినవృత్తాంతములు 33:17; కీర్తనలు 101:2; కీర్తనలు 119:80;

BIBLE Nestam
Disciples of JESUS

# 2 దినవృత్తాంతములు

# అధ్యాయము 16

# తెలుగు రిఫరెన్స్ బైబిలు




**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

## వచనము 1

ఆసా యేలుబడియందు ముప్పది ఆరవ సంవత్సరమున ఇశ్రాయేలు రాజైన బయెషా యూదావారిమీద దండెత్తి బయలుదేరి యూదా రాజైన ఆసాయొద్దకు రాకపోకలు జరుగకుండునట్లు రామాను కట్టింపగా

1 రాజులు 7:51; 1 రాజులు 15:14; 1 రాజులు 15:15; 1 దినవృత్తాంతములు 26:20-26; యెహోషువ 6:19; 1 రాజులు 15:18; 2 రాజులు 12:4;

## వచనము 2

ఆసా యెహోవా మందిరమందును రాజనగరునందును ఉన్న బొక్కసములలోని వెండి బంగారములను తీసి, దమస్కులో నివాసముచేయు సిరియా రాజగు బెన్హదదు నొద్దకు దూతలచేత పంపించి

2 దినవృత్తాంతములు 16:1; 1 రాజులు 15:16; 1 రాజులు 15:17; 1 రాజులు 15:31; 1 రాజులు 15:33; 1 రాజులు 15:32;

## వచనము 3

నా తండ్రికిని నీ తండ్రికిని కలిగియున్నట్లు నాకును నీకును సంధి కలిగియున్నది, వెండిని బంగారమును నీకు పంపియున్నాను, ఇశ్రాయేలు రాజైన బయెషా నన్ను విడిచి ఆవలికి పోవునట్లుగా నీవు అతనితో చేసియున్న సంధిని భంగము చేయుమని వర్తమానము చేసెను.

1 రాజులు 15:32; 1 రాజులు 15:16-22; 2 దినవృత్తాంతములు 11:13-17; 2 దినవృత్తాంతములు 15:5; 2 దినవృత్తాంతములు 15:9; 1 రాజులు 12:27; 1 రాజులు 15:17; 1 రాజులు 16:5; 2 దినవృత్తాంతములు 15:19; 2 దినవృత్తాంతములు 16:5; యిర్మియా 41:9; మీకా 1:14; హెబ్రీయులకు 11:34;

## వచనము 4

బెన్హదదు రాజైన ఆసా మాట అంగీకరించి, తన సైన్యముల అధిపతులను ఇశ్రాయేలువారి పట్టణములమీదికి పంపగా వీరు ఈయోనును దానును ఆబేల్మాయీమును నఫ్తాలి ప్రదేశమునకు చేరిన పట్టణములలోని కొట్లను కొల్లపెట్టిరి.

2 దినవృత్తాంతములు 28:21; 2 రాజులు 12:18; 2 రాజులు 16:8; 2 రాజులు 18:15; 1 రాజులు 15:18; 1 రాజులు 20:1; 1 దినవృత్తాంతములు 19:6; 1 దినవృత్తాంతములు 27:25; యెషయా 30:6; ఆమోసు 1:4;

## వచనము 5

బయెషా అది విని రామాను ప్రాకారములతో కట్టించుట మానివేసి తాను చేయుచున్న పని చాలించెను.

2 దినవృత్తాంతములు 18:3; 2 దినవృత్తాంతములు 19:2; న్యాయాధిపతులు 2:2; యెషయా 31:1-3; 2 కొరింధీయులకు 6:16; ఆదికాండము 20:9; ఆదికాండము 20:10; నిర్గమకాండము 32:21; యెహోషువ 9:19; యెహోషువ 9:20; 2 సమూయేలు 21:2; కీర్తనలు 15:4; యెహెజ్కేలు 17:18; యెహెజ్కేలు 17:19; రోమీయులకు 1:31; రోమీయులకు 1:32; 2 తిమోతి 3:3; 1 రాజులు 15:19; 1 దినవృత్తాంతములు 19:6; 2 దినవృత్తాంతములు 16:7;

## వచనము 6

అప్పుడు రాజైన ఆసా యూదా వారినందరిని సమకూర్చెను; వీరు పోయి బయెషా కట్టించుచుండిన రామా పట్టణపు రాళ్లను దూలములను తీసికొనివచ్చిరి, వాటితో ఆసా గెబను మిస్పాను ప్రాకార పురములుగా కట్టించెను.

1 తిమోతి 6:10; 2 పేతురు 2:15; 1 రాజులు 15:20; ఆదికాండము 14:14; న్యాయాధిపతులు 18:28; న్యాయాధిపతులు 18:29; న్యాయాధిపతులు 20:1; 1 రాజులు 15:20; 2 దినవృత్తాంతములు 8:6; 2 దినవృత్తాంతములు 17:12; 1 రాజులు 9:19; 2 సమూయేలు 20:14; 1 రాజులు 20:34; 2 రాజులు 15:29; యెషయా 9:1;

## వచనము 7

ఆ కాలమందు దీర్ఘదర్శియైన హనానీ యూదా రాజైన ఆసాయొద్దకు వచ్చి అతనితో ఈలాగు ప్రకటించెను నీవు నీ దేవుడైన యెహోవాను నమ్ముకొనక సిరియా రాజును నమ్ముకొంటివే? సిరియా రాజుయొక్క సైన్యము నీ వశమునుండి తప్పించుకొనిపోయెను.

2 దినవృత్తాంతములు 16:1; 1 రాజులు 15:21;

## వచనము 8

బహు విస్తారమైన రథములును గుఱ్ఱపు రౌతులునుగల కూషీయులును లూబీయులును గొప్ప దండై వచ్చిరిగదా? అయినను నీవు యెహోవాను నమ్ముకొనినందున ఆయన వారిని నీచేతి కప్పగించెను.

1 రాజులు 15:22; యెహోషువ 18:24-26; 2 దినవృత్తాంతములు 21:17; 1 దినవృత్తాంతములు 6:60; యెషయా 10:29; జెకర్యా 14:10; యెహోషువ 15:38; యెహోషువ 18:26; 1 సమూయేలు 7:6; 1 సమూయేలు 7:16; 1 సమూయేలు 10:17; 2 దినవృత్తాంతములు 11:5; నెహెమ్యా 3:7;

## వచనము 9

తనయెడల యథార్థహృదయము గలవారిని బలపరచుటకై యెహోవా కనుదృష్టి లోకమందంతట సంచారము చేయుచున్నది; యీ విషయమందు నీవు మతితప్పి ప్రవర్తించితివి గనుక ఇది మొదలుకొని నీకు యుద్ధములే కలుగును.

2 దినవృత్తాంతములు 19:2; 2 దినవృత్తాంతములు 20:34; 1 రాజులు 16:1; కీర్తనలు 146:3-6; యెషయా 31:1; యెషయా 32:2; యిర్మియా 17:5; యిర్మియా 17:6; ఎఫెసీయులకు 1:12; ఎఫెసీయులకు 1:13; 2 దినవృత్తాంతములు 13:18; 2 దినవృత్తాంతములు 32:7; 2 దినవృత్తాంతములు 32:8; 2 రాజులు 18:5; 1 దినవృత్తాంతములు 5:20; 2 దినవృత్తాంతములు 16:3; 1 సమూయేలు 9:9; 1 రాజులు 15:11; 1 రాజులు 22:43; 2 రాజులు 20:14; 2 దినవృత్తాంతములు 15:17; 2 దినవృత్తాంతములు 16:8; 2 దినవృత్తాంతములు 20:32; 2 దినవృత్తాంతములు 25:15; 2 దినవృత్తాంతములు 26:18; కీర్తనలు 118:12; కీర్తనలు 141:5; యెషయా 22:11; యెషయా 36:7; యెషయా 39:3; హోషేయ 14:3; ఆమోసు 7:14;

## వచనము 10

ఆ దీర్ఘదర్శి అట్లు ప్రకటించినందుకు ఆసా అతనిమీద కోపగించి రౌద్రము చూపి అతనిని బందీగృహములో వేసెను, ఇదియు గాక ఆ సమయమందే ఆసా జనులలో కొందరిని బాధపరచెను.

2 దినవృత్తాంతములు 12:3; 2 దినవృత్తాంతములు 14:9-12; 2 దినవృత్తాంతములు 12:3; 2 దినవృత్తాంతములు 16:7; కీర్తనలు 9:9; కీర్తనలు 9:10; కీర్తనలు 37:39; కీర్తనలు 37:40; న్యాయాధిపతులు 7:9; 2 దినవృత్తాంతములు 13:18; 2 దినవృత్తాంతములు 24:24; కీర్తనలు 11:1; యెషయా 18:2; యెషయా 26:3; యెషయా 28:12; యెషయా 30:15; నహూము 1:7;

## వచనము 11

ఆసా చేసిన కార్యములన్నిటినిగూర్చి యూదా ఇశ్రాయేలు రాజుల గ్రంథమందు వ్రాయబడియున్నది.

2 దినవృత్తాంతములు 6:20; యోబు 34:21; కీర్తనలు 34:15; కీర్తనలు 113:6; సామెతలు 5:21; సామెతలు 15:3; యిర్మియా 16:17; యిర్మియా 32:19; జెకర్యా 4:10; హెబ్రీయులకు 4:13; 1 పేతురు 3:12; 2 దినవృత్తాంతములు 15:17; 2 రాజులు 20:3; కీర్తనలు 37:37; 1 సమూయేలు 13:13; 2 సమూయేలు 12:7-12; 1 దినవృత్తాంతములు 21:8; యోబు 34:18; యోబు 34:19; యిర్మియా 5:21; మత్తయి 5:22; లూకా 12:20; 1 కొరింథీయులకు 15:36; గలతీయులకు 3:1; 1 రాజులు 15:32; ఆదికాండము 28:12; ఆదికాండము 31:28; సంఖ్యాకాండము 12:11; ద్వితీయోపదేశకాండము 4:37; ద్వితీయోపదేశకాండము 33:25; న్యాయాధిపతులు 7:9; 1 సమూయేలు 16:7; 2 సమూయేలు 24:10; 1 రాజులు 8:29; 1 రాజులు 15:14; 2 రాజులు 6:16; 1 దినవృత్తాంతములు 29:12; 2 దినవృత్తాంతములు 6:40; 2 దినవృత్తాంతములు 13:18; 2 దినవృత్తాంతములు 16:12; 2 దినవృత్తాంతములు 17:10; 2 దినవృత్తాంతములు 20:37; 2 దినవృత్తాంతములు 24:24; ఎజ్రా 5:5; ఎజ్రా 8:22; యోబు 2:10; యోబు 28:24; యోబు 31:4; యోబు 33:27; యోబు 36:7; కీర్తనలు 11:4; కీర్తనలు 17:7; కీర్తనలు 33:13; కీర్తనలు 66:7; కీర్తనలు 102:19; సామెతలు 19:3; సామెతలు 22:12; ప్రసంగి 4:13; యెషయా 28:12; యెషయా 38:3; యిర్మియా 5:1; యిర్మియా 5:3; యిర్మియా 24:6; ఆమోసు 9:4; నహూము 1:7; జెకర్యా 3:9; జెకర్యా 6:7; అపోస్తలుల కార్యములు 12:11; 2 తిమోతి 4:3; ప్రకటన 5:6;

## వచనము 12

ఆసా తన యేలుబడియందు ముప్పది తొమ్మిదవ సంవత్సరమున పాదములలో జబ్బుపుట్టి తాను బహు బాధపడినను దాని విషయములో అతడు యెహోవాయొద్ద విచారణచేయక వైద్యులను పట్టుకొనెను.

2 దినవృత్తాంతములు 25:16; 2 దినవృత్తాంతములు 26:19; 2 సమూయేలు 12:13; 2 సమూయేలు 24:10-14; కీర్తనలు 141:5; సామెతలు 9:7-9; 2 దినవృత్తాంతములు 18:26; యిర్మీయా 20:2; యిర్మీయా 29:26; మత్తయి 14:3; మత్తయి 14:4; లూకా 3:20; అపోస్తలుల కార్యములు 16:23; అపోస్తలుల కార్యములు 16:24; యోబు 20:19; యెషయా 51:23; యిర్మీయా 51:34; విలాపవాక్యములు 3:34; 2 సమూయేలు 11:4; 2 సమూయేలు 12:31; నిర్గమకాండము 10:28; లేవీయకాండము 25:14; 1 సమూయేలు 9:9; 1 రాజులు 11:40; 1 రాజులు 12:11; 1 రాజులు 13:4; 1 రాజులు 22:27; యోబు 13:27; యోబు 33:19; సామెతలు 19:3; ప్రసంగి 4:13; ప్రసంగి 5:17; యెషయా 30:10; యిర్మీయా 26:21; యిర్మీయా 37:15; ఆమోసు 7:12; మత్తయి 5:12; మత్తయి 5:22; మత్తయి 21:35; మార్కు 12:3; లూకా 4:28; లూకా 20:10; 2 కొరింథీయులకు 6:5; 2 తిమోతి 4:3; హెబ్రీయులకు 11:36;

## వచనము 13

ఆసా తన పితరులతో కూడ నిద్రించి తన యేలుబడియందు నలువది యొకటవ సంవత్సరమున మృతినొందగా

2 దినవృత్తాంతములు 9:29; 2 దినవృత్తాంతములు 12:15; 2 దినవృత్తాంతములు 20:34; 2 దినవృత్తాంతములు 26:22; 2 దినవృత్తాంతములు 25:26; 2 దినవృత్తాంతములు 27:7; 2 దినవృత్తాంతములు 32:32; 2 దినవృత్తాంతములు 34:18; 2 దినవృత్తాంతములు 35:27; 1 రాజులు 15:23; 2 దినవృత్తాంతములు 24:27;

## వచనము 14

అత్తరు పనివారిచేత సిద్ధము చేయబడిన సుగంధ వర్గములతోను పరిమళద్రవ్యములతోను నిండిన పడకమీద జనులు అతని ఉంచి, అతని నిమిత్తము బహు విస్తారమైన గంధవర్గములను దహించి, దావీదు పట్టణమందు అతడు తనకొరకై తొలిపించుకొనిన సమాధియందు అతని పాతిపెట్టిరి.

మత్తయి 7:2; లూకా 6:37; లూకా 6:38; ప్రకటన 3:19; 2 దినవృత్తాంతములు 16:9; 2 దినవృత్తాంతములు 28:22; 1 దినవృత్తాంతములు 10:14; యిర్మీయా 17:5; ఆదికాండము 50:2; యోబు 13:4; యిర్మీయా 8:22; మత్తయి 9:12; మార్కు 2:17; మార్కు 5:26; కొలొస్సయులకు 4:14; 1 రాజులు 15:23; యోబు 33:19; లూకా 8:43;


BIBLE Nestam

*Disciples of JESUS*

# 2 దినవృత్తాంతములు

# అధ్యాయము 17

# తెలుగు రిఫరెన్స్ బైబిలు



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

## వచనము 1

తరువాత అతనికి బదులుగా అతని కుమారుడైన యెహోషాపాతు రాజై ఇశ్రాయేలు తన మీదికి రాకుండ తన రాజ్యమును బలపరచుకొనెను.

1 రాజులు 15:24;

## వచనము 2

అతడు యూదా దేశములోని ప్రాకార పురములన్నిటియందును సైన్యములను ఉంచి, యూదా దేశమందును తన తండ్రియైన ఆసా పట్టుకొనిన ఎఫ్రాయిము పట్టణములయందును కావలి బలములను ఉంచెను.

2 దినవృత్తాంతములు 35:24; యెషయా 22:16; యోహాను 19:41; యోహాను 19:42; ఆదికాండము 50:2; మార్కు 16:1; యోహాను 19:39; యోహాను 19:40; నిర్గమకాండము 30:25-37; ప్రసంగి 10:1; 2 దినవృత్తాంతములు 21:19; యిర్మియా 34:5; ఆదికాండము 50:5; 1 సమూయేలు 31:12; 2 సమూయేలు 2:32; 1 రాజులు 15:24; 2 దినవృత్తాంతములు 32:33; నెహెమ్యా 3:16; యెషయా 57:2; మత్తయి 1:7; మత్తయి 26:12; లూకా 23:56;

## వచనము 3

యెహోవా అతనికి సహాయుడై యుండగా యెహోషాపాతు తన తండ్రియైన దావీదు ప్రారంభదినములలో నడచిన మార్గమందు నడచుచు

1 రాజులు 15:24; 1 రాజులు 22:41; 1 దినవృత్తాంతములు 11:10; మత్తయి 1:8; 2 దినవృత్తాంతములు 12:1; 2 దినవృత్తాంతములు 26:8; 2 దినవృత్తాంతములు 32:5; 1 సమూయేలు 23:16; యెహెజ్కేలు 7:27; ఎఫెసీయులకు 6:10; 1 దినవృత్తాంతములు 3:10;

## వచనము 4

బయలు దేవతను ఆశ్రయింపక తన తండ్రి దేవుని ఆశ్రయించుచు, ఇశ్రాయేలువారి చర్యలను వెంబడింపక ఆయన ఆజ్ఞలననుసరించి నడిచెను.

2 దినవృత్తాంతములు 11:11; 2 దినవృత్తాంతములు 11:12; 2 దినవృత్తాంతములు 15:8; ఆదికాండము 49:8; 2 సమూయేలు 8:6; 2 దినవృత్తాంతములు 17:19; 2 దినవృత్తాంతములు 32:5;

## వచనము 5

కాబట్టి యెహోవా అతనిచేత రాజ్యమును స్థిరపరచెను, యూదావారందరును యెహోషాపాతునకు పన్ను ఇచ్చుచుండిరి, అతనికి ఐశ్వర్యమును ఘనతయు మెండుగా కలిగెను.

2 దినవృత్తాంతములు 15:2; 2 దినవృత్తాంతములు 15:9; ఆదికాండము 39:2; ఆదికాండము 39:3; ఆదికాండము 39:21; నిర్గమకాండము 3:12; నిర్గమకాండము 4:12; యెహోషువ 1:5; యెహోషువ 1:9; న్యాయాధిపతులు 2:18; న్యాయాధిపతులు 6:12; 2 సమూయేలు 5:10; 1 దినవృత్తాంతములు 22:18; కీర్తనలు 46:7; కీర్తనలు 46:11; యెషయా 8:10; యెషయా 41:10; మత్తయి 1:23; మత్తయి 18:20; మత్తయి 28:20; 2 తిమోతి 4:22; 2 సమూయేలు 8:15; 1 రాజులు 11:6; 1 రాజులు 15:3; 1 రాజులు 15:4; 2 రాజులు 14:3; 2 రాజులు 16:2; 2 రాజులు 18:3; 2 రాజులు 22:2; కీర్తనలు 132:1-5; 2 దినవృత్తాంతములు 14:2-5; 2 దినవృత్తాంతములు 14:11; 2 దినవృత్తాంతములు 15:8-13; న్యాయాధిపతులు 2:11; న్యాయాధిపతులు 8:33; యిర్మీయా 2:23; 1 రాజులు 2:4; 1 రాజులు 3:3; 1 రాజులు 3:14; 1 రాజులు 11:4; 1 రాజులు 14:8; 1 రాజులు 22:43; 2 రాజులు 3:14; 2 దినవృత్తాంతములు 19:3; 2 దినవృత్తాంతములు 20:32; 2 దినవృత్తాంతములు 21:12; 2 దినవృత్తాంతములు 22:9; 2 దినవృత్తాంతములు 28:1; 2 దినవృత్తాంతములు 34:2; మత్తయి 25:16;

## వచనము 6

యెహోవా మార్గములయందు నడుచుకొనుటకు అతడు తన మనస్సును దృఢపరచుకొనినవాడై ఉన్నత స్థలములను దేవతాస్తంభములను యూదాలోనుండి తీసివేసెను.

లూకా 1:6; 1 దెస్సలోనీకయులకు 2:12; 1 దెస్సలోనీకయులకు 4:1; 1 రాజులు 12:28; 1 రాజులు 12:30; 1 రాజులు 12:33; 1 రాజులు 13:33; 1 రాజులు 13:34; 1 రాజులు

16:31-33; 2 రాజులు 8:18; 2 రాజులు 17:19; యిర్మియా 3:7; యిర్మియా 3:8; హోషేయ 4:15; 1 రాజులు 3:14; 2 దినవృత్తాంతములు 21:12; 2 దినవృత్తాంతములు 22:9;

## వచనము 7

తన యేలుబడియందు మూడవ సంవత్సరమున యూదా పట్టణములలో జనులకు ధర్మశాస్త్రమును బోధించుటకై అతడు పెద్దలైన బెన్హయీలును ఓబద్యాను జెకర్యాను నెతనేలును మీకాయాను

2 సమూయేలు 7:25; 2 సమూయేలు 7:26; 1 రాజులు 9:4; 1 రాజులు 9:5; కీర్తనలు 127:1; కీర్తనలు 132:12; 1 పేతురు 5:10; 2 దినవృత్తాంతములు 32:23; 1 సమూయేలు 10:27; 1 రాజులు 4:21; 1 రాజులు 10:25; కీర్తనలు 68:29; కీర్తనలు 72:10; కీర్తనలు 76:11; మత్తయి 2:11; 2 దినవృత్తాంతములు 1:15; 2 దినవృత్తాంతములు 9:27; 2 దినవృత్తాంతములు 18:1; 2 దినవృత్తాంతములు 32:27-29; ఆదికాండము 13:2; ఆదికాండము 26:13; ఆదికాండము 26:14; ద్వితీయోపదేశకాండము 8:13; ద్వితీయోపదేశకాండము 8:14; 1 రాజులు 10:27; యోబు 42:12; మత్తయి 6:33; యెహోషువ 22:8; 2 దినవృత్తాంతములు 17:11; లూకా 19:2;

## వచనము 8

2 రాజులు 2:1; యిర్మీయా 36:2; యిర్మీయా 36:23; యిర్మీయా 36:28-32; యెహెజ్కేలు 2:9; యెహెజ్కేలు 2:10; దానియేలు 5:5; దానియేలు 5:25-29; 2 రాజులు 2:11; 2

దినవృత్తాంతములు 17:3; 2 దినవృత్తాంతములు 17:4; 1 రాజులు 22:43; 2 దినవృత్తాంతములు 14:2-5; 1 రాజులు 15:11; హోషేయ 5:1; హోషేయ 6:5;

## వచనము 15

నీవు ఉదరమున వ్యాధి కలిగి మిక్కిలి రోగివై యుందువు; దిన క్రమేణ ఆ వ్యాధిచేత నీ పేగులు పడిపోవును.

1 రాజులు 16:25; 1 రాజులు 16:30-33; 2 దినవృత్తాంతములు 21:11; నిర్గమకాండము 34:15; ద్వితీయోపదేశకాండము 31:16; 2 రాజులు 9:22; యిర్మియా 3:8; యిర్మియా 3:9; 2 దినవృత్తాంతములు 21:4; ఆదికాండము 4:10-12; ఆదికాండము 42:21; ఆదికాండము 42:22; న్యాయాధిపతులు 9:56; న్యాయాధిపతులు 9:57; 1 రాజులు 2:31-33; యెషయా 26:21; హబక్కూకు 2:12; 1 యోహాను 3:12; 1 రాజులు 2:32; 2 రాజులు 8:18; 2 రాజులు 17:19; 1 దినవృత్తాంతములు 5:25; 2 దినవృత్తాంతములు 24:18; హోషేయ 1:2; హోషేయ 4:12;

## వచనము 16

మరియు యెహోవా యెహోరాముమీదికి ఫిలిష్తీయులను కూషీయుల చేరువనున్న అరబీయులను రేపగా

లేవీయకాండము 26:21; హోషేయ 5:11; మీకా 6:16; నిర్గమకాండము 20:5; 2 రాజులు 1:2;

## వచనము 17

వారు యూదా దేశముమీదికి వచ్చి దానిలో చొరబడి రాజ నగరునందు దొరకిన సమస్త పదార్థములను అతని కుమారులను భార్యలను పట్టుకొనిపోయిరి; అతని కుమారులలో కనిష్ఠుడైన యెహోయాహాజు తప్ప అతనికి ఒక్క కుమారుడైనను విడువబడలేదు.

2 దినవృత్తాంతములు 21:18; 2 దినవృత్తాంతములు 21:19; సంఖ్యాకాండము 5:27; ద్వితీయోపదేశకాండము 28:61; అపోస్తలుల కార్యములు 12:23; కీర్తనలు 109:18; అపోస్తలుల కార్యములు 1:18; 2 దినవృత్తాంతములు 21:18; ద్వితీయోపదేశకాండము 28:27; ద్వితీయోపదేశకాండము 28:37; ద్వితీయోపదేశకాండము 28:59; ద్వితీయోపదేశకాండము 28:67; సంఖ్యాకాండము 5:21; 2 రాజులు 1:2; జెకర్యా 14:12; ప్రకటన 16:2;

## వచనము 18

ఇదియంతయు అయిన తరువాత యెహోవా కుదరచాలని వ్యాధిచేత అతనిని ఉదరమున మొత్తినందున

2 దినవృత్తాంతములు 33:11; 1 సమూయేలు 26:19; 2 సమూయేలు 24:1; 1 రాజులు 11:11; 1 రాజులు 11:14; 1 రాజులు 11:23; ఎజ్రా 1:1; ఎజ్రా 1:5; యెషయా 10:5; యెషయా 10:6; యెషయా 45:5-7; ఆమోసు 3:6; 2 దినవృత్తాంతములు 17:11; 2 దినవృత్తాంతములు 22:1; 2 దినవృత్తాంతములు 24:25; 2 దినవృత్తాంతములు 26:6; 2 దినవృత్తాంతములు 26:7; 2 దినవృత్తాంతములు 36:22; యోవేలు 3:4; ఆమోసు 1:6;

## వచనము 19

రెండు సంవత్సరములు వ్యాధి బలమగుచు వచ్చి ఆ వ్యాధిచేత అతని పేగులు పడిపోయి బహు వేదననొందుచు అతడు మరణమాయెను. అతని జనులు అతని పితరులకు చేసిన ఉత్తరక్రియలు అతనికి చేయలేదు.

యోబు 5:3; యోబు 5:4; 2 దినవృత్తాంతములు 22:1; 2 దినవృత్తాంతములు 24:7; 2 దినవృత్తాంతములు 22:1; 2 దినవృత్తాంతములు 22:6; 2 రాజులు 8:24; 2 రాజులు 10:13; 2 రాజులు 11:18; 1 దినవృత్తాంతములు 3:11; 2 దినవృత్తాంతములు 16:6; 2 దినవృత్తాంతములు 21:4; 2 దినవృత్తాంతములు 22:9; 2 దినవృత్తాంతములు 25:23; ఆమోసు 1:6;

## వచనము 20

అతడు ఏలనారంభించినప్పుడు ముప్పది రెండేండ్లవాడు; యెరూషలేములో ఎనిమిది సంవత్సరములు ఏలి యెవరికిని ఇష్టము లేనివాడై అతడు చనిపోయెను; రాజుల సమాధులలో గాక దావీదు పురమందు వేరుచోట జనులు అతని పాతిపెట్టిరి.


2 దినవృత్తాంతములు 21:15; 2 రాజులు 9:29; అపోస్తలుల కార్యములు 12:23; 2 దినవృత్తాంతములు 24:25; కీర్తనలు 38:7; జెకర్యా 14:12; ప్రకటన 16:2;

BIBLE Nestam
Disciples of JESUS

# 2 దినవృత్తాంతములు

# అధ్యాయము 22

# తెలుగు రిఫరెన్స్ బైబిలు



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

## వచనము 1

అరబీయులతో కూడ దండు విడియుచోటికి వచ్చినవారు పెద్దవారినందరిని చంపిరిగనుక యెరూషలేము కాపురస్థులు అతని కడగొట్టు కుమారుడైన అహజ్యాను అతనికి బదులుగా రాజును చేసిరి. ఈ ప్రకారము యూదారాజగు యెహోరాము కుమారుడైన అహజ్యా రాజ్యము బొందెను.

2 దినవృత్తాంతములు 16:14; యిర్మియా 34:5; 1 రాజులు 13:22; 2 రాజులు 9:29; 2 దినవృత్తాంతములు 21:15; 2 దినవృత్తాంతములు 24:25; కీర్తనలు 38:7; యిర్మియా 22:18; జెకర్యా 14:12; అపోస్తలుల కార్యములు 12:23;

## వచనము 2

అహజ్యా యేలనారంభించినప్పుడు నలువది రెండేండ్లవాడై యెరూషలేములో ఒక సంవత్సరము ఏలెను; అతని తల్లి ఒమీ కుమార్తె, ఆమె పేరు అతల్యా

2 దినవృత్తాంతములు 21:5; 2 దినవృత్తాంతములు 23:21; సామెతలు 10:7; యిర్మియా 22:18; యిర్మియా 22:28; 1 రాజులు 11:43; 1 రాజులు 13:22; 2 రాజులు 8:25; 2 రాజులు 14:20; 2 రాజులు 21:18; 2 దినవృత్తాంతములు 21:1; 2 దినవృత్తాంతములు 22:9; 2 దినవృత్తాంతములు 24:25; 2 దినవృత్తాంతములు 26:23; 2 దినవృత్తాంతములు 28:27; నెహెమ్యా 2:3; యోబు 4:20; యిర్మియా 34:5;

## వచనము 3

దుర్మార్గముగా ప్రవర్తించుటకు అతని తల్లి అతనికి నేర్పుచు వచ్చెను గనుక అతడును అహాబు సంతతివారి మార్గములందు నడచెను.

2 దినవృత్తాంతములు 23:3; 2 దినవృత్తాంతములు 26:1; 2 దినవృత్తాంతములు 33:25; 2 దినవృత్తాంతములు 36:1; 2 దినవృత్తాంతములు 22:6; 2 దినవృత్తాంతములు 21:17; 2 రాజులు 8:24-29; 1 దినవృత్తాంతములు 3:11; 2 దినవృత్తాంతములు 21:16; 2 దినవృత్తాంతములు 21:17; 2 రాజులు 8:18; 2 రాజులు 9:29; 2 రాజులు 10:13; 2 రాజులు 21:24; 2 దినవృత్తాంతములు 22:9; 2 దినవృత్తాంతములు 24:7; 2 దినవృత్తాంతములు 25:23;

## వచనము 4

అహాబు సంతతివారివలెనే అతడు యెహోవా దృష్టికి చెడునడత నడచెను; అతని తండ్రి మరణమైన తరువాత వారు అతనికి ఆలోచనకర్తలై అతని నాశమునకు కారుకులైరి.

2 రాజులు 8:26; 2 దినవృత్తాంతములు 21:6; 1 రాజులు 16:28; 1 రాజులు 16:16; 1 రాజులు 16:23; 2 రాజులు 9:29; 2 దినవృత్తాంతములు 18:1; 2 దినవృత్తాంతములు 22:10; మత్తయి 14:8;

## వచనము 5

వారి ఆలోచనచొప్పున అతడు ప్రవర్తించి, రామోత్గిలాదులో సిరియారాజైన హజాయేలుతో యుద్ధము చేయుటకై అహాబు కుమారుడైన ఇశ్రాయేలు రాజగు యెహోరాముతోకూడ పోయెను; సిరియనులచేత యెహోరామునకు గాయములు తగిలెను.

ఆదికాండము 6:4; ఆదికాండము 6:5; ద్వితీయోపదేశకాండము 7:3; ద్వితీయోపదేశకాండము 7:4; ద్వితీయోపదేశకాండము 13:6-10; న్యాయాధిపతులు 17:4; న్యాయాధిపతులు 17:5; నెహెమ్యా 13:23-27; మలాకీ 2:15; మత్తయి 14:8-11; ఆదికాండము 27:12; ఆదికాండము 27:13; మత్తయి 10:37; అపోస్తలుల కార్యములు 4:19; 1 రాజులు 22:52; 2 రాజులు 3:7; 2 రాజులు 8:27; 2 రాజులు 16:3; 2 దినవృత్తాంతములు 18:1; 2 దినవృత్తాంతములు 24:17; 2 దినవృత్తాంతములు 28:2; ఎస్తేరు 5:14; యోబు 30:8; కీర్తనలు 1:1; కీర్తనలు 109:14; మార్కు 6:24;

## వచనము 6

సిరియా రాజైన హజాయేలుతో తాను రామాలో చేసిన యుద్ధమునందు తనకు తగిలిన గాయములను బాగుచేసికొనుటకై అతడు యెజ్రెయేలునకు మరల వచ్చెను. అహాబు కుమారుడైన యెహోరాము రోగియైయున్నాడని విని యూదా రాజైన యెహోరాము కుమారుడగు అహజ్యా అతని దర్శించుటకై యెజ్రెయేలునకు పోయెను.

2 దినవృత్తాంతములు 24:17; 2 దినవృత్తాంతములు 24:18; సామెతలు 1:10; సామెతలు 12:5; సామెతలు 13:20; సామెతలు 19:27; 1 రాజులు 12:14; 2 రాజులు 3:7; 2 రాజులు 8:27; 2 దినవృత్తాంతములు 10:14; 2 దినవృత్తాంతములు 28:2; ఎస్తేరు 5:14; కీర్తనలు 109:14; మార్కు 6:24;

## వచనము 7

యెహోరాము నొద్దకు అతడు వచ్చుటచేత దేవునివలన అతనికి నాశము కలిగెను; ఎట్లనగా అతడు వచ్చినప్పుడు అహాబు సంతతివారిని నిర్మూలము చేయుటకై యెహోవా అభిషేకించిన నింషీకుమారుడైన యెహూమీదికి అతడు యెహోరాముతోకూడ పోగా

కీర్తనలు 1:1; మీకా 6:16; 2 రాజులు 8:28-29; 2 రాజులు 9:13; 2 దినవృత్తాంతములు 18:3; 2 దినవృత్తాంతములు 18:31; 2 దినవృత్తాంతములు 19:2; 1 రాజులు 22:3; దానియేలు 5:22; 1 రాజులు 12:14; 2 రాజులు 8:26; 2 దినవృత్తాంతములు 10:14;

## వచనము 8

యెహూ అహాబు సంతతివారిమీద తీర్పు తీర్చుటకై వచ్చినప్పుడు అతడు యూదావారి అధిపతులను, అహజ్యాకు పరిచారకులుగానున్న అహజ్యా సహోదరుల కుమారులను చూచి వారిని హతముచేసెను.

2 రాజులు 9:15; 2 దినవృత్తాంతములు 22:1; 2 దినవృత్తాంతములు 22:7; 2 దినవృత్తాంతములు 21:17; 2 రాజులు 8:29; 2 రాజులు 10:13-14; 2 రాజులు 8:24; 2 రాజులు 9:16; 2 దినవృత్తాంతములు 24:25; 2 దినవృత్తాంతములు 25:23;

## వచనము 9

అతడు అహజ్యాను వెదకెను. అతడు షోమ్రోనులో దాగియుండగా వారు అతని పట్టుకొని యెహూనొద్దకు తీసికొనివచ్చిరి; వారు అతని చంపిన తరువాత ఇతడు యెహోవాను హృదయపూర్వకముగా వెదకిన యెహోషాపాతు కుమారుడు గదా అనుకొని అతని పాతిపెట్టిరి; కాగా రాజ్యమేలుటకు అహజ్యా యింటివారు ఇక నెవరును లేకపోయిరి.

మలాకీ 4:3; 2 దినవృత్తాంతములు 10:15; ద్వితీయోపదేశకాండము 32:35; న్యాయాధిపతులు 14:4; 1 రాజులు 12:15; 1 రాజులు 22:20; కీర్తనలు 9:16; యెషయా 46:10; హోషేయ 14:9; 2 రాజులు 9:21; 1 రాజులు 19:16; 2 రాజులు 9:1-7; 2 రాజులు 8:29; 2 రాజులు 9:6; 2 రాజులు 9:16; 2 రాజులు 9:27; 2 దినవృత్తాంతములు 22:6; 2 దినవృత్తాంతములు 25:20; కీర్తనలు 118:12;

## వచనము 10

అహజ్యా తల్లియైన అతల్యా తన కుమారుడు చనిపోయెనని వినినప్పుడు ఆమె లేచి యూదావారి సంబంధులగు రాజవంశజులనందరిని హతము చేసెను.

2 రాజులు 10:10-14; 2 రాజులు 10:14; 2 రాజులు 10:17; 2 దినవృత్తాంతములు 21:4; 2 దినవృత్తాంతములు 22:9; 2 దినవృత్తాంతములు 24:24; కీర్తనలు 118:12;

## వచనము 11

అయితే రాజునకు కుమార్తెయైన యెహోషబతు అహజ్యా కుమారుడైన యోవాషును హతులైన రాజకుమారులలోనుండి దొంగిలించి, అతనిని అతని దాదిని ఒక పడకటింటిలో ఉంచెను. యెహోరాము రాజు కుమార్తెయును యెహోయాదా అను యాజకుని భార్యయునైన యెహోషబతు అతల్యాకు కనబడకుండ అతని దాచిపెట్టెను గనుక ఆమె అతని చంపలేకపోయెను; ఈ యెహోషబతు అహజ్యాకు సహోదరి.

2 రాజులు 9:27; 1 రాజులు 13:21; 1 రాజులు 14:13; 2 రాజులు 9:28; 2 రాజులు 9:34; 2 దినవృత్తాంతములు 17:3; 2 దినవృత్తాంతములు 17:4; 2 దినవృత్తాంతములు 21:20; 2 దినవృత్తాంతములు 22:1; 2 దినవృత్తాంతములు 22:8; 2 దినవృత్తాంతములు 21:4; 2 దినవృత్తాంతములు 21:17; 1 రాజులు 21:18; 2 రాజులు 10:1; యిర్మియా 29:13;

## వచనము 12

ఆరు సంవత్సరములు అతడు వారితోకూడ దేవుని మందిరములో దాచబడియుండెను; ఆ కాలమున అతల్యా దేశమును పాలించెను.


2 దినవృత్తాంతములు 22:2-4; 2 రాజులు 11:1; 1 రాజులు 1:12; 2 రాజులు 3:7; 2 రాజులు 10:14; 2 దినవృత్తాంతములు 21:4; 2 దినవృత్తాంతములు 23:15; యిర్మీయా 41:1;

BIBLE Nestam
Disciples of JESUS

# 2 దినవృత్తాంతములు

# అధ్యాయము 23

# తెలుగు రిఫరెన్స్ బైబిలు



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

## వచనము 1

అంతట ఏడవ సంవత్సరమందు యెహోయాదా ధైర్యము తెచ్చుకొని, శతాధిపతులతోను యెరోహాము కుమారుడైన అజర్యాతోను యెహోహానాను కుమారుడైన ఇష్మాయేలుతోను ఓబేదు కుమారుడైన అజర్యాతోను అదాయా కుమారుడైన మయశేయాతోను జిఖ్రీ కుమారుడైన ఎలీషాపాతుతోను నిబంధనచేయగా

2 రాజులు 11:2; యెహెజ్కేలు 40:45; యెహెజ్కేలు 40:46; 2 దినవృత్తాంతములు 23:1; 2 దినవృత్తాంతములు 21:7; 2 సమూయేలు 7:13; 1 రాజులు 15:4; కీర్తనలు 33:10; కీర్తనలు 76:10; సామెతలు 21:30; యెషయా 65:8; అపోస్తలుల కార్యములు 4:28; 2 దినవృత్తాంతములు 23:11;

## వచనము 2

వారు యూదా దేశమందంతటను సంచరించి, యూదావారి పట్టణములన్నిటిలోనుండి లేవీయులను ఇశ్రాయేలీయుల పితరుల యిండ్ల పెద్దలను సమకూర్చి యెరూషలేమునకు తోడుకొనివచ్చిరి.

కీర్తనలు 27:5; కీర్తనలు 12:8; కీర్తనలు 73:14; కీర్తనలు 73:18; కీర్తనలు 73:19; యిర్మీయా 12:1; హబక్కూకు 1:12; 2 రాజులు 11:3;

## వచనము 3

జనులందరు సమాజముగా కూడి దేవుని మందిరములో రాజుతో నిబంధన చేసికొనినప్పుడు అతడు వారితో ఇట్లనెను--యెహోవా దావీదు కుమారులనుగూర్చి యిచ్చిన సెలవుచొప్పున రాజకుమారుడు రాజ్యమేలవలెను.

2 రాజులు 11:4-16; 2 దినవృత్తాంతములు 15:12; 1 సమూయేలు 18:3; నెహెమ్యా 9:38; సంఖ్యాకాండము 4:3; 2 రాజులు 12:7; 1 దినవృత్తాంతములు 2:38; 1 దినవృత్తాంతములు 25:1; 2 దినవృత్తాంతములు 22:11; 2 దినవృత్తాంతములు 24:16; 2 దినవృత్తాంతములు 32:5;

## వచనము 4

కాబట్టి మీరు చేయవలసినదేమనగా, మీలో యాజకులైనవారేమి లేవీయులైనవారేమి విశ్రాంతిదినమున లోపల ప్రవేశించువారు మూడు భాగములై, యొక భాగము ద్వారపాలకులుగా ఉండవలెను.

కీర్తనలు 112:5; మత్తయి 10:16; ఎఫెసీయులకు 5:15; 2 దినవృత్తాంతములు 11:13-17; 1 దినవృత్తాంతములు 15:12; 1 దినవృత్తాంతములు 24:6; 2 దినవృత్తాంతములు 21:2;

## వచనము 5

ఒక భాగము రాజనగరునొద్ద ఉండవలెను. ఒక భాగము పునాది గుమ్మమునొద్ద ఉండవలెను, జనులందరు యెహోవా మందిరపు ఆవరణములలో ఉండవలెను.

2 దినవృత్తాంతములు 23:16; 2 సమూయేలు 5:3; 2 రాజులు 11:17; 1 దినవృత్తాంతములు 11:3; 2 దినవృత్తాంతములు 6:16; 2 దినవృత్తాంతములు 7:18; 2 దినవృత్తాంతములు 21:7; 2 సమూయేలు 7:12; 2 సమూయేలు 7:16; 1 రాజులు 2:4; 1 రాజులు 9:5; 1 దినవృత్తాంతములు 9:9-27; కీర్తనలు 89:29; కీర్తనలు 89:36; 2 దినవృత్తాంతములు 22:1;

## వచనము 6

యాజకులును లేవీయులలో పరిచారము చేయువారును తప్ప యెహోవా మందిరము లోపలికి మరి ఎవరును రాకూడదు, వారు ప్రతిష్ఠింపబడిన వారు గనుక వారు లోపలికి రావచ్చునుగాని జనులందరు యెహోవా ఇచ్చిన ఆజ్ఞచొప్పున బయట ఉండవలెను.

1 దినవృత్తాంతములు 23:3-6; 1 దినవృత్తాంతములు 24:3-6; లూకా 1:8; లూకా 1:9; 1 దినవృత్తాంతములు 26:13-16; 2 రాజులు 11:6; 1 దినవృత్తాంతములు 9:19; 1 దినవృత్తాంతములు 24:19; 2 దినవృత్తాంతములు 8:14; ప్రసంగి 10:10; అపోస్తలుల కార్యములు 4:1;

## వచనము 7

లేవీయులందరు తమ తమ ఆయుధములను చేతపట్టుకొని రాజుచుట్టును ఉండవలెను, మందిరము లోపలికి మరి ఎవరైనను వచ్చినయెడల ఆ వచ్చినవారికి మరణశిక్ష విధించుడి; రాజు లోపలికి వచ్చినప్పుడేమి బయటికి వెళ్లునప్పుడేమి మీరు అతనితోకూడ ఉండవలెను.

2 రాజులు 11:5; 2 రాజులు 11:6; యెహెజ్కేలు 44:2; యెహెజ్కేలు 44:3; యెహెజ్కేలు 46:2; యెహెజ్కేలు 46:3; అపోస్తలుల కార్యములు 3:2; 2 రాజులు 11:19; కీర్తనలు 92:3;

## వచనము 8

కాబట్టి లేవీయులును యూదావారందరును యాజకుడైన యెహోయాదా ఆజ్ఞ యంతటి ప్రకారము చేసిరి; యాజకుడైన యెహోయాదా వంతులవారికి సెలవియ్యలేదు గనుక ప్రతివాడు విశ్రాంతిదినమున బయటికి వెళ్లవలసిన తనవారిని ఆ దినమున లోపలికి రావలసిన తనవారిని తీసికొనివచ్చెను.

2 రాజులు 11:6; 2 రాజులు 11:7; 1 దినవృత్తాంతములు 23:28-32; ద్వితీయోపదేశకాండము 33:8; నెహెమ్యా 12:45;

## వచనము 9

మరియు యాజకుడైన యెహోయాదా దేవుని మందిరమందు రాజైన దావీదు ఉంచిన బల్లెములను కేడెములను డాళ్లను శతాధిపతులకు అప్పగించెను.

2 రాజులు 11:8; 2 రాజులు 11:9; నిర్గమకాండము 19:12; నిర్గమకాండము 19:13; నిర్గమకాండము 21:14; సంఖ్యాకాండము 3:10; సంఖ్యాకాండము 3:38;

## వచనము 10

అతడు ఆయుధము చేతపట్టుకొనిన జనులందరిని మందిరపు కుడివైపునుండి యెడమవైపువరకు బలిపీఠము ప్రక్కను మందిరముప్రక్కను రాజుచుట్టును ఉంచెను.

2 రాజులు 11:9; 1 దినవృత్తాంతములు 24:1; 1 దినవృత్తాంతములు 26:32; 1 దినవృత్తాంతములు 9:25; 1 దినవృత్తాంతములు 24:19; 2 దినవృత్తాంతములు 31:2; 2 దినవృత్తాంతములు 35:2;

## వచనము 11

అప్పుడు వారు రాజకుమారుని బయటికి తోడుకొనివచ్చి, అతనిమీద కిరీటముంచి, ధర్మశాస్త్ర గ్రంథమును అతని చేతికిచ్చి అతనికి పట్టాభిషేకము చేసిరి; యెహోయాదాయును అతని కుమారులును అతనిని అభిషేకించి రాజు చిరంజీవియగునుగాక యనిరి.

1 సమూయేలు 21:9; 2 సమూయేలు 8:7; 2 రాజులు 11:10; 2 రాజులు 11:15; 1 దినవృత్తాంతములు 25:1;

## వచనము 12

పరుగులెత్తుచు రాజును కొనియాడుచు ఉన్న జనులు చేయు ధ్వని అతల్యా విని యెహోవా మందిరమందున్న జనులయొద్దకు వచ్చి

2 రాజులు 11:11; 2 దినవృత్తాంతములు 6:12; నిర్గమకాండము 40:6; 2 రాజులు 11:10; యోవేలు 2:8;

## వచనము 13

ప్రవేశస్థలము దగ్గరనున్న అతనికి ఏర్పాటైన స్తంభమునొద్ద రాజు నిలువబడి యుండుటయు, అధిపతులును బూరలు ఊదువారును రాజునొద్ద నుండుటయు, దేశపు జనులందరును సంతోషించుచు బూరలతో నాదములు చేయుచుండుటయు, గాయకులును వాద్యములతో స్తుతిపాటలు పాడుచుండుటయు చూచి వస్త్రములు చింపుకొని ద్రోహము ద్రోహమని అరచెను.

2 దినవృత్తాంతములు 22:11; 2 రాజులు 11:12; 2 సమూయేలు 1:10; కీర్తనలు 21:3; కీర్తనలు 89:39; కీర్తనలు 132:18; హెబ్రీయులకు 2:9; యాకోబు 1:12; యాకోబు 2:5; ప్రకటన 4:4; ప్రకటన 4:10; ప్రకటన 5:10; ప్రకటన 19:12; నిర్గమకాండము 25:16; నిర్గమకాండము 31:18; ద్వితీయోపదేశకాండము 17:18-20; కీర్తనలు 2:10-12; కీర్తనలు 78:5; యెషయా 8:16; యెషయా 8:20; యెషయా 49:23; 1 సమూయేలు 10:1; 2 సమూయేలు 5:3; 1 రాజులు 1:39; కీర్తనలు 89:20; అపోస్తలుల కార్యములు 4:26; అపోస్తలుల కార్యములు 4:27; 1 సమూయేలు 10:24; 2 సమూయేలు 16:16; 1 రాజులు 1:34; మత్తయి 21:9; 1 రాజులు 1:25; 2 దినవృత్తాంతములు 24:20;

## వచనము 14

అప్పుడు యాజకుడైన యెహోయాదా యెహోవా మందిరములో ఆమెను చంపవలదు, ఆమెను పంక్తుల అవతలకు వెళ్లవేసి ఆమె పక్షము పూనువారిని కత్తిచేత చంపుడని సైన్యముమీదనున్న శతాధిపతులకు ఆజ్ఞ ఇచ్చెను.

2 రాజులు 11:13-16; 2 రాజులు 9:32-37;

## వచనము 15

కాబట్టి వారు ఆమెకు దారియిచ్చి, రాజనగరునొద్దనున్న గుఱ్ఱపు గుమ్మముయొక్క ప్రవేశస్థలమునకు ఆమె వచ్చినప్పుడు వారు ఆమెను అక్కడ చంపివేసిరి.

కీర్తనలు 14:5; 2 దినవృత్తాంతములు 34:31; 2 రాజులు 23:3; సంఖ్యాకాండము 10:1-10; 1 దినవృత్తాంతములు 15:24; 1 రాజులు 1:39; 1 రాజులు 1:40; 1 దినవృత్తాంతములు 12:40; సామెతలు 11:10; సామెతలు 29:2; న్యాయాధిపతులు 7:8; న్యాయాధిపతులు 7:18-22; 2 రాజులు 9:13; 1 దినవృత్తాంతములు 15:16-22; 1 దినవృత్తాంతములు 15:27; 1 దినవృత్తాంతములు 25:1-8; ప్రసంగి 9:12; 1 రాజులు 18:17; 1 రాజులు 18:18; 2 రాజులు 9:23; రోమీయులకు 2:1; రోమీయులకు 2:2; 1 రాజులు 10:5; 1 దినవృత్తాంతములు 25:8; 2 దినవృత్తాంతములు 9:4; యెహెజ్కేలు 44:3; యెహెజ్కేలు 46:2;

## వచనము 16

అప్పుడు యెహోయాదా జనులందరు యెహోవావారై యుండవలెనని జనులందరితోను రాజుతోను నిబంధనచేసెను.

నిర్గమకాండము 21:14; 2 రాజులు 10:25; 2 రాజులు 11:8; 2 రాజులు 11:15; యెహెజ్కేలు 9:7;

## వచనము 17

అంతట జనులందరును బయలు దేవతయొక్క గుడికి పోయి దాని పడగొట్టి, బలిపీఠములను విగ్రహములను తుత్తునియలుగా విరుగగొట్టి, బయలు యాజకుడైన మత్తానును బలిపీఠముల ముందర చంపిరి.

యిర్మియా 31:40; నెహెమ్యా 3:28; 2 దినవృత్తాంతములు 22:10; న్యాయాధిపతులు 1:7; కీర్తనలు 5:6; కీర్తనలు 55:23; మత్తయి 7:2; యాకోబు 2:13; ప్రకటన 16:5-7; 2 రాజులు 11:16;

## వచనము 18

మరియు మోషే యిచ్చిన ధర్మశాస్త్రమందు వ్రాయబడిన దానినిబట్టి ఉత్సాహముతోను గానముతోను యెహోవాకు అర్పింపవలసిన దహనబలులను దావీదు నియమించిన ప్రకారముగా అర్పించునట్లు, లేవీయులైన యాజకుల చేతిక్రింద నుండునట్టియు, యెహోవా మందిరమందు దావీదు పనులు పంచివేసినట్టియునైన యెహోవా మందిరపు కావలివారికి యెహోయాదా నిర్ణయించెను.

2 దినవృత్తాంతములు 15:12; 2 దినవృత్తాంతములు 15:14; 2 దినవృత్తాంతములు 29:10; 2 దినవృత్తాంతములు 34:31; 2 దినవృత్తాంతములు 34:32; ద్వితీయోపదేశకాండము 5:2; ద్వితీయోపదేశకాండము 5:3; ద్వితీయోపదేశకాండము 29:1-15; 2 రాజులు 11:17; ఎజ్రా 10:3; నెహెమ్యా 5:12; నెహెమ్యా 5:13; నెహెమ్యా 9:38; నెహెమ్యా 10:29-39; ద్వితీయోపదేశకాండము 26:17-19; యెహోషువ 24:21-25; యెషయా 44:5; ద్వితీయోపదేశకాండము 29:10; యెహోషువ 24:25; 2 సమూయేలు 5:3; 2 రాజులు 23:3; 2 దినవృత్తాంతములు 15:15; 2 దినవృత్తాంతములు 23:3; యిర్మియా 11:2; యిర్మియా 34:8;

## వచనము 19

యెహోవా మందిరములోనికి దేనిచేతనైనను అంటుతగిలినవారు ప్రవేశింపకుండునట్లు అతడు ద్వారములయొద్ద ద్వారపాలకులను ఉంచెను.

2 దినవృత్తాంతములు 34:4; 2 దినవృత్తాంతములు 34:7; 2 రాజులు 10:25-28; 2 రాజులు 11:18; 2 రాజులు 18:4; ద్వితీయోపదేశకాండము 12:3; యెషయా 2:18; జెకర్యా 13:2; జెకర్యా 13:3; ద్వితీయోపదేశకాండము 13:5; ద్వితీయోపదేశకాండము 13:9; 1 రాజులు 18:40; 2 రాజులు 11:18; 2 రాజులు 11:19; లేవీయకాండము 26:30; 2 దినవృత్తాంతములు 31:1;

## వచనము 20

మరియు అతడు శతాధిపతులను ప్రధానులను జనుల అధికారులను దేశపు జనులనందరిని వెంటబెట్టుకొని యెహోవా మందిరములోనుండి రాజును తోడుకొనివచ్చెను; వారు ఎత్తయిన ద్వారముగుండ రాజనగరుచొచ్చి రాజ్యసింహాసనముమీద రాజును ఆసీనుని చేయగా

1 దినవృత్తాంతములు 23:1; 1 దినవృత్తాంతములు 24:31; సంఖ్యాకాండము 28:1-31; 2 దినవృత్తాంతములు 29:25; 1 దినవృత్తాంతములు 25:1-31; 2 రాజులు 11:18; 2 దినవృత్తాంతములు 29:27; 2 దినవృత్తాంతములు 35:2;

## వచనము 21

దేశజనులందరు సంతోషించిరి. వారు అతల్యాను చంపిన తరువాత పట్టణము నెమ్మదిగా ఉండెను.


1 దినవృత్తాంతములు 9:23; 1 దినవృత్తాంతములు 9:24; 1 దినవృత్తాంతములు 26:1-32; 2 రాజులు 11:19;

BIBLE Nestam
Disciples of JESUS

# 2 దినవృత్తాంతములు

# అధ్యాయము 24

# తెలుగు రిఫరెన్స్ బైబిలు



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

## వచనము 1

యోవాషు ఏలనారంభించినప్పుడు ఏడు సంవత్సరముల యీడుగలవాడై యెరూషలేములో నలువది ఏండ్లు ఏలెను; అతని తల్లి బెయేర్షెబా కాపురస్థురాలైన జిబ్యా.

2 రాజులు 11:9; 2 రాజులు 11:10; 2 రాజులు 11:19; నిర్గమకాండము 24:11; 2 దినవృత్తాంతములు 27:3;

## వచనము 2

యాజకుడైన యెహోయాదా బ్రదికిన దినములన్నియు యోవాషు యెహోవా దృష్టికి యథార్థముగా ప్రవర్తించెను.

2 రాజులు 11:20; కీర్తనలు 58:10; కీర్తనలు 58:11; సామెతలు 11:10; ప్రకటన 18:20; ప్రకటన 19:1-4; 2 దినవృత్తాంతములు 21:20;

## వచనము 3

యెహోయాదా అతనికి యిద్దరు భార్యలను పెండ్లిచేసెను; అతడు కుమారులను కుమార్తెలను కనెను.

2 రాజులు 11:21; 2 రాజులు 12:1; 1 దినవృత్తాంతములు 3:11; 2 దినవృత్తాంతములు 34:1;

## వచనము 4

అంతట యెహోవా మందిరమును బాగుచేయవలెనని యోవాషునకు తాత్పర్యము పుట్టెను గనుక

2 దినవృత్తాంతములు 25:2; 2 దినవృత్తాంతములు 26:4; 2 దినవృత్తాంతములు 26:5; 2 రాజులు 12:2; కీర్తనలు 78:36; కీర్తనలు 78:37; కీర్తనలు 106:12; కీర్తనలు 106:13; మార్కు 4:16; మార్కు 4:17; 2 దినవృత్తాంతములు 24:17-22; యెషయా 29:13; యెహోషువ 24:31; న్యాయాధిపతులు 2:7; 2 రాజులు 14:3; 2 దినవృత్తాంతములు 24:14; యెహెజ్కేలు 3:20; యెహెజ్కేలు 18:24; మత్తయి 13:20; మార్కు 6:20;

## వచనము 5

అతడు యాజకులను లేవీయులను సమకూర్చి మీరు యూదా పట్టణములకు పోయి మీ దేవుని మందిరము బాగుచేయుటకై ఇశ్రాయేలీయులందరియొద్దనుండి ధనమును ఏటేట సమకూర్చుచు, ఈ కార్యమును మీరు త్వరపెట్టవలెనని వారికాజ్ఞ ఇచ్చెను. వారు దానిని త్వరగా చేయకపోయినందున

2 దినవృత్తాంతములు 24:15; ఆదికాండము 21:21; ఆదికాండము 24:4; ఆదికాండము 4:19; మత్తయి 19:4-8;

## వచనము 6

రాజు ప్రధానయాజకుడగు యెహోయాదాను పిలిచి ఆ దుర్మార్గురాలైన అతల్యా కుమారులు దేవుని మందిరమును పాడుచేసి, యెహోవా మందిర సంబంధమైన ప్రతిష్ఠోపకరణములనన్నిటిని బయలుదేవత పూజకు ఉపయోగించిరి.

2 దినవృత్తాంతములు 24:5-7; 2 దినవృత్తాంతములు 24:18;

## వచనము 7

సాక్ష్యపు గుడారమును బాగుచేయుటకై యూదాలోనుండియు యెరూషలేములోనుండియు ఇశ్రాయేలీయుల సమాజకులచేత యెహోవా సేవకుడైన మోషే నిర్ణయించిన కానుకను లేవీయులతో నీవెందుకు చెప్పి తెప్పించలేదని యడిగెను.

2 దినవృత్తాంతములు 29:3; 2 దినవృత్తాంతములు 34:8; 2 దినవృత్తాంతములు 34:9; 2 రాజులు 12:4; 2 రాజులు 12:5; 2 రాజులు 12:6; 2 రాజులు 12:7; 2 దినవృత్తాంతములు 21:2; 2 దినవృత్తాంతములు 24:4; నెహెమ్యా 10:33;

## వచనము 8

కాబట్టి రాజు ఆజ్ఞ చొప్పున వారు ఒక పెట్టెను చేయించి యెహోవా మందిరద్వారము బయట ఉంచిరి.

2 సమూయేలు 24:3; నిర్గమకాండము 30:12-16; సంఖ్యాకాండము 1:50; సంఖ్యాకాండము 17:7; సంఖ్యాకాండము 17:8; సంఖ్యాకాండము 18:2; అపోస్తలుల కార్యములు 7:44; నిర్గమకాండము 38:21; 2 రాజులు 12:7; 2 దినవృత్తాంతములు 24:9; మత్తయి 13:20; 2 తిమోతి 2:24; ప్రకటన 15:3;

## వచనము 9

మరియు దేవుని సేవకుడైన మోషే అరణ్యమందు ఇశ్రాయేలీయులకు నిర్ణయించిన కానుకను యెహోవా యొద్దకు జనులు తేవలెనని యూదాలోను యెరూషలేములోను వారు చాటించిరి.

2 దినవృత్తాంతములు 22:1; 2 దినవృత్తాంతములు 21:17; 2 దినవృత్తాంతములు 28:22-24; ఎస్తేరు 7:6; సామెతలు 10:7; 2 దెస్సలోనీకయులకు 2:8; ప్రకటన 2:20; 2 రాజులు 12:4; ద్వితీయోపదేశకాండము 32:15-17; యెహెజ్కేలు 16:17-21; దానియేలు 5:2-4; దానియేలు 5:23; హోషేయ 2:8; హోషేయ 2:9; హోషేయ 2:13; 2 రాజులు 11:1; 2 రాజులు 12:5; 2 రాజులు 22:5;

## వచనము 10

కాగా అధిపతులందరును జనులందరును సంతోషముగా కానుకలను తీసికొని వచ్చి చాలినంతమట్టుకు పెట్టెలో వేసిరి.

2 రాజులు 12:8; 2 రాజులు 12:9; మార్కు 12:41; 2 రాజులు 22:4;

## వచనము 11

లేవీయులు ఆ పెట్టెను రాజు విమర్శించు స్థలమునకు తెచ్చుచు వచ్చిరి; అందులో ద్రవ్యము విస్తారముగానున్నట్టు కనబడినప్పుడెల్ల, రాజుయొక్క ప్రధాన మంత్రియు ప్రధాన యాజకుడు నియమించిన పై విచారణకర్తయు వచ్చి, పెట్టెలోనున్న ద్రవ్యమును తీసి యథాస్థానమందు దానిని ఉంచుచు వచ్చిరి; వారీచొప్పున పలుమారు చేయుటచేత విస్తారమైన ద్రవ్యము సమకూర్చబడెను.

2 దినవృత్తాంతములు 24:6; మత్తయి 17:24-27; నిర్గమకాండము 35:22; 2 రాజులు 12:4; 2 దినవృత్తాంతములు 30:5; 2 దినవృత్తాంతములు 36:22;

## వచనము 12

అప్పుడు రాజును యెహోయాదాయును యెహోవా మందిరపు పనిచేయువారికి దానినిచ్చి, యెహోవా మందిరమును బాగుచేయుటకై కాసెవారిని వడ్లవారిని, యెహోవా మందిరమును బలపరచుటకు ఇనుపపని యిత్తడిపని చేయువారిని కూలికి కుదిర్చిరి.

1 దినవృత్తాంతములు 29:9; యెషయా 64:5; అపోస్తలుల కార్యములు 2:45-47; 2 కొరింథీయులకు 8:2; 2 కొరింథీయులకు 9:7; 2 రాజులు 12:4; 2 రాజులు 12:9; 2 దినవృత్తాంతములు 31:5; మార్కు 12:44;

## వచనము 13

ఈలాగున పనివారు పని జరిగించి సంపూర్తి చేసిరి. వారు దేవుని మందిరమును దాని యథాస్థితికి తెచ్చి దాని బలపరచిరి.

2 రాజులు 12:10-12; 1 కొరింథీయులకు 16:2; 2 రాజులు 12:11; 2 దినవృత్తాంతములు 31:5; 2 దినవృత్తాంతములు 34:9; ప్రసంగి 10:19;

## వచనము 14

అది సిద్ధమైన తరువాత మిగిలిన ద్రవ్యమును రాజునొద్దకును యెహోయాదా యొద్దకును తీసికొనిరాగా వారు దానిచేత యెహోవా మందిరపు సేవయందు ఉపయోగపడునట్లును, దహనబలుల నర్పించుటయందు ఉపయోగపడునట్లును, ఉపకరణములను గరిటెలను వెండి బంగారముల ఉపకరణములను చేయించిరి. యెహోయాదాయున్న యన్నిదినములు యెహోవా మందిరములో దహనబలులు నిత్యమును అర్పింపబడెను.

2 దినవృత్తాంతములు 34:9-11; 1 రాజులు 5:15; 2 రాజులు 12:11; 2 రాజులు 22:5; ఎజ్రా 3:7;

## వచనము 15

యెహోయాదా దినములు గడచిన వృద్ధుడై చనిపోయెను; అతడు చనిపోయినప్పుడు నూట ముప్పది ఏండ్లవాడు.

నెహెమ్యా 4:7; 1 దినవృత్తాంతములు 22:5; హగ్గయి 2:3; మార్కు 13:1; మార్కు 13:2; నిర్గమకాండము 36:4; 2 రాజులు 22:5; 2 దినవృత్తాంతములు 24:27; ఎజ్రా 3:7;

## వచనము 16

అతడు ఇశ్రాయేలీయులలో దేవుని దృష్టికిని తన యింటివారి దృష్టికిని మంచివాడై ప్రవర్తించెను గనుక జనులు దావీదు పట్టణమందు రాజులదగ్గర అతని పాతిపెట్టిరి.

2 రాజులు 12:13; 2 రాజులు 12:14; 1 రాజులు 7:50; సామెతలు 27:22; నిర్గమకాండము 29:38-42; సంఖ్యాకాండము 28:2; సంఖ్యాకాండము 29:40; 2 దినవృత్తాంతములు 24:2; నిర్గమకాండము 36:5; సంఖ్యాకాండము 7:14; న్యాయాధిపతులు 2:7; 2 రాజులు 22:7; 2 రాజులు 25:14; 2 రాజులు 25:15; ఎజ్రా 1:9; ఎజ్రా 8:28; యిర్మీయా 52:18; మత్తయి 13:20;

## వచనము 17

యెహోయాదా చనిపోయిన తరువాత యూదా అధిపతులు వచ్చి రాజునకు నమస్కరింపగా రాజు వారి మాటకు సమ్మతించెను.

ఆదికాండము 15:15; ఆదికాండము 25:8; 1 దినవృత్తాంతములు 23:1; యోబు 5:26; కీర్తనలు 91:16; ఆదికాండము 47:9; కీర్తనలు 90:10; 2 దినవృత్తాంతములు 24:3; మార్కు 6:20;

## వచనము 18

జనులు తమ పితరుల దేవుడైన యెహోవా మందిరమును విడచి, దేవతాస్తంభములకును విగ్రహములకును పూజచేసిరి; వారు, చేసిన యీ యపరాధము నిమిత్తము యూదావారిమీదికిని యెరూషలేము కాపురస్థులమీదికిని కోపము వచ్చెను.

1 సమూయేలు 2:30; 1 రాజులు 2:10; అపోస్తలుల కార్యములు 2:29; 2 దినవృత్తాంతములు 23:1-21; 2 దినవృత్తాంతములు 31:20; నెహెమ్యా 13:14; హెబ్రీయులకు 6:10; 2 సమూయేలు 5:7; 2 రాజులు 12:7; 2 రాజులు 13:20; 2 రాజులు 21:18; 2 దినవృత్తాంతములు 21:2; 2 దినవృత్తాంతములు 24:25; సామెతలు 10:7; యెషయా 14:18; మార్కు 6:29; 1 తిమోతి 6:18;

## వచనము 19

తన వైపునకు వారిని మళ్లించుటకై యెహోవా వారియొద్దకు ప్రవక్తలను పంపగా ఆ ప్రవక్తలు వారిమీద సాక్ష్యము పలికిరిగాని వారు చెవియొగ్గక యుండిరి.

ద్వితీయోపదేశకాండము 31:27; అపోస్తలుల కార్యములు 20:29; అపోస్తలుల కార్యములు 20:30; 2 పేతురు 1:15; 2 దినవృత్తాంతములు 10:8-10; 2 దినవృత్తాంతములు 22:3; 2 దినవృత్తాంతములు 22:4; సామెతలు 7:21-23; సామెతలు 20:19; సామెతలు 26:8; సామెతలు 26:28; సామెతలు 29:5; దానియేలు 11:32; సామెతలు 29:12; ఆదికాండము 43:28; యెహోషువ 24:31; న్యాయాధిపతులు 2:19; న్యాయాధిపతులు 8:33; 2 రాజులు 12:2; 2 రాజులు 14:3; 2 దినవృత్తాంతములు 24:2; 2 దినవృత్తాంతములు 24:23; నెహెమ్యా 13:6; యెషయా 1:23; యెహెజ్కేలు 3:20; యెహెజ్కేలు 18:24; హోషేయ 4:10; లూకా 3:20; లూకా 11:25;

## వచనము 20

అప్పుడు దేవుని ఆత్మ యాజకుడగు యెహోయాదా కుమారుడైన జెకర్యామీదికి రాగా అతడు జనులయెదుట నిలువబడి మీరెందుకు యెహోవా ఆజ్ఞలను మీరుచున్నారు? మీరు వర్ధిల్లరు; మీరు యెహోవాను విసర్జించితిరి గనుక ఆయన మిమ్మును విసర్జించియున్నాడని దేవుడు సెలవిచ్చుచున్నాడు అనెను.

2 దినవృత్తాంతములు 24:4; 2 దినవృత్తాంతములు 21:13; 2 దినవృత్తాంతములు 33:3-7; 1 రాజులు 11:4; 1 రాజులు 11:5; 1 రాజులు 14:9; 1 రాజులు 14:23; 2 దినవృత్తాంతములు 19:2; 2 దినవృత్తాంతములు 28:13; 2 దినవృత్తాంతములు 29:8; 2 దినవృత్తాంతములు 32:25; 2 దినవృత్తాంతములు 36:14-16; యెహోషువ 22:20; న్యాయాధిపతులు 5:8; 2 సమూయేలు 24:1; హోషేయ 5:10; హోషేయ 5:11; హోషేయ 5:14; జెఫన్యా 1:4-6; ఎఫెసీయులకు 5:6; యెహోషువ 7:1; యెహోషువ 24:31; న్యాయాధిపతులు 2:19; న్యాయాధిపతులు 3:7; న్యాయాధిపతులు 8:33; 2 దినవృత్తాంతములు 22:4; 2 దినవృత్తాంతములు 24:23; 2 దినవృత్తాంతములు 36:15; నెహెమ్యా 13:6; యిర్మీయా 17:2;

## వచనము 21

అందుకు వారతనిమీద కుట్రచేసి, రాజు మాటనుబట్టి యెహోవా మందిరపు ఆవరణములోపల రాళ్లు రువ్వి అతని చావగొట్టిరి.

2 దినవృత్తాంతములు 36:15; 2 దినవృత్తాంతములు 36:16; 2 రాజులు 17:13-15; నెహెమ్యా 9:26; యిర్మీయా 7:25; యిర్మీయా 7:26; యిర్మీయా 25:4; యిర్మీయా 25:5; యిర్మీయా 26:5; యిర్మీయా 44:4; యిర్మీయా 44:5; లూకా 11:47-51; లూకా 16:31; లూకా 20:9-15; కీర్తనలు 95:7; కీర్తనలు 95:8; యెషయా 28:23; యెషయా 42:23; యెషయా 51:4; యెషయా 55:3; మత్తయి 13:9; మత్తయి 13:15; మత్తయి 13:16; నెహెమ్యా 9:29; నెహెమ్యా 13:15; యెషయా 30:10; యిర్మీయా 42:19; ఆమోసు 3:13; జెకర్యా 1:4; మార్కు 12:3; లూకా 20:10; అపోస్తలుల కార్యములు 7:52;

## వచనము 22

ఈ ప్రకారము రాజైన యోవాషు జెకర్యా తండ్రియైన యెహోయాదా తనకు చేసిన ఉప కారమును మరచినవాడై అతని కుమారుని చంపించెను; అతడు చనిపోవునప్పుడు యెహోవా దీని దృష్టించి దీనిని విచారణలోనికి తెచ్చునుగాక యనెను.

2 దినవృత్తాంతములు 15:1; 2 దినవృత్తాంతములు 20:14; న్యాయాధిపతులు 6:34; 1 దినవృత్తాంతములు 12:18; 2 దినవృత్తాంతములు 23:11; సంఖ్యాకాండము 14:41; 1 సమూయేలు 13:13; 1 సమూయేలు 13:14; 2 సమూయేలు 12:9; 2 సమూయేలు 12:10; జెకర్యా 7:11-14; 2 దినవృత్తాంతములు 15:2; ద్వితీయోపదేశకాండము 29:25; ద్వితీయోపదేశకాండము 29:26; 1 దినవృత్తాంతములు 28:9; యిర్మీయా 2:19; యిర్మీయా 4:18; యిర్మీయా 5:19; యిర్మీయా 5:25; 2 సమూయేలు 12:13; 2 దినవృత్తాంతములు 13:12; 2 దినవృత్తాంతములు 25:15; నెహెమ్యా 9:26; సామెతలు 5:12; సామెతలు 9:7; ప్రసంగి 4:13; యెషయా 2:6; యిర్మీయా 19:14; యిర్మీయా 26:2; యిర్మీయా 32:5; ఆమోసు

5:10; మత్తయి 5:12; మత్తయి 23:35; లూకా 4:28; లూకా 11:51; యోహాను 10:32; గలతీయులకు 4:16; 2 తిమోతి 4:3; 1 యోహాను 3:4;

## వచనము 23

ఆ సంవత్సరాంతమందు సిరియా సైన్యము యోవాషు మీదికి వచ్చెను; వారు యూదాదేశముమీదికిని యెరూషలేముమీదికిని వచ్చి, శేషములేకుండ జనుల అధిపతులనందరిని హతముచేసి, తాము పట్టుకొనిన కొల్లసొమ్ముంతయు దమస్కు రాజునొద్దకు పంపిరి.

యిర్మియా 11:19; యిర్మియా 18:18; యిర్మియా 38:4-6; మత్తయి 21:35; మత్తయి 23:34-37; అపోస్తలుల కార్యములు 7:58; అపోస్తలుల కార్యములు 7:59; ద్వితీయోపదేశకాండము 13:10; 1 సమూయేలు 22:18; 1 రాజులు 12:18; 1 రాజులు 21:11; 2 దినవృత్తాంతములు 10:18; 2 దినవృత్తాంతములు 24:25; 2 దినవృత్తాంతములు 25:16; 2 దినవృత్తాంతములు 36:17; నెహెమ్యా 9:26; సామెతలు 25:26; సామెతలు 28:17; ప్రసంగి 7:15; యిర్మియా 2:30; యిర్మియా 19:14; యిర్మియా 20:2; యిర్మియా 26:2; మత్తయి 23:37; లూకా 4:28; లూకా 13:34; హెబ్రీయులకు 11:37;

## వచనము 24

సిరియనులు చిన్నదండుతో వచ్చినను యూదావారు తమ పితరుల దేవుడైన యెహోవాను విసర్జించినందుకై యెహోవా వారిచేతికి అతివిస్తారమైన ఆ సైన్యమును అప్పగింపగా యోవాషుకు శిక్ష కలిగెను.

కీర్తనలు 109:4; లూకా 17:15-18; యోహాను 10:32; సామెతలు 17:13; ఆదికాండము 9:5; యిర్మియా 11:20; యిర్మియా 26:14; యిర్మియా 26:15; లూకా 11:51; 2 తిమోతి 4:14; 2 తిమోతి 4:16; ప్రకటన 6:9-11; ప్రకటన 18:20; ప్రకటన 19:2; కీర్తనలు 10:14; యిర్మియా 51:56; ఆదికాండము 16:5; ఆదికాండము 42:22; నిర్గమకాండము 20:13; యెహోషువ 22:23; 1 సమూయేలు 24:15; 2 దినవృత్తాంతములు 24:25; కీర్తనలు 10:13; సామెతలు

25:26; సామెతలు 27:10; సామెతలు 30:10; ప్రసంగి 7:15; యిర్మీయా 20:12; మత్తయి 21:35; మత్తయి 23:37; లూకా 13:34;

## వచనము 25

వారు యోవాషును విడచిపోయినప్పుడు అతడు మిక్కిలి రోగియైయుండెను. అప్పుడు యాజకుడైన యెహోయాదా కుమారుల ప్రాణహత్య దోషము నిమిత్తము అతని సేవకులు అతనిమీద కుట్రచేసి, అతడు పడకమీద ఉండగా అతని చంపిరి. అతడు చనిపోయిన తరువాత జనులు దావీదు పట్టణమందు అతని పాతిపెట్టిరి గాని రాజుల సమాధులలో అతని పాతిపెట్టలేదు.

1 రాజులు 20:22; 1 రాజులు 20:26; ద్వితీయోపదేశకాండము 32:35; 2 రాజులు 12:17; 2 రాజులు 12:18; 2 దినవృత్తాంతములు 24:17; 2 దినవృత్తాంతములు 24:18; కీర్తనలు 2:10; కీర్తనలు 2:11; కీర్తనలు 58:10; కీర్తనలు 58:11; కీర్తనలు 82:6; కీర్తనలు 82:7;

## వచనము 26

అతనిమీద కుట్రచేసినవారు అమ్మోనీయురాలైన షిమాతు కుమారుడగు జాబాదు, మోయాబురాలైన షిమీతు కుమారుడగు యెహోజాబాదు అనువారు.

లేవీయకాండము 26:8; లేవీయకాండము 26:37; ద్వితీయోపదేశకాండము 32:30; యెషయా 30:17; యిర్మీయా 37:10; 2 దినవృత్తాంతములు 16:8; 2 దినవృత్తాంతములు 16:9; 2 దినవృత్తాంతములు 20:11; 2 దినవృత్తాంతములు 20:12; లేవీయకాండము 26:25; ద్వితీయోపదేశకాండము 28:25; ద్వితీయోపదేశకాండము 28:48; 2 దినవృత్తాంతములు 22:8; యెషయా 10:5; యెషయా 10:6; యెషయా 13:5; హబక్కూకు 1:12; 2 రాజులు 12:17; 2 రాజులు 12:20; 2 రాజులు 24:3; 2 దినవృత్తాంతములు 28:5; ప్రసంగి 5:17;

## వచనము 27

అతని కుమారులనుగూర్చియు, అతనిమీద చెప్పబడిన అనేకమైన దేవోక్తులనుగూర్చియు, అతడు దేవుని మందిరమును బాగుచేయుటనుగూర్చియు రాజుల సటీక గ్రంథములో వ్రాయబడియున్నది. అతనికి బదులుగా అతని కుమారుడైన అమజ్యా రాజాయెను.

2 దినవృత్తాంతములు 21:16; 2 దినవృత్తాంతములు 21:18; 2 దినవృత్తాంతములు 21:19; 2 దినవృత్తాంతములు 22:6; 2 రాజులు 12:20; 2 రాజులు 14:19; 2 రాజులు 14:20; 2 దినవృత్తాంతములు 24:21; 2 దినవృత్తాంతములు 24:22; కీర్తనలు 10:14; ప్రకటన 16:6; 2 దినవృత్తాంతములు 24:16; 2 దినవృత్తాంతములు 21:20; 2 దినవృత్తాంతములు 28:27; 2 సమూయేలు 4:5; 2 రాజులు 9:26; 2 రాజులు 21:18; 2 దినవృత్తాంతములు 25:3; 2 దినవృత్తాంతములు 25:27; 2 దినవృత్తాంతములు 33:24; ప్రసంగి 5:17; యెషయా 14:18;


BIBLE Nestam

Disciples of JESUS

# 2 దినవృత్తాంతములు

# అధ్యాయము 25

# తెలుగు రిఫరెన్స్ బైబిలు




**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

## వచనము 1

అమజ్యా యేలనారంభించినప్పుడు ఇరువది యయిదేండ్లవాడై యిరువది తొమ్మిది సంవత్సరములు యెరూషలేములో ఏలెను; అతని తల్లి యెరూషలేము కాపురస్థురాలు, ఆమె పేరు యెహోయద్దాను.

2 రాజులు 12:21; 2 దినవృత్తాంతములు 25:3; 2 దినవృత్తాంతములు 33:24;

## వచనము 2

అతడు యెహోవా దృష్టికి యథార్థముగా ప్రవర్తించెను గాని పూర్ణహృదయముతో ఆయనను అనుసరింపలేదు.

2 రాజులు 12:18; 2 దినవృత్తాంతములు 24:13; 2 దినవృత్తాంతములు 9:29; 2 దినవృత్తాంతములు 16:11; 2 దినవృత్తాంతములు 20:34; 2 దినవృత్తాంతములు 25:1; 2 రాజులు 12:21; 1 దినవృత్తాంతములు 3:12; 2 రాజులు 22:5; 2 దినవృత్తాంతములు 35:27;

## వచనము 3

రాజ్యము తనకు స్థిరమైనప్పుడు అతడు రాజైన తన తండ్రిని చంపిన రాజసేవకులను చంపించెను.

2 రాజులు 14:1-3; 1 దినవృత్తాంతములు 3:12; 2 దినవృత్తాంతములు 24:27;

## వచనము 4

అయితే తండ్రులు పిల్లలకొరకును పిల్లలు తండ్రులకొరకును చావకూడదు, ప్రతి మనిషి తన పాపముకొరకు తానే చావవలెనని మోషే గ్రంథమందలి ధర్మశాస్త్రమునందు వ్రాయబడియున్న యెహోవా ఆజ్ఞనుబట్టి అతడు వారి పిల్లలను చంపక మానెను.

2 దినవృత్తాంతములు 25:14; 2 దినవృత్తాంతములు 24:2; 2 దినవృత్తాంతములు 26:4; 1 సమూయేలు 16:7; 2 రాజులు 14:4; కీర్తనలు 78:37; యెషయా 29:13; హోషేయ 10:2; అపోస్తలుల కార్యములు 8:21; యాకోబు 1:8; యాకోబు 4:8; ఆదికాండము 6:9; సంఖ్యాకాండము 14:24; 1 రాజులు 11:4; 1 రాజులు 15:3; 1 రాజులు 15:14; 2 రాజులు 12:2; 2 రాజులు 14:3; కీర్తనలు 119:80; యెషయా 38:3; లూకా 11:39; ప్రకటన 3:2;

## వచనము 5

అమజ్యా యూదావారినందరిని సమకూర్చి యూదా దేశమంతటను బెన్యామీనీయుల దేశమంతటను వారి వారి పితరుల యిండ్లనుబట్టి సహస్రాధిపతులను శతాధిపతులను నియమించెను. అతడు ఇరువది సంవత్సరములు మొదలుకొని అంతకు పై ప్రాయముగల వారిని లెక్కింపగా, ఈటెను డాళ్లను పట్టుకొని యుద్ధమునకు పోదగినట్టి యోధులు మూడులక్షలమంది కనబడిరి.

2 రాజులు 14:5-22; 2 దినవృత్తాంతములు 24:25; 2 దినవృత్తాంతములు 24:26; ఆదికాండము 9:5; ఆదికాండము 9:6; నిర్గమకాండము 21:14; సంఖ్యాకాండము 35:31-33; 2 రాజులు 14:3;

## వచనము 6

మరియు అతడు ఇశ్రాయేలువారిలోనుండి లక్షమంది పరాక్రమశాలులను రెండువందల మణుగుల వెండికి కుదిర్చెను.

ద్వితీయోపదేశకాండము 24:16; 2 రాజులు 14:5; 2 రాజులు 14:6; యిర్మీయా 31:29; యిర్మీయా 31:30; యెహెజ్కేలు 18:4; యెహెజ్కేలు 18:20; యెహోషువ 8:31; 2 రాజులు 9:26; నెహెమ్యా 1:7;

## వచనము 7

దైవజనుడైన యొకడు అతనియొద్దకు వచ్చి రాజా, ఇశ్రాయేలువారి సైన్యమును నీతోకూడ తీసికొనిపోవద్దు, యెహోవా ఇశ్రాయేలువారగు ఎఫ్రాయిమీయులలో ఎవరికిని తోడుగా ఉండడు.

నిర్గమకాండము 18:25; 1 సమూయేలు 8:12; 1 దినవృత్తాంతములు 13:1; 1 దినవృత్తాంతములు 27:1; సంఖ్యాకాండము 1:3; 2 దినవృత్తాంతములు 11:1; 2 దినవృత్తాంతములు 14:8; 2 దినవృత్తాంతములు 17:14-18; 1 దినవృత్తాంతములు 12:8; యెహెజ్కేలు 38:4;

## వచనము 8

ఆలాగు పోవలెనని నీకున్నయెడల పొమ్ము, యుద్ధము బలముగా చేసినను దేవుడు నీ శత్రువు ఎదుట నిన్ను కూల్చును; నిలువబెట్టుటయు పడవేయుటయు దేవుని వశమేగదా అని ప్రకటింపగా

నిర్గమకాండము 38:25; నిర్గమకాండము 38:26; 1 దినవృత్తాంతములు 19:6;

## వచనము 9

అమజ్యా దైవజనుని చూచి ఇశ్రాయేలువారి సైన్యమునకు నేనిచ్చిన రెండువందల మణుగుల వెండికి ఏమి చేసెదమని అడిగినందుకు దీనికంటె మరి యధికముగా యెహోవా నీకు ఇయ్యగలడని ఆ దైవజనుడు ప్రత్యుత్తరమిచ్చెను.

2 సమూయేలు 12:1; 1 రాజులు 13:1; 1 తిమోతి 6:11; 2 తిమోతి 3:17; 2 దినవృత్తాంతములు 13:12; 2 దినవృత్తాంతములు 19:2; 1 రాజులు 12:28; యెషయా 28:1-3; హోషేయ 5:13-15; హోషేయ 9:13; 1 రాజులు 12:24; 1 రాజులు 22:48; 2 రాజులు 20:14; 2 దినవృత్తాంతములు 11:4; 2 దినవృత్తాంతములు 25:15; 2 దినవృత్తాంతములు 30:1; యిర్మీయా 35:4;

## వచనము 10

అప్పుడు అమజ్యా ఎఫ్రాయిములోనుండి తనయొద్దకు వచ్చిన సైన్యమును వేరుపరచి మీ యిండ్లకు తిరిగివెళ్లుడని వారికి సెలవిచ్చెను; అందుకు వారి కోపము యూదావారిమీద బహుగా రగులుకొనెను, వారు ఉగ్రులై తమ యిండ్లకు తిరిగిపోయిరి.

2 దినవృత్తాంతములు 18:14; ప్రసంగి 11:9; యెషయా 8:9; యెషయా 8:10; యోవేలు 3:9-14; మత్తయి 26:45; 2 దినవృత్తాంతములు 14:11; 2 దినవృత్తాంతములు 20:6; న్యాయాధిపతులు 7:7; 1 సమూయేలు 14:6; యోబు 5:18; యోబు 9:13; కీర్తనలు 20:7; కీర్తనలు 33:16-20; కీర్తనలు 62:11; ప్రసంగి 9:11; 2 దినవృత్తాంతములు 25:13; 2 దినవృత్తాంతములు 1:12; ద్వితీయోపదేశకాండము 8:18; కీర్తనలు 24:1; సామెతలు 10:22; హగ్గయి 2:8; లూకా 18:29; లూకా 18:30; ఫిలిప్పీయులకు 4:19; 2 సమూయేలు 3:6; 1 రాజులు 12:24; 1 రాజులు 18:27; 1 రాజులు 20:22; 2 దినవృత్తాంతములు 18:19; 2 దినవృత్తాంతములు 26:5; కీర్తనలు 89:43; కీర్తనలు 102:10; యెహెజ్కేలు 38:7; యోవేలు 3:10; నహూము 2:1;

## వచనము 11

అంతట అమజ్యా ధైర్యము తెచ్చుకొని తన జనులతో కూడ బయలుదేరి ఉప్పుపల్లపు స్థలమునకు పోయి శేయీరువారిలో పదివేలమందిని హతము చేసెను.

ఆదికాండము 22:8; లేవీయకాండము 25:20; 2 దినవృత్తాంతములు 25:13; 2 దినవృత్తాంతములు 32:29; యోబు 42:10; మత్తయి 6:31; మార్కు 10:30; యోహాను 6:13; 2 కొరింథీయులకు 9:8; ఎఫెసీయులకు 3:20;

## వచనము 12

ప్రాణముతోనున్న మరి పదివేలమందిని యూదావారు చెరపట్టుకొని, వారిని ఒక పేటుమీదికి తీసికొనిపోయి ఆ పేటుమీదనుండి వారిని పడవేయగా వారు తుత్తునియలైపోయిరి.

1 రాజులు 12:24; 2 సమూయేలు 19:43; సామెతలు 29:22; 2 రాజులు 14:9; యెషయా 7:2;

## వచనము 13

అయితే తనతోకూడ యుద్ధమునకు రావద్దని అమజ్యా తిరిగి పంపివేసిన సైనికులు షోమ్రోను మొదలుకొని బేత్‌హోరోనువరకు ఉన్న యూదాపట్టణములమీద పడి వారిలో మూడు వేలమందిని హతముచేసి విస్తారమైన కొల్లసొమ్ము పట్టుకొనిపోయిరి.

2 సమూయేలు 8:13; 2 రాజులు 14:7; కీర్తనలు 60:1; ఆదికాండము 25:23; ఆదికాండము 27:29; ఆదికాండము 27:40; 1 రాజులు 20:22; 1 దినవృత్తాంతములు 18:12; 2 దినవృత్తాంతములు 25:15; 2 దినవృత్తాంతములు 28:17; యెహెజ్కేలు 35:2;

## వచనము 14

అమజ్యా ఎదోమీయులను ఓడించి తిరిగివచ్చిన తరువాత అతడు శేయీరువారి దేవతలను తీసికొనివచ్చి తనకు దేవతలుగా నిలిపి వాటికి నమస్కరించి ధూపము వేసెను.

2 సమూయేలు 12:31; 1 దినవృత్తాంతములు 20:3; 2 దినవృత్తాంతములు 20:10; 2 దినవృత్తాంతములు 21:8-10; ఆదికాండము 25:23; ఆదికాండము 27:40; 2 రాజులు 14:7; 2 దినవృత్తాంతములు 25:15; 2 దినవృత్తాంతములు 28:17; ఓబద్యా 1:3; లూకా 4:29;

## వచనము 15

అందుకొరకు యెహోవా కోపము అమజ్యా మీద రగులుకొనెను. ఆయన అతనియొద్దకు ప్రవక్తను ఒకని పంపగా అతడు నీచేతిలోనుండి తమ జనులను విడిపింప శక్తిలేని దేవతలయొద్ద నీవెందుకు విచారణ చేయుదువని అమజ్యాతో ననెను.

2 దినవృత్తాంతములు 25:9; 1 రాజులు 16:24; 1 రాజులు 16:29; 2 దినవృత్తాంతములు 8:5; 1 రాజులు 9:17; న్యాయాధిపతులు 20:48; 1 రాజులు 13:32; 2 దినవృత్తాంతములు 25:8; 2 దినవృత్తాంతములు 25:17;

## వచనము 16

అతడు అమజ్యాతో మాటలాడుచుండగా రాజు అతని చూచి నీవు రాజుయొక్క ఆలోచనకర్తలలో ఒకడవైతివా? ఊరకొనుము; నేను నిన్ను చంపనేల అని చెప్పగా ఆ ప్రవక్త నీవు ఈలాగున చేసి నా ఆలోచనను అంగీకరింపకపోవుట చూచి దేవుడు నిన్ను నశింపజేయనుద్దేశించి యున్నాడని నాకు తెలియునని చెప్పి యూరకొనెను.

2 దినవృత్తాంతములు 28:23; యెషయా 44:19; నిర్గమకాండము 20:3-5; ద్వితీయోపదేశకాండము 7:5; ద్వితీయోపదేశకాండము 7:25; 2 సమూయేలు 5:21; నిర్గమకాండము 20:5; 2 రాజులు 14:3; 1 దినవృత్తాంతములు 5:25; 2 దినవృత్తాంతములు 25:2; 2 దినవృత్తాంతములు 25:20; యెషయా 44:15;

## వచనము 17

అప్పుడు యూదారాజైన అమజ్యా ఆలోచన చేసికొని రమ్ము మనము ఒకరి ముఖమును ఒకరము చూచుకొందమని యెహూకు పుట్టిన యెహోయాహాజు కుమారుడును ఇశ్రాయేలు రాజునైన యెహోయాషునొద్దకు వర్తమానము పంపెను.

2 దినవృత్తాంతములు 25:7; 2 దినవృత్తాంతములు 16:7-9; 2 దినవృత్తాంతములు 19:2; 2 దినవృత్తాంతములు 20:37; 2 సమూయేలు 12:1-6; 2 దినవృత్తాంతములు 24:20; న్యాయాధిపతులు 2:2; యిర్మీయా 2:5; కీర్తనలు 96:5; 2 దినవృత్తాంతములు 25:11; 2

దినవృత్తాంతములు 25:12; కీర్తనలు 115:4-8; యెషయా 44:9; యెషయా 44:10; యెషయా 46:1; యెషయా 46:2; యిర్మియా 10:7; 1 కొరింథీయులకు 8:4; 1 కొరింథీయులకు 10:20; 1 సమూయేలు 13:13; 1 రాజులు 12:8; 1 రాజులు 13:4; 2 రాజులు 20:14; 1 దినవృత్తాంతములు 5:25; 2 దినవృత్తాంతములు 10:8; 2 దినవృత్తాంతములు 28:9; కీర్తనలు 107:11; సామెతలు 9:7; యెషయా 39:3; యిర్మియా 22:1; యిర్మియా 36:19; యెహెజ్కేలు 3:20; అపోస్తలుల కార్యములు 4:17; 2 తిమోతి 4:3;

## వచనము 18

కాగా ఇశ్రాయేలురాజైన యెహోయాషు యూదారాజైన అమజ్యాకు ఈలాగు తిరుగ వర్తమానము పంపెను నీ కుమార్తెను నా కుమారునికిమ్మని లెబానోనులోనున్న ముండ్లచెట్టు లెబానోనులోనున్న దేవదారు వృక్షమునకు వర్తమానము పంపగా లెబానోనులో సంచరించు ఒక దుష్టమృగము ఆ ముండ్లచెట్టును త్రొక్కివేసెను.

2 దినవృత్తాంతములు 16:10; 2 దినవృత్తాంతములు 18:25; 2 దినవృత్తాంతములు 24:21; ఆమోసు 7:10-13; మత్తయి 21:23; సామెతలు 9:7; సామెతలు 9:8; యెషయా 30:10; యెషయా 30:11; యిర్మియా 29:26; 2 తిమోతి 4:3; ప్రకటన 11:10; 2 దినవృత్తాంతములు 18:20; 2 దినవృత్తాంతములు 18:21; నిర్గమకాండము 9:16; ద్వితీయోపదేశకాండము 2:30; 1 సమూయేలు 2:25; యెషయా 46:10; అపోస్తలుల కార్యములు 4:28; రోమీయులకు 9:22; ఎఫెసీయులకు 1:11; నిర్గమకాండము 10:28; యెహోషువ 11:20; న్యాయాధిపతులు 20:13; 1 సమూయేలు 13:13; 1 సమూయేలు 25:17; 2 సమూయేలు 12:13; 2 సమూయేలు 17:14; 1 రాజులు 12:8; 1 రాజులు 12:15; 1 రాజులు 13:4; 1 రాజులు 22:23; 2 రాజులు 14:11; 2 రాజులు 20:14; 2 రాజులు 24:3; 2 దినవృత్తాంతములు 10:8; 2 దినవృత్తాంతములు 10:15; 2 దినవృత్తాంతములు 25:20; 2 దినవృత్తాంతములు 26:19; 2 దినవృత్తాంతములు 28:9; యోబు 17:4; కీర్తనలు 5:10; కీర్తనలు 107:11; కీర్తనలు 141:5; సామెతలు 1:5; సామెతలు 5:12; సామెతలు 10:17; సామెతలు 29:1; ప్రసంగి 4:13; యెషయా 19:3; యిర్మియా 22:1;

యిర్మీయా 26:9; యిర్మీయా 27:15; యిర్మీయా 29:27; యిర్మీయా 43:4; యిర్మీయా 43:7; యిర్మీయా 50:36; యెహెజ్కేలు 33:4; ఆమోసు 5:10; యోహాను 9:34; అపోస్తలుల కార్యములు 4:17; గలతీయులకు 4:16;

## వచనము 19

నేను ఎదోమీయులను ఓడించితిని గదా యని నీవనుకొనుచున్నావు; నీ హృదయము నీవు గర్వించి ప్రగల్భములాడునట్లు చేయుచున్నది; యింటియొద్ద నిలిచియుండుము; నీవు నా జోలికి వచ్చి కీడు తెచ్చుకొనుట యెందుకు? నీవును నీతోకూడ యూదావారును అపజయమొందుట యెందుకు?

2 దినవృత్తాంతములు 25:13; 2 రాజులు 14:8-14; 2 సమూయేలు 2:14; సామెతలు 20:3; 2 రాజులు 13:12; 2 దినవృత్తాంతములు 25:21; సామెతలు 17:14; సామెతలు 20:18; లూకా 2:43;

## వచనము 20

జనులు ఎదోమీయుల దేవతలయొద్ద విచారణ చేయుచు వచ్చిరి గనుక వారి శత్రువులచేతికి వారు అప్పగింపబడునట్లు దేవుని ప్రేరణవలన అమజ్యా ఆ వర్తమానమును అంగీకరింపకపోయెను.

న్యాయాధిపతులు 9:8-15; 1 రాజులు 4:33; కీర్తనలు 80:13; 2 రాజులు 14:9; 2 దినవృత్తాంతములు 18:22;

## వచనము 21

ఇశ్రాయేలు రాజైన యెహోయాషు బయలుదేరగా యూదా దేశమునకు చేరిన బేత్షెమెషులో అతడును యూదా రాజైన అమజ్యాయును ఒకరి ముఖము ఒకరు చూచుకొనిరి.

2 దినవృత్తాంతములు 26:16; 2 దినవృత్తాంతములు 32:25; ద్వితీయోపదేశకాండము 8:14; సామెతలు 13:10; సామెతలు 16:18; సామెతలు 28:25; దానియేలు 5:20-23; హబక్కూకు 2:4; యాకోబు 4:6; 1 పేతురు 5:5; యిర్మీయా 9:23; 1 కొరిందీయులకు 1:29; 2 దినవృత్తాంతములు 35:21; సామెతలు 18:6; సామెతలు 20:3; సామెతలు 26:17; లూకా

14:31; ద్వితీయోపదేశకాండము 17:20; 2 దినవృత్తాంతములు 18:19; యెహెజ్కేలు 28:5; యెహెజ్కేలు 31:10; దానియేలు 11:12; రోమీయులకు 1:30;

## వచనము 22

యూదావారు ఇశ్రాయేలువారియెదుట నిలువలేక ఓడిపోగా ప్రతివాడును తన తన గుడారమునకు పారిపోయెను.

2 దినవృత్తాంతములు 25:16; 2 దినవృత్తాంతములు 22:7; 1 రాజులు 12:15; కీర్తనలు 81:11; కీర్తనలు 81:12; అపోస్తలుల కార్యములు 28:25-27; 2 దెస్సలోనీకయులకు 2:9-11; 1 పేతురు 2:8; 2 దినవృత్తాంతములు 25:14; న్యాయాధిపతులు 14:4; న్యాయాధిపతులు 20:13; 2 సమూయేలు 17:14; 2 రాజులు 14:11;

## వచనము 23

అప్పుడు ఇశ్రాయేలురాజైన యెహోయాషు యెహోయాహాజునకు పుట్టిన యోవాషు కుమారుడును యూదారాజునైన అమజ్యాను బేత్షెమెషులో పట్టుకొని యెరూషలేమునకు తీసికొనివచ్చి, యెరూషలేము ప్రాకారమును ఎఫ్రాయిము గుమ్మము మొదలుకొని మూలగుమ్మమువరకు నాలుగువందల మూరల పొడుగున పడగొట్టెను.

2 దినవృత్తాంతములు 25:17; యెహోషువ 21:16; 1 సమూయేలు 6:9; 1 సమూయేలు 6:19; 1 సమూయేలు 6:20;

## వచనము 24

అతడు దేవుని మందిరములో ఓబేదెదోము నొద్దనున్న వెండియంతయు బంగారమంతయు ఉపకరణములన్నియు రాజు నగరునందున్న సొమ్మును కుదవపెట్టబడినవారిని తీసికొని షోమ్రోనునకు తిరిగివెళ్లెను.

2 దినవృత్తాంతములు 28:5; 2 దినవృత్తాంతములు 28:6; 1 సమూయేలు 4:10; 1 రాజులు 22:36;

## వచనము 25

ఇశ్రాయేలు రాజును యెహోయాహాజు కుమారుడునైన యెహోయాషు మరణమైన తరువాత యూదా రాజును యోవాషు కుమారుడునైన అమజ్యా పదునయిదు సంవత్సరములు బ్రదికెను.

2 దినవృత్తాంతములు 33:11; 2 దినవృత్తాంతములు 36:6; 2 దినవృత్తాంతములు 36:10; సామెతలు 16:18; సామెతలు 29:23; దానియేలు 4:37; ఓబద్యా 1:3; లూకా 14:11; 2 దినవృత్తాంతములు 21:17; 2 దినవృత్తాంతములు 22:1; 2 దినవృత్తాంతములు 22:6; నెహెమ్యా 8:16; నెహెమ్యా 12:39; 2 దినవృత్తాంతములు 26:9; యిర్మియా 31:38; 2 రాజులు 8:24; 2 రాజులు 14:13; 2 దినవృత్తాంతములు 26:2; 2 దినవృత్తాంతములు 32:5; జెకర్యా 14:10;

## వచనము 26

అమజ్యా చేసిన యితర కార్యములు యూదా ఇశ్రాయేలు రాజుల గ్రంథమందు వ్రాయబడియున్నవి.

2 దినవృత్తాంతములు 12:9; 2 రాజులు 14:14; 2 రాజులు 14:13; 1 దినవృత్తాంతములు 26:15;

## వచనము 27

అమజ్యా యెహోవాను అనుసరించుట మానివేసిన తరువాత జనులు యెరూషలేములో అతనిమీద కుట్రచేయగా అతడు లాకీషునకు పారిపోయెను.

2 రాజులు 14:17-22;

## వచనము 28

అయితే వారు అతని వెనుక లాకీషునకు మనుష్యులను పంపి అతని అక్కడ చంపి, గుఱ్ఱములమీద అతని శవము ఎక్కించి తీసికొనివచ్చి యూదాపట్టణమందు అతని తండ్రులయొద్ద అతని పాతిపెట్టిరి.


2 దినవృత్తాంతములు 20:34; 2 రాజులు 14:15; 2 దినవృత్తాంతములు 16:11; 2 దినవృత్తాంతములు 35:27;

BIBLE Nestam
*Disciples of JESUS*

# 2 దినవృత్తాంతములు

# అధ్యాయము 26

# తెలుగు రిఫరెన్స్ బైబిలు



**www.BibleNestam.com**
**www.TeluguBibleStudy.com**

## వచనము 1

అంతట యూదా జనులందరును పదునారేండ్లవాడైన ఉజ్జియాను తీసికొని అతని తండ్రియైన అమజ్యాకు బదులుగా రాజుగా నియమించిరి.

2 దినవృత్తాంతములు 15:2; 2 దినవృత్తాంతములు 24:25; 2 రాజులు 14:19; యెహోషువ 10:31; యెహోషువ 22:15; యెహోషువ 22:18; 2 సమూయేలు 4:5; 2 రాజులు 12:20; 2 దినవృత్తాంతములు 33:24;

## వచనము 2

అతడు ఎలతును కట్టించి, రాజగు తన తండ్రి అతని పితరులతోకూడ నిద్రించిన తరువాత అది యూదావారికి తిరిగి వచ్చునట్లు చేసెను.

2 రాజులు 14:20; 2 రాజులు 9:28; 2 రాజులు 14:19; 2 దినవృత్తాంతములు 26:2; 2 దినవృత్తాంతములు 33:24;

## వచనము 3

ఉజ్జియా యేలనారంభించినప్పుడు పదునారేండ్లవాడై యెరూషలేములో ఏబది రెండు సంవత్సరములు ఏలెను; అతని తల్లి యెరూషలేము కాపురస్థురాలు, ఆమె పేరు యెకొల్యా.

2 దినవృత్తాంతములు 22:1; 2 దినవృత్తాంతములు 33:25; 2 రాజులు 14:21; 2 రాజులు 15:1-7; 1 దినవృత్తాంతములు 3:12; మత్తయి 1:8; మత్తయి 1:9; 2 రాజులు 21:24; 2 దినవృత్తాంతములు 34:1; 2 దినవృత్తాంతములు 36:1; యెషయా 1:1; హోషేయ 1:1; ఆమోసు 1:1;

## వచనము 4

అతడు తన తండ్రియైన అమజ్యా చర్య యంతటి ప్రకారము యెహోవా దృష్టికి యథార్థముగా ప్రవర్తించెను.

2 దినవృత్తాంతములు 8:17; 2 రాజులు 14:22; 2 రాజులు 16:6; 2 దినవృత్తాంతములు 25:23; 2 దినవృత్తాంతములు 25:28;

## వచనము 5

దేవుని ప్రత్యక్షత విషయమందు తెలివికలిగిన జెకర్యా దినములలో అతడు దేవుని ఆశ్రయించెను, అతడు యెహోవాను ఆశ్రయించినంత కాలము దేవుడు అతని వర్ధిల్లజేసెను.

యెషయా 1:1; యెషయా 6:1; హోషేయ 1:1; ఆమోసు 1:1; జెకర్యా 14:5; 2 రాజులు 15:2; 2 రాజులు 15:3; 2 రాజులు 15:1;

## వచనము 6

అతడు బయలుదేరి ఫిలిష్తీయులతో యుద్ధముచేసి గాతు ప్రాకారమును యబ్నె ప్రాకారమును అష్డోదు ప్రాకారమును పడగొట్టి, అష్డోదు దేశములోను ఫిలిష్తీయుల ప్రదేశములలోను ప్రాకారపురములను కట్టించెను.

2 దినవృత్తాంతములు 25:2; 2 రాజులు 12:2; 2 రాజులు 15:1; 2 రాజులు 15:3; 2 రాజులు 15:34; 2 దినవృత్తాంతములు 24:2; 2 దినవృత్తాంతములు 27:2; సామెతలు 24:4;

## వచనము 7

ఫిలిష్తీయులతోను గూర్బయలులో నివసించిన అరబీయులతోను మెహూనీయులతోను అతడు యుద్ధము చేయగా దేవుడు అతనికి సహాయము చేసెను.

2 దినవృత్తాంతములు 24:2; న్యాయాధిపతులు 2:7; హోషేయ 6:4; మార్కు 4:16; మార్కు 4:17; అపోస్తలుల కార్యములు 20:30; ఆదికాండము 41:15; ఆదికాండము 41:38; దానియేలు 1:17; దానియేలు 2:19; దానియేలు 5:16; దానియేలు 10:1; 2 దినవృత్తాంతములు 15:2; 2 దినవృత్తాంతములు 25:8; 1 దినవృత్తాంతములు 22:11; 1 దినవృత్తాంతములు 22:13; కీర్తనలు 1:3; ఆదికాండము 39:3; ఆదికాండము 46:2; 2 రాజులు 15:6; 2 రాజులు 15:34; 2 దినవృత్తాంతములు 27:6; 2 దినవృత్తాంతములు 29:1; 2 దినవృత్తాంతములు 31:21; నెహెమ్యా 2:20; మార్కు 6:20;

## వచనము 8

అమ్మోనీయులు ఉజ్జియాకు పన్నిచ్చువారైరి. అతడు అధికముగా బలాభివృద్ధినొందెను గనుక అతని కీర్తి ఐగుప్తు మార్గ ప్రదేశములన్నిటను వ్యాపించెను.

2 దినవృత్తాంతములు 21:16; యెషయా 14:29; 2 సమూయేలు 8:1; 1 దినవృత్తాంతములు 18:1; 1 సమూయేలు 5:1; 1 సమూయేలు 5:6; యెహోషువ 11:22; యెహోషువ 15:46; న్యాయాధిపతులు 10:12; 1 సమూయేలు 6:17; 1 రాజులు 12:33; 2 దినవృత్తాంతములు 11:5; 2 దినవృత్తాంతములు 17:12; 2 దినవృత్తాంతములు 35:22; నెహెమ్యా 4:7; ఆమోసు 1:7; ఆమోసు 6:2;

## వచనము 9

మరియు ఉజ్జియా యెరూషలేములో మూలగుమ్మము దగ్గరను, పల్లపుస్థలముల గుమ్మము దగ్గరను, ప్రాకారపు మూలదగ్గరను, దుర్గములను కట్టించి గుమ్మములు దిట్టపరచెను.

2 దినవృత్తాంతములు 14:11; 1 దినవృత్తాంతములు 5:20; 1 దినవృత్తాంతములు 12:18; కీర్తనలు 18:29; కీర్తనలు 18:34; కీర్తనలు 18:35; యెషయా 14:29; అపోస్తలుల కార్యములు 26:22; 2 దినవృత్తాంతములు 17:11; 2 దినవృత్తాంతములు 21:16; న్యాయాధిపతులు 10:12; 2 దినవృత్తాంతములు 18:31; ఎజ్రా 4:20; అపోస్తలుల కార్యములు 2:11;

## వచనము 10

అదియుగాక షెఫేలా ప్రదేశములోను మైదాన ప్రదేశములోను అతనికి విస్తారమైన పశువులుండగా అతడు అరణ్యములో దుర్గములు కట్టించి అనేకమైన బావులు త్రవ్వించెను. వ్యవసాయమందు అతడు అపేక్షగలవాడు గనుక పర్వతములలోను కర్మెలులోను అతనికి వ్యవసాయకులును ద్రాక్షతోట పనివారును కలిగియుండిరి.

2 దినవృత్తాంతములు 20:1; ఆదికాండము 19:38; ద్వితీయోపదేశకాండము 2:19; న్యాయాధిపతులు 11:15-18; 1 సమూయేలు 11:1; 2 సమూయేలు 8:2; ఆదికాండము 12:2; 2 సమూయేలు 8:13; 1 రాజులు 4:31; మత్తయి 4:24; 1 రాజులు 10:25; 1 దినవృత్తాంతములు

14:17; 2 దినవృత్తాంతములు 17:1; 2 దినవృత్తాంతములు 17:11; 2 దినవృత్తాంతములు 26:15; 2 దినవృత్తాంతములు 32:5; ఎజ్రా 4:20; మార్కు 6:14;

## వచనము 11

యుద్ధమునకు ఉజ్జియాకు సైన్యము కలిగియుండెను; అందులోని యోధులు రాజు అధిపతులలో హనన్యా అనువాని చేతిక్రిందనుండిరి. ఖజానాదారుడగు మయశేయాయు ప్రధానమంత్రియగు యెహీయేలును వారి లెక్క ఎంతైనది చూచి వారిని పటాలముగా ఏర్పరచువారై యుండిరి.

2 దినవృత్తాంతములు 25:23; 2 రాజులు 14:13; యిర్మీయా 31:38; జెకర్యా 14:10; నెహెమ్యా 3:13; నెహెమ్యా 3:19; నెహెమ్యా 3:32; నెహెమ్యా 3:20; నెహెమ్యా 3:24; 2 దినవృత్తాంతములు 27:4; నెహెమ్యా 2:13; యెహెజ్కేలు 21:20;

## వచనము 12

వారి పితరుల యిండ్ల పెద్దల సంఖ్యనుబట్టి పరాక్రమశాలులు రెండువేల ఆరువందల మందియైరి.

ఆదికాండము 26:18-21; 2 రాజులు 3:4; 1 దినవృత్తాంతములు 27:26-31; 2 రాజులు 19:23; యెషయా 29:17; ఆదికాండము 47:6; యెహోషువ 15:55; 1 సమూయేలు 8:11; 1 సమూయేలు 21:7; 2 సమూయేలు 13:23; 2 రాజులు 18:8; 1 దినవృత్తాంతములు 27:25; 2 దినవృత్తాంతములు 17:13; 2 దినవృత్తాంతములు 26:15; 2 దినవృత్తాంతములు 27:4; 2 దినవృత్తాంతములు 32:28; 2 దినవృత్తాంతములు 32:29; యోబు 1:3; సామెతలు 27:23; ప్రసంగి 2:4; ప్రసంగి 2:7; హోషేయ 8:14;

## వచనము 13

రాజునకు సహాయము చేయుటకై శత్రువులతో యుద్ధము చేయుటయందు పేరుపొందిన పరాక్రమశాలులైన మూడులక్షల ఏడు వేల ఐదువందలమంది గల సైన్యము వారిచేతిక్రింద ఉండెను.

2 రాజులు 5:2; నిర్గమకాండము 5:6; సంఖ్యాకాండము 1:3; 1 దినవృత్తాంతములు 27:1;

## వచనము 14

ఉజ్జియా యీ సైన్యమంతటికి డాళ్లను ఈటెలను శిరస్త్రాణములను కవచములను విల్లులను వడిసెలలను చేయించెను.

2 దినవృత్తాంతములు 13:3; ఎజ్రా 8:1;

## వచనము 15

మరియు అతడు అంబులనేమి పెద్ద రాళ్లనేమి ప్రయోగించుటకై ఉపాయశాలులు కల్పించిన యంత్రములను యెరూషలేములో చేయించి దుర్గములలోను బురుజులలోను ఉంచెను. అతడు స్థిరపడువరకు అతనికి ఆశ్చర్యకరమైన సహాయము కలిగెను గనుక అతని కీర్తి దూరముగా వ్యాపించెను.

2 దినవృత్తాంతములు 11:1; 2 దినవృత్తాంతములు 13:3; 2 దినవృత్తాంతములు 14:8; 2 దినవృత్తాంతములు 17:14-19; 2 దినవృత్తాంతములు 12:1; యెహెజ్కేలు 17:7;

## వచనము 16

అయితే అతడు స్థిరపడిన తరువాత అతడు మనస్సున గర్వించి చెడిపోయెను. అతడు ధూపపీఠముమీద ధూపము వేయుటకై యెహోవా మందిరములో ప్రవేశించి తన దేవుడైన యెహోవామీద ద్రోహము చేయగా

న్యాయాధిపతులు 20:16; 1 సమూయేలు 17:49; నిర్గమకాండము 28:32; 2 దినవృత్తాంతములు 11:12; 2 దినవృత్తాంతములు 32:5; యోబు 41:29;

## వచనము 17

యాజకుడైన ఆజర్యాయు అతనితోకూడ ధైర్యవంతులైన యెహోవా యాజకులు ఎనుబది మందియు అతని వెంబడి లోపలికిపోయిరి.

2 దినవృత్తాంతములు 2:7; 2 దినవృత్తాంతములు 2:14; నిర్గమకాండము 31:4; 2 దినవృత్తాంతములు 26:10; 2 దినవృత్తాంతములు 26:8; మత్తయి 4:24; ద్వితీయోపదేశకాండము 20:20; 2 దినవృత్తాంతములు 11:12; 2 దినవృత్తాంతములు 32:5; యెహెజ్కేలు 26:9; మార్కు 6:14;

## వచనము 18

వారు రాజైన ఉజ్జియాను ఎదిరించి ఉజ్జియా, యెహోవాకు ధూపము వేయుట ధూపము వేయుటకై ప్రతిష్ఠింపబడిన అహరోను సంతతివారైన యాజకుల పనియేగాని నీ పని కాదు; పరిశుద్ధ స్థలములోనుండి బయటికి పొమ్ము, నీవు ద్రోహము చేసియున్నావు, దేవుడైన యెహోవా సన్నిధిని ఇది నీకు ఘనత కలుగజేయదని చెప్పగా

